RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in



23 ఫిబ్రవరి 2025 ఆదివారం | హైదరాబాద్ | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:20 | సంచిక:227

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రధాని మోదీ ఫోన్....





నాగర్ కర్నూల్ జిల్లా దోమలపెంట సమీపంలో ఎస్ఎల్బీసీ టన్నెల్ లో జరిగిన ప్రమాదంపై ఆరా తీసిన ప్రధాని.జరిగిన ఘటనకు సంబంధించి పూర్తి వివరాలను ప్రధాని మోదీకి వివరించిన సీఎం రేవంత్ రెడ్డి.సొరంగంలో ఎనిమిది మంది కార్మికులు చిక్కుకున్నారని, వారిని కాపాడేందుకు అవసరమైన సహాయక చర్యలు చేపట్టామని ప్రధానికి తెలిపిన సీఎం.సహాయక చర్యలను మంత్రులు ఉత్తమ్ కుమార్? రెడ్డి, జూపల్లి కృష్ణారావు దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారని ప్రధానికి వివరించిన సీఎం.సహాయక చర్యల కోసం వెంటనే ఎన్డీఆరెఫ్ టీం ను పంపిస్తామని సీఎంకు చెప్పిన ప్రధాని మోదీ.పూర్తిస్థాయి సహకారం అందించేందుకు కేంద్రప్రభుత్వం సిద్ధంగా ఉందని హామీ ఇచ్చిన ప్రధాని మోదీ.

## గ్రేటర్ అభివృద్ధికి అవసరమైన అన్ని చర్యలు: మేయర్ గద్వాల్ విజయలక్ష్మి



హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి ఫిబ్రవరి 22: గ్రేటర్ అభివృద్ధికి అవసరమైన అన్ని చర్యలు చేపట్టినట్లు మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అన్నారు. శనివారం సాయంత్రం బంజారాహిల్స్ రోడ్డు నంబర్12 వార్డు నంబర్ 93లో గల మజీద్ ఖైప్ నుండి మదీనా హొటల్ వరకు రూ. 25 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న సిసి రోడ్డు పనులకు మేయర్ శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ... గ్రేటర్ హైదరాబాద్ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పూర్తి స్థాయిలో సహకరించడం జరుగుతుందన్నారు. అందుకు ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలకు పెద్ద పీట వేయడం జరిగిందన్నారు. ఈ నేపథ్యంలో మౌలిక సదుపాల కల్పన కోసం ప్రతి జోన్ కు రూ.25 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ నిధులతో సిసి రోడ్లు, డ్రెయినేజీ, స్టార్మ్ వాటర్ డ్రైన్ నిర్మాణాలకు, క్రీడా మైదానాలలో వసతులు కల్పనతో పాటు వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేయనున్నట్లు తెలిపారు. ప్రాధాన్యత పనులను చేపట్టేందుకు అధికారులకు ఆదేశాలు జారీచేసినట్లు వివరించారు.ఈ నిధులు పనులు పూర్తయిన తర్వాత మరో రూ.25 కోట్లు ప్రతి జోన్ కు కేటాయింపు చేసేందుకు కమిషనర్ తో నిర్ణయం తీసుకున్నట్లు మేయర్ పేర్కొన్నారు.ప్రజా పాలన ప్రజా ప్రభుత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు జిహెచ్ఎంసి అభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరు చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి గార్లకు మేయర్ ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో డి సి ప్రశాంతి ఈ ఈ విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎల్బీసీ టన్నెల్ పనుల్లో అపశ్రుతి

### తీవ్రంగా గాయపడ్డ ముగ్గురు కార్మికులు

### రక్షించిన తోటి కార్మికులు ..హుటాహుటిన జెన్కో హాస్పిటల్కు తరలింపు



నల్లగొండ ఫిబ్రవరి 22: సుదీర్ఘ విరామం తర్వాత పునఃప్రారంభమైన ఎస్ఎల్బీసీ టన్నెల్ పనుల్లో అపశ్రుతి చోటుచేసుకున్నది. శనివారం ఉదయం ఎడవైపు సొరంగం 14వ కిలోమీటర్ వద్ద ప్రమాదం జరిగింది. నాగర్కర్నూల్ జిల్లా దోమలపెంట సమీపంలో పనులు జరుగుతుండగా టన్నెల్ పైకప్పు 3 మీటర్ల మేర పడిపోయింది. దీంతో ముగ్గురు కార్మికులు తీవ్రంగా గాయపడ్డారు. వారిని రక్షించిన తోటి కార్మికులు హుటాహుటిన జెన్కో హాస్పిటల్కు తరలించారు. పోలీసుల సాహాయంతో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి.సొరంగంలోని రింగ్లు కిందపడటంతో ప్రమాదం జరిగినట్లు తెలుస్తున్నది. దీంతో అందులో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. మార్నింగ్ షిఫ్ట్లో 40 మంది కార్మికులు కార్మికులు పనిలోకి వెళ్లారు. ప్రమాదం అనంతరం సొరంగం నుంచి ఒక్కొక్కరిగా బయటకు వస్తున్నారు. ఘటనా స్థలం వద్ద నీటిపారుదల శాఖ అధికారులు, పోలీసులు సహాయక చర్యలు పర్యవేక్షిస్తున్నారు. ఐదేండ్ల విరామం తర్వాత ఈ నెల 18న సొరంగం తవ్వకం పనులు మళ్లీ ప్రారంభమయ్యాయి.స్ఎల్బీసీ ప్రమాద ఘటనపై సీఎం రేవంత్ రెడ్డి స్పందించారు. వెంటనే సహాయక చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. విషయం తెలుసుకున్న మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు ఘటనా స్థలికి బయల్దేరారు. వారివెంట నీటిపారుదల శాఖ సలహాదారు ఆదిత్యనాథ్దాస్, అధికారులు ఉన్నారు.నల్లగొండ జిల్లాకు సాగు, తాగు నీరు అందించేందుకు శ్రీశైలం ఎడమగట్టు కాలువ (ఎఃఒఃఅ) సొరంగం ప్రాజెక్టును రూపొందించారు. 2005లో అప్పటి ప్రభుత్వం ప్రాజెక్టు పనులను ప్రారంభించింది. 60 నెలల్లో పనులు పూర్తి చేయాలని నిర్ధేశించారు. శ్రీశైలం నుంచి నల్లగొండ జిల్లాకు 30 టీఎంసీల కృష్ణా జలాలను తరలించాలన్నది ఈ ప్రాజెక్టు ఉద్దేశం. అయితే టన్నెల్ బోరింగ్ మిషన్తో సొరంగం తవ్వకం చేపట్టగా సాంకేతిక సమస్యలు, వరద సమస్యలతో పనులు ఆగుతూ సాగుతున్నాయి. కాగా, మొత్తం ఇన్ లెట్, అవుట్ లెట్ సొరంగాలు కలిపి 44 కిలోమీటర్లు తవ్వాల్సి ఉండగా.. 9.559 కిలోమీటర్ల తవ్వకం పనులు పెండింగ్లో ఉన్నాయి.ఇప్పటికే ప్రభుత్వం ఆరుసార్లు పనుల గడువు పొడించింది. తాజాగా 2026 జూన్ వరకు పనులు పూర్తిచేయాలని నిర్ధేశించారు. ప్రాజెక్టు అంచనాలను రూ.4,637 కోట్లకు పెంచారు. ఇప్పటిదాకా రూ.2646 కోట్లు ఖర్చుచేశారు. నల్లగొండలోని ఉదయ సముద్రం ప్రాజెక్టు కూడా ఈ ప్రాజెక్టులో అంతర్భాగం. కాగా, సొరంగం పనులు పూర్తి చేస్తే జిల్లాలో 3.41 లక్షల ఎకరాలకు సాగునీరు, 200 గ్రామాలకు తాగునీరు అందనుంది.

## ప్రభుత్వాన్ని మీరే కాపాడుకోవాలి బీసీ నేతలతో సీఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధిఫిబ్రవరి 22బీసీలు తనకు రక్షణగా రావాలని ముఖ్యమంత్రి రేవంత్ పిలుపునిచ్చారు. ముందుకు తీసుకెళ్లాల్సింది మీరేనని లేకుంటే బీసీ రిజర్వేషన్ రాదన్నారు. పకడ్బందీగా కుల గణన నిర్వహించాం...సర్వే పూర్తయ్యాక ఇంటి యజమాని సంతకం తీసుకున్నాం.. కుల గణనలో అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందన్నారు. ప్రజాభవన్లో బీసీ నేతలతో సీఎం రేవంత్రెడ్డి సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో దాదాపు 25 రోజులు పాటు రాహుల్గాంధీ తెలంగాణలో పాదయాత్ర చేశారని.. ఎన్నో ఒడిదొడుకులు ఎదుర్కొని సోనియాగాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని తీసుకొచ్చారని రేవంత్ గుర్తు చేశారు. రాహుల్ గాంధీ మాట ఇచ్చిన తర్వాత ప్రజలు మనకు అధికారం ఇచ్చారని.. అధికారిక కార్యాచరణకు అధికార బృందాన్ని వేశామన్నారు. కులగణనలో మూడు రోజులు ఇండ్ల వివరాలు సేకరించామని.. ప్రభుత్వంలోని 15 శాఖలకు చెందిన అధికారులను నియమించామన్నరా?. మొత్తం 8పేజీలో ఇంటి యజమాని ఇచ్చిన సమాచారాన్ని సేకరించాం. 36 వేల మంది డేటా ఆపరేటర్లను అదనంగా నియమించామని తెలిపారు. ఎన్రోలర్గా సమాచారం సేకరించిన వారే డేటా ఎంట్రీ చేశారు. దాదాపు కోటి 12 లక్షలకు పైగా కుటుంబాలు కులగణనలో పాల్గొన్నాయి.స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి కులగణన ప్రయత్నమే చేయలేదని రేవంత్ తెలిపారు. కులగణనను న్యాయపరంగా, చట్టపరంగా చేశామన్నారు. 96.9 శాతం జరిగింది 3.1 శాతం కులగణన సర్వే రాలేదని.. ఇంత పారదర్శకంగా కులగణన చేపడుతున్నా కొంతమంది నాయకులు ఇంకా చేయించుకోలేదన్నారు. కేసీఆర్ చేసిన సమగ్ర కుటుంబ సర్వేలో 4 కేటగిరీలుగానే జనాభా శాతాన్ని చెప్పారని.. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన కులగణన సర్వేలో 5 కేటగిరీలు ఉన్నాయన్నారు. ముస్లింలలో ఓబీసీలను నాడు కేసీఆర్ ప్రభుత్వం విడిగా చెప్పలేదని గుర్తు చేశారు. గుజరాత్లో కూడా ఓబీసీ ముస్లింలు ఉన్నారని ప్రధాని మోదీ చెప్పారని.. బీసీల లెక్క తేలితే మాకేంటి.. అని ఆ వర్గం అడుగుతారని బీజేపీ, బీఆర్ఎస్ భయపడుతోందన్నారు. చారిత్రాత్మకమైన, సాహసోపేతమైన నిర్ణయాన్ని కాంగ్రెస్ తెలంగాణ ప్రభుత్వం తీసుకుంది.. భవిష్యత్లో కులగణన విషయంలో తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలుస్తుందన్నారు. కులగణన తప్పు అయితే ఎక్కడ తప్పు ఉందో చూపించండి అని బీఆర్ఎస్, బీజేపీ నాయకులకు సీఎం రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు. కులగణన సర్వే రాహుల్ గాంధీ మనకు ఇచ్చిన ఆస్తి. దానిని మీరు కాపాడుకోకపోతే మీకే నష్టం అని క్లాస్ తీసుకున్నారు. కట్టే పట్టుకొని కాపాడుకోండి. అంతా రేవంత్ రెడ్డే చూసుకుంటాడు. దేశంలో ఏ సీఎం చేయని సాహసం చేస్తున్నానని తెలిపారు. అంటే .. ఇప్పటికైతే ఇక రిజర్వేషన్లు ఉండవు కానీ.. తనకు మద్దతుగా ఉంటే.. రిజర్వేషన్లు తీసుకు వస్తానని రేవంత్ భరోసా ఇచ్చిటనట్లయింది.

## లంకె బిందెలు ఉన్నాయనుకుని హామీలు ఇచ్చారు

### వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కెటిఆర్ ఎద్దేవా



హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధిఫిబ్రవరి 22 కాళేశ్వరం వల్ల రాష్ట్రంలో వ్యవసాయ విస్తరణ పెరిగిందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కెటిఆర్ తెలిపారు. లంకె బిందెలు ఉన్నాయనుకుని హామీలు ఇచ్చామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారని ఎద్దేవా చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ భవన్ లో కెటిఆర్ మీడియాతో మాట్లాడారు. రేవంత్ రెడ్డి మాట్లాడే ముందు ఉపముఖ్య మంత్రి భట్టి విక్రమార్క ఇచ్చిన నివేదిక చదవాలని సూచించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి గత 15 నెలలుగా కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి నేటి వరకు కాంగ్రెస్ నాయకులు ఒకే మాట చెబుతున్నారని మండిపడ్డారు. తాము దిగిపోయేటప్పటికి ఐటి ఎగుమతులు రూ. 241 లక్షల కోట్లు ఉంటాయని కెటిఆర్ పేర్కొన్నారు.

## అన్న పూర్ణ కేంద్రాల పునరుద్దరణకు చర్యలు



నాంపల్లి ప్రజాబలం ప్రతినిధి: హైదరాబాద్, ఫిబ్రవరి 22:కనీస వసతుల పరిశీలన, భోజన పరిస్థితి పరిశీలించేందుకు జీహెచ్ఎంసీ కమిషనర్ ప్రత్యేకంగా కమిటీని ఏర్పాటు చేసారు. ఇట్టి కమిటీలో జిహెచ్ఎంసి చీఫ్ ఇంజనీర్ భాస్కర్ రెడ్డి హెడ్ గా, అడిషనల్ కమీషనర్లు పంకజ (హెల్త్), వేణుగోపాల్ రెడ్డి (అడ్వర్టైజ్మెంట్)సభ్యులు గా నియమించారు.కమిషనర్ ఆదేశాల మేరకు ఈ కమిటీ సెక్రటేరియట్ వెనుక భాగంలో మింట్ కాంపౌండ్ లక్డికాపూల్ వద్ద శనివారం అన్నపూర్ణ కేంద్రాలను సందర్శించి అక్కడ ఉన్న కనీస వసతులు భోజన పరిమాణం నాణ్యతను పరిశీలించారు.




అన్నపూర్ణ కేంద్రాలు నిరుపేదలకు ఉపయోగపడే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకున్న నేపథ్యంలో ప్రభుత్వ నిర్ణయం మేరకు జిహెచ్ఎంసి వ్యాప్తంగా ఉన్న రూ.5/- లకే అన్నపూర్ణభోజనం నిరుపేదలకు వర ప్రసాదంగా మారిందని భావించిన రాష్ట్ర ప్రభుత్వం అన్నపూర్ణకేంద్రాలఆధునీకరణకు చర్యలు చేపట్టింది. కనీస వసతులతో పాటుపౌష్టికాహారం అందించేందుకు జిహెచ్ఎంసి ప్రత్యేక చర్యలు తీసుకుంటుంది.

ఈ సందర్భంగా చీఫ్ ఇంజనీర్ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ కమిషనర్ గారి ఆదేశాల మేరకు తాను కమిటీ సభ్యులు శనివారం మింట్ కాంపౌండ్, లక్డికాపూల్ సమీపంలోని అన్నపూర్ణ క్యాంటీన్ల స్థితి, ఆహార నాణ్యత ను తెలుసుకోవడానికి అకస్మికంగాతనిఖీలునిర్వహించారు. లక్డికాపూల్ వద్ద గల అన్నపూర్ణ క్యాంటీన్ లో భోజనం చేసి నాణ్యత బాగుందని సంతృప్తిని వ్యక్తం చేశారు. క్యాంటీన్లపరిస్థితిని పరిశీలించి, రెండు ప్రదేశాలలో మరమ్మతులు చేపట్టాలని కమిటీ నిర్ణయించినట్లు తెలిపారు. జీహెచ్ఎంసీప్రాంతంలోని వివిధ ప్రదేశాలలో క్యాంటీన్ల స్థితిని నివేదించడానికి కమిటీ ఇంజనీర్ల బృందాన్ని నియమిస్తున్నట్లు వివరించారు..

ప్రజాబలం

23 ఫిబ్రవరి 2025 ఆదివారం

# నిబంధనల మేరకు చట్టబద్ధత శ్రేష్టం

అనాథలకు 'దత్తత' ఓ వరం. తెగిన గాలిపటంలా పయనిస్తున్న జీవితానికి ఆసరా దొరకడం పునర్జన్మగా భావించాలి. పెంచే తల్లిదండ్రులను పొందే అవకాశం కలగడం పిల్లలకు అంతకంటే కావల్సిందేముంటుంది. అలాగే పిల్లల కోసం తపించే తల్లిదండ్రులకు అదొక కల. సంవత్సరాలుగా వేధిస్తున్న సంతానలేమి, అమ్మ పిలుపుకోసం ఆరాటం వెరసి కుటుంబ సంరక్షణలో లేని అనాథలకు కొత్తజీవితం అందివస్తుంది. అయితే ఈ దత్తత పెద్ద ప్రహసనంగా మారింది. దత్తత ప్రక్రియకు కేంద్ర దత్తత వనరుల ప్రాధికార సంస్థ (సిఎఆర్ఎ కారా) పర్యవేక్షణలో నడుస్తోంది. వీటి నియమ నిబంధనలు చాలా మంది దంపతులకు ఆటంకంగా మారాయి. నిబంధనలు పాటించకుండా చిన్నారులను దత్తత పొందడం నేరం చేయడమవుతుంది. తల్లిదండ్రుల్లేని, సంరక్షణ కొరవడిన చిన్నారులను దత్తత ఇచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం ఇటీవల నిబంధనలు సులభతరం చేసింది. దత్తతకు ఎంపికకాని చిన్నారులను సంరక్షణ కేంద్రాలకు పరిమితమవుతున్నారు. దేశీయంగా గుర్తింపు పొందిన సంరక్షణ కేంద్రాల్లో సుమారు 66 వేల మంది పిల్లలు ఉన్నారు. అనాథ పిల్లలు, తప్పిపోయిన వారిని వెంటనే దత్తత ఇవ్వడానికి వీల్లేదు. ఆ పిల్లల అసలు తల్లిదండ్రుల కోసం వెతికి వారు దొరకనప్పుడు మాత్రమే దత్తతకు అర్హులవుతారు. దత్తత ప్రక్రియ నాలుగు నెలల్లో పూర్తి కావాలి. కానీ, అధికారుల అలసత్వం వల్ల తీవ్ర జాప్యం జరుగుతోంది. ఒక్కోసారి మూడు నాలుగేళ్ల కాలం పడుతోంది. గత ఆర్థిక సంవత్సరంలో 3,010 మంది పిల్లలను దేశీయంగా, 431 మందిని విదేశీయులకు దత్తత కల్పించారు. గత అక్టోబరు నాటికి, మన దేశంలో 2,146 మంది పిల్లల దత్తతకు అనుమతి ఉంది. మరో 30 వేల మందికి పైగా దత్తత కోసం ఎదురు చూస్తున్నారు.దేశవ్యాప్తంగా చూస్తే తెలంగాణ నుంచి దత్తత సంఖ్య ఎక్కువగా ఉంటోంది. గడిచిన రెండేళ్లలో దేశీయ దత్తతలో తెలంగాణ రాష్ట్రం ఏడవ స్థానంలో ఉంది. తొలి రెండు స్థానాల్లో మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలు ఉన్నాయి. అయితే విదేశీయులు తీసుకునే దత్తతలో రెండేళ్లుగా తెలంగాణ రెండవ స్థానంలో ఉంది. వివిధ రాష్ట్రాలు, విదేశాలకు చెందిన దంపతులు దత్తత తీసుకున్న చిన్నారుల యోగక్షేమాలను శిశు సంక్షేమ శాఖ అధికారులు ఎప్పటికప్పుడు సమీక్షిస్తుంటారు. హిందూ దత్తత చట్టం 1956 ప్రకారం హిందువులు, బౌద్ధులు, జైనులు, సిక్కులు దత్తత తీసుకోవచ్చు. సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం ద్వారా దత్తత ప్రక్రియ పూర్తిచేసి, అనంతరం కోర్టు ద్వారా ఆమోదం పొందవచ్చు. ఇలాంటి దత్తతలో ప్రభుత్వ నిఘా ఉండదు. సాధారణంగా బంధువులు లేదా స్నేహితుల పిల్లలను ఈ పద్ధతిలో దత్తత తీసుకుంటారు. జువెనైల్ జస్టిస్ (పిల్లల సంరక్షణ, భద్రత) చట్టం 2015 దత్తతకు సంబంధించిన విషయాలను మరింత వివరంగా తెలియజేసింది. అన్ని మతాలకు వర్తించేలా రూపొందించిన ఈ చట్టం ప్రకారం కేంద్రం ఏర్పాటు చేసిన కేంద్ర దత్తత వనరుల ప్రాధికార సంస్థ (కారా) నిబంధనలకు అనుగుణంగా ఉండాలి. తాజాగా సులభతరం చేసిన నిబంధనల ప్రకారం రాష్ట్రంలో తల్లిదండ్రుల్లేని, సంరక్షణ కొరవడిన ఆరేళ్లకు పైబడిన చిన్నారులను దత్తత ఇచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం నిబంధనలు సులభతరం చేసింది. ఆరేళ్ల వయసులోపు చిన్నారులు సంరక్షణ కేంద్రాలకు పరిమితమవుతారు. ఆరేళ్ల వయసు దాటిన చిన్నారులు సంరక్షణ కేంద్రాల నుంచి బయటకువచ్చి కుటుంబ వాతావరణంలో పెరిగేందుకు వీలుగా నూతన మార్గదర్శకాలు అందుబాటులోకి వచ్చాయి. రెండేళ్ల పాటు తాత్కాలిక సంరక్షణ కల్పించిన కుటుంబాలు, దంపతులు ముందుకు వస్తే వారికే పిల్లలను దత్తతకు ఇచ్చేలా 'ఆదర్శ ఫాస్టర్‌కేర్ నిబంధనలు 2024'ను రూపొందించింది. ఫాస్టర్‌కేర్ కోసం ముందుకు వచ్చే దంపతులు, కుటుంబాలు శారీరకంగా, మానసికంగా, భావోద్వేగపరంగా, ఆర్థికంగా, ఆరోగ్యపరంగా అర్హులై ఉండాలి. ఆరేళ్ల నుంచి పన్నెండేళ్లలోపు చిన్నారులను సంరక్షణలోకి తీసుకోవాలనుకున్న దంపతులిద్దరి వయసు కలిపితే 70 ఏళ్ల నుంచి 110 ఏళ్ల మధ్య ఉండాలి.సింగిల్ పేరెంట్ అయితే 35 నుంచి 55 ఏళ్ల మధ్య వయస్సు ఉండాలి. 12 నుంచి 18 ఏళ్లలోపు చిన్నారులను దత్తత తీసుకోవాలనుకున్నా ఇవే వయో నిబంధనలు వర్తిస్తాయి. సింగిల్ పేరెంట్ పురుషుడు ఉన్నట్లయితే ఆడపిల్లను తాత్కాలిక సంరక్షణకు ఎట్టి పరిస్థితుల్లోనూ ఇవ్వరు. తాత్కాలిక సంరక్షణ సమయంలో పిల్లలపై వివక్ష చూపినా, సంరక్షణ సరిగా లేకున్నా ఆ దత్తతను రద్దు చేస్తారు. ప్రతి ఏటా సమీక్షించి సంతృప్తికరంగా ఉంటే 18 ఏళ్ల వరకు పొడిగిస్తారు. తాత్కాలిక సంరక్షణ పూర్తయిన తర్వాత శాశ్వత దత్తత కోరుకుంటే నిబంధనల ప్రకారం అనుమతినిస్తారు. సంతాన లేమి సమస్య కారణంగా దత్తతకు డిమాండ్ పెరుగుతోంది. చిన్నారులు తక్కువగా ఉండడం, దత్తత కోసం దరఖాస్తు చేసుకున్న వారి సంఖ్య ఎక్కువగా ఉండడంతో రెండేళ్ల నుంచి ఐదేళ్ల వరకు ఎదురు చూడాల్సి వస్తోంది. ఇక దత్తత తీసుకుంటున్న దంపతుల్లో ఎక్కువ శాతం మంది ఆడపిల్లలను కోరుకుంటున్నారు. మగపిల్లల కన్నా ఆడపిల్లలే ముద్దు అని, వారు ఉంటే ఇల్లంతా పండగే అని, చివరి క్షణాల్లో ప్రేమగా చూసుకునేది ఆడపిల్లలేనని విశ్వసిస్తున్నారు. అందుకే రాష్ట్రం నుంచి జరుగుతున్న దత్తత ప్రక్రియలో ఆడపిల్లల సంఖ్యనే ఎక్కువగా ఉంటోంది. నాలుగేళ్లలో 798 మంది చిన్నారులు మన దేశంతో పాటు విదేశాలకు దత్తతకు వెళ్తే, అందులో 527 మంది ఆడపిల్లలే. ఎక్కువ కాలం వేచి ఉండలేని కొంతమంది అక్రమ మార్గాల్లో 'దత్తత' పేరుతో క్రయవిక్రయాలు జరుగుతున్నాయి. కారా నిబంధనల మేరకు దత్తత పొందకుండా ఇతర మార్గాల్లో బిడ్డను దక్కించుకుంటే చిక్కులు తప్పవు. కొన్నేళ్లపాటు మమకారంతో పెంచుకున్న ఆ బిడ్డ వారికి కాకుండాపోతుంది. ఢిల్లీ, పుణెలతో పాటు పలు రాష్ట్రాల నుంచి చిన్న పిల్లలను తీసుకొచ్చి తెలుగు రాష్ట్రాల్లో అమ్మకాలు జరిపారు. ఇది తప్పా ఒప్పా అని ఆలోచించని ఎంతో మంది మధ్యతరగతికి చెందిన దంపతులు మమకారంతో బిడ్డలను కొనుగోలు చేశారు. కొందరైతే ఏళ్ల తరబడి సొంత బిడ్డకన్నా ఎక్కువగా పెంచుకుంటూ, వారిపైనే గంపెడు ఆశలు పెట్టుకున్నారు. స్టింగ్ ఆపరేషన్‌లో పిల్లల అక్రమ రవాణా గుట్టురట్టు కాగానే చట్టబద్ధంగా దత్తత పొందని పిల్లలను గుర్తించారు. ఆ బిడ్డలను అదుపులోకి తీసుకొని శిశుసంక్షేమ గృహాలకు తరలించిన సంఘటనలు చోటు చేసుకున్నాయి. దత్తత ప్రక్రియలో సంక్లిష్టతలు ఉన్నప్పటికీ, వీటిని అధిగమించి నిబంధనల మేరకు పిల్లలను దత్తత తీసుకోవడం ఉత్తమమైన మార్గం. పిల్లలను అమ్మడం, కొనడం చట్టరీత్యా నేరం. పిల్లలను కొనుగోలు చేసిన దంపతులపై కూడా సిఆర్‌పిసి, జువెనైల్ జస్టిస్ చట్టాల కింద కేసులు నమోదు చేస్తారు. పిల్లలను అంగట్లో సరుకుల్లా అమ్ముతున్న ముఠాలపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపాలి.

## ఓటు హక్కు అవగాహన ర్యాలీ

తెనాలి కృష్ణ గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు ఈనెల 27న జరగనున్న నేపథ్యంలో తెనాలిలో ఓటు హక్కు అవగాహన ర్యాలీని నిర్వహించారు. స్వీప్ కార్యక్రమంలో భాగంగా ఓటర్లను చైతన్య పరుస్తూ తెనాలి సబ్ కలెక్టర్ కార్యాలయం నుంచి ర్యాలీ చేపట్టారు. తెనాలి సబ్ కలెక్టర్ సంజనా సింహ జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. తెనాలి తహసీల్దార్ కేవీ గోపాలకృష్ణ, మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న, ఎమ్మెల్సీ ఎన్నికల నోడల్ అధికారులు దుర్గాభాయ్, కె.సంజీవరావు, సిబ్బందితో కలిసి ప్రదర్శనగా బయలుదేరారు. సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద నుంచి కొత్తపేట, బోసురోడ్డు మీదుగా గాంధీచౌక్ వరకూ చేరుకున్నారు. అక్కడ మానవహారం నిర్వహించి ఓటు హక్కు వినియోగం గురించి ప్రతిజ్ఞ చేశారు. సబ్ కలెక్టర్ సంజనా సింహ మాట్లాడుతూ.. గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి తెనాలి అర్బన్, రూరల్ కలిసి 26 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఈనెల 27వ తేదీ ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకూ పోలింగ్ జరుగుతుందని చెప్పారు. గతంలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఇక్కడ పోలింగ్ శాతం తక్కువగా నమోదైందని, ఈ ఎన్నికల్లో వంద శాతం పోలింగ్ జరిగే విధంగా అన్ని ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. ఓటర్లు ప్రశాంత వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. పోలింగ్ నిర్వహణ గురించి అధికారులు తెలియజేశారు. వివిధ విభాగాల ఉద్యోగులు, సిబ్బంది ర్యాలీలో పాల్గొన్నారు.

## ఎన్నికల నిర్వహణలో శిక్షణ ముఖ్యమైనది
### జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 22 :** మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్-కరీంనగర్ ఉపాధ్యాయ, పట్టభద్రుల నియోజకవర్గాల శాసనమండలి సభ్యుల ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించడంలో అధికారులు, సిబ్బంది పొందుతున్న శిక్షణ ముఖ్యమైనదని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించడంలో అధికారులు, సిబ్బందికి ఇస్తున్న ముఖ్యమైనదని అన్నారు. శిక్షణలో నేర్చుకున్న అంశాలను తూ.చా. తప్పకుండా పాటించి ఎన్నికల ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో జరిగేలా అధికారులు, సిబ్బంది విధులు నిర్వహించాలని తెలిపారు. పోలింగ్ ఒక రోజు ముందు ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులు వారికి కేటాయించిన పోలింగ్ కేంద్రాలను సందర్శించాలని తెలిపారు. జిల్లాలో పట్టభద్రుల శాసనమండలి సభ్యుల ఎన్నిక కొరకు 40 పోలింగ్ కేంద్రాలు, ఉపాధ్యాయ శాసనమండలి సభ్యుల ఎన్నిక కొరకు 18 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రతి పోలింగ్ కేంద్రానికి 300 మీటర్ల వ్యాసార్థం పరిధిలో రాజకీయ పార్టీలు, అభ్యర్థులకు సంబంధించి ఎలాంటి ప్రచార సంబంధిత అంశాలు ఉండకూడదని తెలిపారు. పోలింగ్ సమయంలో బ్యాలెట్ బ్యాక్స్లో ఉన్న స్లిప్పులు, రిజిస్టర్లో నమోదు చేసిన వివరాలలో ఎలాంటి బేధాలు ఉండకూడదని, ఓటర్లు, రిజిస్టర్లు, సంతకాలు, పరికరాల ఇతర అన్ని అంశాలలో అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. పోలింగ్ సమయంలో ఓటర్ల గోప్యతకు ప్రాముఖ్యత ఇవ్వాలని, ఎన్నికల ప్రక్రియకు సంబంధించి ప్రతి అంశంపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ఎన్నికలలో పోలింగ్ శాతం పెంపొందించాలని, ఎన్నికల ప్రక్రియపై పి.ఓ.లు, ఎ.పి.ఓ.లకు మాన్యువల్ అందించడం జరుగుతుందని, ఈ మాన్యువల్ ప్రకారంగా ఎన్నికల నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. ఈ నెల 27వ తేదీన ఉదయం 8 గం॥ల నుండి సాయంత్రం 4 గం॥ల వరకు జరుగునున్న పోలింగ్ ప్రక్రియ ముగిసిన అనంతరం బ్యాలెట్ బాక్సును పోలింగ్ కేంద్రం నుండి స్ట్రాంగ్ రూమ్కు, అక్కడి నుండి కరీంనగర్కు తరలించేందుకు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలవుతున్న సందర్భంగా ఎవరైనా నిబంధనలను ఉల్లంఘించినట్లయితే మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ క్రింద చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నరేందర్ రెడ్డిని గెలిపించాలి

**సంగారెడ్డి ప్రజాబలం ప్రతినిధి** ఈనెల 27వ తేదీన జరగనున్న మెదక్ – నిజామాబాద్ – ఆదిలాబాద్ – కరీంనగర్ జిల్లాల పట్టభద్రుల ఎన్నికల లో కాంగ్రెస్ పార్టీ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి కి మద్దతుగా సంగారెడ్డి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ఎన్నికల సన్నాహక సమావేశం లో రాష్ట్ర మంత్రులు దామోదర్ రాజనర్సింహ, కొండ సురేఖ లు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సమావేశంలో టీజీఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి, నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ అంజి రెడ్డి లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర రాజనర్సింహ మాట్ఆడుతూ 14 నెలల్లో 56 వేల మందికి కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగాలు ఇచ్చిందన్నారు. జాబ్ క్యాలెండర్ ప్రకారం కచ్చితంగా ఉద్యోగాలు భర్తీ కొనసాగుతుందన్నారు. ఆరోగ్యశాఖలో 7500 ఉద్యోగాలను భర్తీ చేశామన్నారు. ఎన్నికల కోడ్ అయిపోగానే మిగిలిన ఉద్యోగాలు కూడా భర్తీ చేస్తామన్నారు. కుల, మత రాజకీయాలకు కాంగ్రెస్ పార్టీలో అవకాశం లేదన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలు పార్టీకి వెన్నెముక..మీరు లేనిది మేము లేమున్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డి విద్యాప్రదాత. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధిని గ్రాడ్యుయేట్ ఓటర్లను కలిసి వివరించాలని మంత్రి కార్యకర్తలను కోరారు.కాంగ్రెస్ పార్టీ పట్టభద్రుల నియోజకవర్గ అభ్యర్థి నరేందర్ రెడ్డి గెలుపుకు కార్యకర్తలు అందరూ సమిష్టిగా కృషి చేయాలని మంత్రి విజ్ఞప్తి చేశారని అన్నారు. మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఓడించాలని బీఆర్ఎస్, బీజేపీతో దోస్తీ కట్టింది. ఆ రెండు పార్టీల మధ్య లోపాయికారి ఒప్పందం జరిగింది. రఘునందన్ ఎమ్మెల్యే, ఎంపీగా గెలిచిన అభివృద్ధి చేసింది ఏమి

## పరాసరేశ్వర స్వామికి అంగరంగ వైభవంగా శివరాత్రి మహోత్సవాలు...



తిరుపతి కామాక్ష్యంబ సమేత పరాసరేశ్వర స్వామి ఆలయంలో శివరాత్రి మహోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించనున్నామని ఆలయ ఈవో మునిశేఖర్ ఆలయ అర్చకులు వినోద్ స్వామి గురుకుల్ అన్నారు. తిరుపతి రూరల్, తిరుచానూరు వద్దగల యోగిమల్లవరం గ్రామంలో వెలసి ఉన్న మహిమాన్వితమైన కామాక్ష్యంబ సమేత పరాసరేశ్వర స్వామి ఆలయంలో శివరాత్రి మహోత్సవాలను ప్రతి ఏటా కనుల పండువగ నిర్వహిస్తారు. ఫిబ్రవరి 26వ తేదీన మహాశివరాత్రి జరగనున్న నేపథ్యంలో ఆలయాన్ని సుందరికరించే పనులను మొదలుపెట్టారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వినోద్ గురుకుల్ మాట్లాడుతూ ఫిబ్రవరి 26వ తేదీ ఉదయత్పూర్వం 2.30 గంటలకు ప్రత్యేక అభిషేకంతో శివరాత్రి మహోత్సవాలు ప్రారంభమవుతాయని తెలిపారు. మధ్యాహ్నం 2.00 నుండి 4.00 వరకు అభిషేకాలు ఉంటాయని అలాగే రాత్రి 10 నుండి స్వామి వారికి నాలుగు పర్యాయాలు రుద్రాభిషేకాలు ఉంటాయని అన్నారు. 27వ తేదీ న ప్రత్యేక అన్నదాన కార్యక్రమం ఉంటుందని అలాగే స్వామి అమ్మవార్లకు 28వ తేదీన కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరుగుతుంది అని అన్నారు. కళ్యాణోత్సవం లో పాల్గొనే వారికి స్వామి అమ్మవార్ల ప్రసాదాలు అందజేయడం జరుగుతుందని వివరించారు. కావున భక్తులందరూ మహాశివరాత్రి ఉత్సవంలో పాల్గొ ని శివయ్య కృపకు పాత్రులు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మహాశివరాత్రి ఉత్సవ కమిటీ సభ్యులు, ఆలయ సిబ్బంది మురళి, ఆదినారాయణ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలలో పూర్తి సౌకర్యాలు కల్పించాలి
### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 22 :** ప్రభుత్వ పాఠశాలలు, ఆశ్రమ, గురుకుల పాఠశాలలలో విద్యార్థుల సౌకర్యార్థం పూర్తి స్థాయిలో సదుపాయాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాలోని నస్పూర్ గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ తో కలిసి జిల్లా విద్యాశాఖ, ఇంటర్మీడియట్, వెనుకబడిన తరగతులు, షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి, అల్ప సంఖ్యాక వర్గాల శాఖల అధికారులు,సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు ఆశ్రమ, గురుకుల పాఠశాలలు,కస్తూరిభా గాంధీ విద్యాలయాలు, వివిధ సంక్షేమశాఖ పరిధిలో కొనసాగుతున్న వసతి గృహాలలో విద్యార్థినీ, విద్యార్థుల సౌకర్యార్థం పూర్తి స్థాయిలో సదుపాయాలు కల్పించేందుకు అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. కార్పొరేట్, ప్రైవేట్ విద్యా సంస్థలకు ధీటుగా అన్ని ప్రభుత్వ పాఠశాలలలో సకల సౌకర్యాలు కల్పించడంలో భాగంగావ ప్రతి పాఠశాలలో త్రాగునీరు,విద్యుత్, వంటశాలలు,భోజనశాలలు, మూత్రశాలలు,శౌచాలయాలు, ప్రహరీగోడ, మఅదనపు గదులు ఇతర అన్ని రకాల మౌళిక సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. గిరిజన సంక్షేమ,సాంఘిక సంక్షేమ,మైనార్టీ సంక్షేమ, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖల పరిధిలోని పాఠశాలల్లో సదుపాయాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించాలని,జిల్లాలోని నెన్నెల,కాసిపేట,హాజీపూర్, జన్నారం,తాండూర్ మండలాల గిరిజన విద్యార్థుల కొరకు ప్రధానమంత్రి జె.యు.జి.ఎ. పథకం క్రింద నూతన వసతిగృహ ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని తెలిపారు. విద్యార్థుల సంక్షేమంపై వసతిగృహాల సంక్షేమ అధికారులకు శిక్షణ తరగతులు నిర్వహించాలని, వసతిగృహాలలో విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ అవసరమైతే సమీప ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యుల సహకారం తీసుకోవాలని తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలోని ప్రభుత్వ పాఠశాలల భవనాలకు ప్రహరీగోడ ఏర్పాటు చేసేందుకు సంబంధిత మండల పరిషత్ అభివృద్ధి అధికారి సమన్వయంతో చర్యలు తీసుకోవాలని తెలిపారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, భోదనేతర సిబ్బంది నిబంధనలు ఉల్లంఘించినట్లయితే తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు పోటు రవీందర్రెడ్డి,జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి ఎ.పురుషోత్తం,జిల్లా అల్ప సంఖ్యాక వర్గాల సంక్షేమశాఖ అధికారి నీరటి రాజేశ్వరి, సాంఘిక సంక్షేమశాఖ అధికారి నాగేశ్వర్రావు,ఇంటర్మీడియట్ విద్యాధికారి అంజయ్య, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గోవుల అక్రమ తరలింపు-సదాశివపేటలో అడ్డగింత

సదాశివపేట గోవధ నిషేధ చట్టం ఉన్నప్పటికీకొంతమంది అడ్డదారిలో గోవులను కబేళాలకు తరలిస్తున్నారని నూకవరపురామకృష్ణ ఆవేదన వ్యక్తం చేశారు.అక్రమంగా తరలిస్తున్న ఆవులనుసదాశివపేటలో పట్టుకోవడం జరిగిందన్నారు.లారీనంబర్:ఒఖ23జ7072 ద్వారాఅక్రమంగాతరలిస్తున్న గోవుల మంద పట్టుకుని వివరణ అడగగా తాము ఆవులను కొని జహీరాబాద్ లో అమ్మడానికివెళ్తున్నామని అబద్ధాలు చెప్పడంజరిగిందన్నారు. గోవుల మంద లో 15 లేగ దూడలు, 2 పెద్దఆవులు ఉన్నాయన్నారు.వెంటనే వారి నుండి ఆవులను తీసుకొని సంగారెడ్డి లో ఉన్న గోపాల గోశాలలో చేర్పించడం జరిగిందని నూకవరపురామకృష్ణ తెలిపారు.గోగుల సంరక్షణకై 10 వేల రూ. లను రామకృష్ణ అందించి గోవుల పట్ల భక్తిని చాటారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఇలా గోవులనుచంపుకుంటూ పోతుంటే గోవులు వాటి తరం అంతరించిపోతుందని ఆవేదనవ్యక్తంచేశాడు. హిందువులు గోవునుదైవసమానంగా భావిస్తారని ప్రతి హిందువు గోవులనుకాపాడాలని ఆయన విజ్ఞప్తి చేశాడు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నేతలు కీలక పాత్ర వహించాలి

## ఎమ్మెల్సీ ఎన్నికల కోరుట్ల నియోజకవర్గం ఇంచార్జీ, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

**కరీంనగర్, ప్రజాబలం ప్రతినిధి** కోరుట్ల,:ఈనెల 27న జరగబోయేకరీంనగర్, నిజామాబాద్ ఆదిలాబాద్, మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు కీలక పాత్ర వహించాలని కోరుట్ల నియోజకవర్గ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఇంచార్జీ వరంగల్ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని జువ్వాడి భవన్ లో ఆయన కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ జువ్వాడి నర్సింగరావు,ఎమ్మెల్సీ ఎన్నికల కోరుట్ల నియోజకవర్గం కోఆర్డినేటర్ బాషా వేణు యాదవ్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు

లతో కలసి ఎమ్మెల్సీ ఎన్నికలపై కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు…ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రవీందర్ మాట్లాడుతూ ఈనెల 27న జరిగే పట్టభద్రులు ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వట్కూరీ నరేందర్ రెడ్డి గెలుపుకు కాంగ్రెస్ పార్టీ యూత్ కాంగ్రెస్ ఎన్ఎస్యు ఐ, మహిళా కాంగ్రెస్ నాయకులు సమిష్టిగా కృషి చేయాలని కోరారు. ప్రజా సంక్షేమం కోసం కృషి చేస్తున్న పార్టీ కాంగ్రెస్ పార్టీ అని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటినుండి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 18 గంటలు నిరంతరాయం ప్రజా శ్రేయస్సు కోసం కృషి చేస్తున్నారన్నారు. గత ప్రభుత్వాలకు ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి ఎంత వ్యత్యాసం ఉందో ప్రజలే గమనించాలన్నారు. ఉద్యోగస్తులు ఉద్యోగాలు చేయడమే కానీ ప్రమోషన్లు ఉండేది కావని కానీ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ప్రమోషన్లు బదిలీలు చేపట్టడం జరిగిందన్నారు.

కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన నాడు 6,500 కోట్ల అప్పులు ఉన్నప్పటికీ కూడా ఎన్ని కష్టాలు ఎదురైనా ప్రభుత్వ ఉద్యోగులకు మాత్రం మొదటి తేదీనే జీతాలు అందిస్తున్నామని గత ప్రభుత్వంలో ఎప్పుడు జీతాలు వస్తాయో తెలియని పరిస్థితి ఉండేది అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక కమిట్మెంట్తో ఈ ప్రభుత్వాన్ని నడుపుతూ అన్ని వర్గాలను సమన్వయం చేస్తూ అభివృద్ధి సంక్షేమం వైపు అడుగులు వేస్తున్నారు. కమిట్మెంట్ ఉన్న పార్టీ ఏదైనా ఉందా అంటే అది కేవలం కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. మేధావులు, విద్యావంతులు ఆలోచించాలని కోరారు .నరేందర్ రెడ్డి ఒక సామాన్య వ్యవసాయ కుటుంబం నుంచి వచ్చిన వ్యక్తి కాబట్టి రేపు ప్రతి ఒక్కరి కష్టసుఖాల్లో పాలు పంచుకుంటారని కాబట్టి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చే విధంగా ఎక్కువ శ్రద్ధ వహిస్తున్నామని గత ప్రభుత్వాలు పదేళ్లలో చేయలేని పనిని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే డీఎస్సీ తో ఉద్యోగ కల్పన చేపట్టడం జరిగిందన్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రేషన్ ద్వారా 11 రకాల సరుకులను అందిస్తే గత బిఆర్ఎస్ ప్రభుత్వం కేవలం ఒక బియ్యాన్ని మాత్రమే సరఫరా చేసిందన్న విషయాన్ని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ఇచ్చిన హామీలను, చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరిస్తూ రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డి ని గెలిపించే విధంగా కృషి చేయాలని కోరారు. నరేందర్ రెడ్డి గెలుపులో ఎక్కడ ఎక్కువ మెజారిటీ వస్తే అక్కడ అభివృద్ధి అనేది ఎక్కువ జరుగుతుందన్న విషయాన్ని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని మెజార్టీ దిశగా కృషి చేయాలన్నారు..

అనంతరం జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ గతంలో ప్రతిపక్షంలో ఉండి కూడా ప్రశ్నించే గొంతుకగా జీవన్ రెడ్డిని ఎమ్మెల్సీగా గెలిపించామని అదేవిధంగా రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో నరేందర్ రెడ్డి ని కూడా అదే విధంగా గెలిపించాలని కోరారు.. ప్రస్తుత ఎమ్మెల్సీ ఎన్నికల్లో 3 లక్షల 45 వేల కోట్లు ఉంటే కేవలం ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని 1 లక్ష 45 వేల ఓట్లు ఉన్నాయన్నారు.. అలాగే కోరుట్ల నియోజకవర్గంలో సుమారు 8,763 ఓట్లు ఉన్నాయని అందులో 8 వేల ఓట్లు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసే విధంగా కృషి చేయాలన్నారు.. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గడచిన 11 నెలల్లో 54 వేల ఉద్యోగాల భర్తీ చేయడం జరిగిందని కావున కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించే విధంగా కృషి చేయాలని కోరారు.. గడచిన పది సంవత్సరాల్లో ఉద్యోగులకు ట్రాన్స్ఫర్లుగానే ప్రమోషన్లు చేపట్టలేదని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ట్రాన్స్ఫర్లు ప్రమోషన్లు చేపట్టినడం జరిగిందని తెలిపారు.. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి నరేందర్ రెడ్డి కి రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించే విధంగా కాంగ్రెస్ పార్టీ యూత్ కాంగ్రెస్ ఎన్ఎస్యు ఐ మహిళా కాంగ్రెస్ బ్లాక్ కాంగ్రెస్ విభాగాల నేతలు కృషి చేయాలన్నారు.. ఎమ్మెల్సీ ఓటర్లను కలిసి కులమతాలకు అతీతంగా అభివృద్ధి కోసం కృషి చేస్తున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డిని గెలిపించాలని కోరారు.. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను దశలవారీగా నెరవేరుస్తున్నారని తెలిపారు. ప్రతిపక్షాలు లక్ష రూపాయల ఖర్చు చేస్తూ కొన్ని యూట్యూబ్ ఛానల్స్ లో అసత్య ప్రచారాలు చేస్తున్నారని అర్పించారు కాంగ్రెస్ సోషల్ మీడియా అప్రమత్తంగా ఉండి ప్రతిపక్షాలు చేస్తున్న అసత్య ప్రచారాలను తిప్పికొట్టే విధంగా కృషి చేయాలన్నారు.. నరేందర్ రెడ్డి విద్యారంగానికి ఎంతో సేవ చేస్తూ ఎంతో మంది నిరుద్యోగులకు ఉపాధి కల్పిస్తున్నారు అన్నారు రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 13 నెలల కాలంలో డిఎస్సీ ద్వారా 60 రోజుల్లోనే 8500 ఉద్యోగాలు గ్రూప్ వన్ ఉద్యోగాలు వివా వికాసం ద్వారా 52 వేల ఉద్యోగాలు కల్పించామని తెలిపారు.. అనంతరం జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ నరేందర్ రెడ్డి ఒక సామాన్య కుటుంబం నుంచి వచ్చిన వ్యక్తి అని ఆయన గతంలో ఇండ్లలోకి వెళ్లి ట్యూషన్ చెప్పేవారని సుమారు 20, 30 కిలోమీటర్ల దూరం వెళ్లి ట్యూషన్ చెప్పిన గొప్ప వ్యక్తి నరేందర్ రెడ్డి అన్నారు. అలా అంచలంచలుగా ఎదుగుతూ ఆంధ్ర కళాశాలలను తెలంగాణకు రాకుండా అడ్డుకట్ట వేయడంలో ఎంతో కృషి చేశారని ఆల్ ఫోర్స్ కళాశాలను స్థాపించి ఎంతో మందికి ఉపాధి కల్పించారన్నారు. నరేందర్ రెడ్డి జగిత్యాల జిల్లా కొడిమ్యాల వాస్తవ్యులు అన్నారు. కావున రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో బ్యాలెట్ పేపర్లో రెండో నెంబర్ పై ఉన్న కాలంలో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి నరేందర్ రెడ్డిని గెలిపించాలని కోరారు.. కోరుట్ల, మెట్ పల్లి మున్సిపాలిటీలో సుమారు 3,900 ఓట్లు ఉన్నాయని ఆ ఓట్లన్నీ కూడా కాంగ్రెస్ పార్టీకి పడే విధంగా కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కృషి చేయాలని కోరారు ..నరేందర్ రెడ్డిని గెలిపించుకుంటే నియోజకవర్గం మరింత అభివృద్ధి చేసుకునే అవకాశం ఉంటుంది కావున నాయకులు కార్యకర్తలు ఆ దిశగా కృషి చేయాలని కోరారు.. అనంతరం వేణు యాదవ్ మాట్లాడుతూ ఈ పట్టభద్రుల ఎన్నిక ప్రతిష్టాత్మకమైనదని బిఆర్ఎస్ అభ్యర్థి నిల్పకుండా బిజెపికి సపోర్ట్ చేస్తుందన్నారు.. నరేందర్ రెడ్డి మంచి విద్యావేత్త ఎంతోమందికి విద్యను అందించి వేల మంది విద్యార్థులకు మంచి భవిష్యత్తును కల్పించిన నాయకుడని కాబట్టి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆయనను ప్రస్తుత ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా బలపరచడం జరిగిందని కావున ప్రతి ఒక్క నాయకుడు కార్యకర్తలు నరేందర్ రెడ్డి గెలుపు కోసం కృషి చేయాలని కోరారు.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు తిరుమల గంగాధర్, ఉపాధ్యక్షులు ఎంఏ నయీమ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ, జిల్లా మైనారిటీ ఉపాధ్యక్షులు వసీం,మహిళా కాంగ్రెస్ పట్టణ అధ్యక్షురాలు మచ్చ కవిత, జిల్లా ఉపాధ్యక్షురాలు సోగ్రాభి, నాయకులు ఎంబేరి సత్యనారాయణ, చిటిమేల్లి రంజిత్ గుప్తా, మాజీ మున్సిపల్ చైర్మన్ వేణుగోపాల్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అన్నం అనిల్, పుప్పాల ప్రభాకర్, ఎంబెరి నాగభూషణం, సంఘ లింగం, చిట్యాల లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు

# సంకీర్తనాచార్యులకు మార్గదర్శకుడు

దక్షిణా పథాన భజన సాంప్రదాయానికి, పద కవితా శైలికి ఆద్యుడు, ఆరాధ్యుడు, తెలుగు సాహితీ చరిత్రలో ప్రథమ వాగ్గేయ కారుడు అన్నమాచార్యుడు. త్యాగయ్య, క్షేత్రయ్య, రామదాసు వంటి సంకీర్తనాచార్యులకు మార్గ దర్శకుడైన, భక్తి, సాహిత్యం, సంగీతం, శృంగారం భావలాలిత్యంతో నిండిఉన్న అన్నమయ్య పాటలు, పదాలు, పద్యాలు తెలుగు సంస్కృతికి ప్రతిరూపాలుగా నిలుస్తున్నాయి. తెలుగు సంస్కృతితో విడదీయరాని బంధాన్ని ఏర్పరచుకున్నాయి. ఆధ్యాత్మిక పదాలు, శృంగార గీతాలు, తుమ్మెదల, గొబ్బిళ్ళ పాటలు, శతకాలు, అన్నమయ్య విరచిత, 32 వేల ఆశుకవితా రూపాలలో చాలా వరకు లభ్యాలై, ప్రజల నోళ్లలో నానుతునే ఉన్నాయి. కన్నడ వాగ్గేయకారుడు "పురందరదాసు" అన్నమయ్యను, ఏడుకొండల స్వామి అవతారంగా ప్రశంసిస్తే, మహావిష్ణువు ఖడ్గమైన నందకం అంశతో అన్నమయ్య జన్మించాడని, శ్రీ వైష్ణవ సాంప్రదాయ ఆచరణుల నమ్మకం. అన్నమయ్య మనుమడు తాళ్ళపాక చిన్నన్న రాసిన "అన్నమయ్య చరితం" ద్విపద కావ్యం ద్వారా ఆయన సమాచారం లభిస్తున్నది. క్రీస్తుశకం పదవ శతాబ్దిలో, నేటి కర్నూలు జిల్లాలోని ప్రాంతాలను నందుడనే రాజు పాలించగా, ఆ రాజు కాశీయాత్ర సమయాన, కాశీలో కొందరు వైదిక బ్రాహ్మణులు పరిచయం కాగా, కొన్ని బ్రాహ్మణ కుటుంబాలు ఆంధ్రదేశానికి తరలి వచ్చి స్థిరపడగా, తీసుకొని రాబడిన వారు వైదీకులు అయినందున, నంద వైదీకులుగా ప్రచారం పొందినట్లు, అన్నమయ్య అదే కోవకు చెందిన వారై, "తాళ్ళపాక గ్రామం" ఇంటి పేరుగా కలిగి ఉన్నారని ప్రచారం ఉంది. వైశాఖ మాసం విశాఖ నక్షత్రంలో శుభ లగ్నాన, మూడు గ్రహాలు ఉచ్చ స్థితిలో ఉండగా, నారాయణ సూరి – లక్కమాంబలకు "నందకం" అంశమున సర్వధారి సంవత్సర వైశాఖ శుక్ల పౌర్ణమి నాడు 1408 మే 9న అన్నమయ్య ఉదయించారు. నారాయణమూర్తి పరబ్రహ్మ వాచకంగా "అన్నమయ్య" అని నామకరణం గావించారు. "అన్నమయ్య", "అన్నమాచార్యులు", "అన్నయ గురు", "అన్నయ్య", "కోనేటి అన్నమయ్యం గారు" అనే నామాంతరం తాళ్లపాక సాహిత్యం శాసనాలలో చోటు చేసుకున్నాయి. శిశు ప్రాయం నుండి అన్నమయ్య వెంకట నాథుని మీద ధ్యాస ఉంచేవారు. ఉగ్గు పాలు తాగడంలో, నిద్రకు ఉపక్రమించడంలో, లక్కమాంబ గీతాలు, జోల పాటలు, నారాయణ మూర్తి కావ్య పఠనాలు, అన్నమయ్యపై శైశవ దశలోనే ప్రభావం చూపాయి. ఏకసంతాగ్రాహియై, ఉపనయన సంస్కారం అనంతరం చిరు ప్రాయం నుండే, కలియుగ దైవంపై వింత వింత సంకీర్తనలు నోటి నుండి జాలు వారగా, పదహారేళ్ల ప్రాయం నుండి రోజు కొక్క సంకీర్తనం తప్పక రాయడం మానలేదు. చెరువుగట్టు మీద, చెట్టుపై పిట్టలు, చిరుగాలి సవ్వడులలో, అలల కదలికలలో, మమేకమై సాగిన ఆయన జానపద నేపథ్యంలో, అన్నమయ్య పాటన్నా, మాటన్నా, గ్రామీణులకు సంబరాన్ని కలిగించేవి. ఉమ్మడి కుటుంబంలో, పనులు చేయడం నచ్చక, లౌకిక బంధాలతో, తమకు ఇక పనిలేదని తెలుసుకొని, వేదనలో విరక్తి కలిగి, భక్తి రగిలి, భక్తి రసావేశ భరితులై, తంబుర చేతబూని, తిరుమల దారి పట్టా డు. సనక సనందాదులే భక్తులై తోడురాగా తిరుపతి చేరారు. సకలాభరణ శోభితుడు, భూషితుడు అయిన శ్రీ మూర్తిని దర్శించుకున్నారు. తిరుమలలో "ఘన విష్ణువు" అనే మునితో శంఖ చక్రాదికములతో, పంచ సంస్కారాలను నిర్వహింప చేసుకున్నారు. వైష్ణవ తత్వాలను, ఆళ్వారుల దివ్య ప్రబంధాలను, అధ్యయనం చేస్తూ, వెంకన్నను కీర్తిస్తూ, తిరుమలలోనే జీవితం గడిపారు. గురువు ఆనతిపై, తాళ్ళపాక వెళ్లి తిమ్మక్క, అక్కమ్మలను వివాహం చేసుకున్నా, వారితో తిరిగి తిరుమల దర్శనం చేసుకున్నారు. 95 ఏళ్ళ పూర్ణ వయస్కుడై, అన్నమయ్య దుందుభి నామ సంవత్సర ఫాల్గుణ బహుళ ద్వాదశి 1503 ఫిబ్రవరి 23న పరమపదించారు. అన్నమయ్య సంకీర్తనా సేవ, సంగీత సాహిత్య భక్తి పరిపుష్టం. తెలుగు లోనే రాసినా పాడినా ఆయన సాహిత్యం సంస్కృత పద భూయిష్టం. అన్నమయ్య యోగ వైరాగ్య శృంగారం సరణి మొత్తం 32 వేల సంకీర్తనలు రచించారని అనుకొంటున్నా, ఆయన వారసులు రాగి రేకులపై వ్రాయించి, తిరుమలలో సంకీర్తనా భాండాగారం నందు పొందు పరిచినవి, ప్రస్తుతం 12 వేలు మాత్రమే. మంజరి ద్విపదలో "శృంగార మంజరి" అనే కావ్యాన్ని రచించారు. ఆయన రచనలని చెప్పబడే 12 శతకాలలో "వెంకటేశ్వర శతకము" మాత్రమే లభిస్తున్నది. "అదివో అల్లదివో, క్షీరాబ్ధి కన్యకకు, జో అచ్యుతానంద, ఉదయాద్రి తెలిపాయే, కొండలలో నెలకొన్న, మూసిన ముత్యాల, నిగమ నిగమాంత, లాంటి అన్నమయ్య కీర్తనలు, తెలుగు సంగీతాభిమానులకు, నిత్యం వీనులకు విందు చేస్తూనే ఉన్నాయి. "సంకీర్తనాచార్యుడు", "పదకవితా పితామహుడు", "పంచమాగమ సార్వభౌముడు", "ద్రావిడ ఆగమ సార్వభౌముడు"అని బిరుదాంకితుడు అయిన, అన్నమయ్య వాసిలో, రాశిలో, రచనలు ఆంధ్ర వ్మాయంలో సరిరానివి అనడంలో అతిశయోక్తి లేదు.

# సవాల్ మేము సై..
# చర్చకు మీరు నై..



**రాజన్న సిరిసిల్ల జిల్లా, ఫిబ్రవరి-22 (ప్రజాబలం ప్రతినిధి)** సవాల్ ను స్వీకరించి అంబేద్కర్ చౌక్ వద్ద బహిరంగ చర్చకు వచ్చినా.సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ ఐక్యవేదిక కన్వీనర్ రాలేదు. శనివారం రాజన్న సిరిసిల్ల జిల్లా అంబేద్కర్ చౌరస్తా వద్ద సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ ఐక్యవేదిక కన్వీనర్ సవాల్ కు సై అంటూ బతుకమ్మ బకాయిలపై అసలు వాస్తవాలను బహిరంగ చర్చలో చర్చిద్దామని జిందం చక్రపాణి నిన్నటి రోజు వెల్లడించి, శనివారం ఉదయం 10:30 గంటలకు వచ్చి కూర్చున్నారు. ఐక్యవేదిక కన్వీనర్ తనపై వ్యక్తిగతంగా చేసిన ఆరోపణలు, బతుకమ్మ బకాయిలపై చర్చకు సిద్ధమంటూ ఒక గంట పాటు కూర్చున్నారు. అయితే ఐక్యవేదిక సంబంధించిన వారు ఎవరూ రాకపోవడంతో అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేసి విలేకరులతో మాట్లాడారు.సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ లో అన్ని రంగాల కు సంబంధించి కన్వీనర్ గా ఉండాల్సిన వ్యక్తి ఒక పార్టీకి వత్తాసు పలుకుతూ తనపై వ్యక్తిగత ఆరోపణలు చేశారని అలాగే బహిరంగ చర్చకు సిద్ధమా అని ఇచ్చిన సవాల్ ను స్వీకరించి తాను వచ్చానని పేర్కొన్నారు. ఏడాదికాలంగా వస్త్రోత్పత్తి ఆర్డర్లు రాకపోవడంతో పాత బకాయలు పరిశ్రమ గాడిన పడుతుంది అన్న ఉద్దేశంతో మాట్లాడితే తన వ్యక్తిగత ఖాతాను బయటపెట్టి తనను ఇబ్బంది చేశారని పేర్కొన్నారు అయినా తాము వ్యక్తిగతంగా పోవడం లేదని అన్నారు. వ్యక్తిగతా లకు పోతే పరిశ్రమకు నష్టం జరుగుతుందన్నారు. ఇకముందు మాట్లాడేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని, వస్త్ర పరిశ్రమను వస్త్ర పరిశ్రమ లాగానే ఉంచాలన సూచించారు. అధికారం ఉంది కదా అని వత్తాసు పలికితే సిరిసిల్ల ప్రజలు సహించరన్నారు. గత చరిత్ర గుర్తు చేసుకోవాలన్నారు. వాస్తవానికి మొత్తం 270 కోట్లు మాత్రమే బకాయిలు పెండింగ్ లో ఉండగా, అనేక మార్లు అడగగా ఇప్పటివరకు సగం మాత్రమే చెల్లించారని వివరించారు. ఈ కార్యక్రమంలో రాపెల్లి లక్ష్మీనారాయణ,అడగట్ల మురళి,వెంగల శ్రీనివాస్,అన్నారం శ్రీనివాస్,దార్ల సందీప్,గెంట్యాల శ్రీనివాస్,గడ్డం భాస్కర్,వీరబత్తిని కమలాకర్,పోరండ్ల రమేష్,పోరండ్ల సదానందం,గోలికే శ్రీను,దూస రాజేశం,వేముల గంగాధర్,తాటి వెంకన్న,బూర బాబి,సబ్బని హరీష్,కొండ శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# లగడపాటి దారిలో కేశినేని నాని,
# కాకపోతే చిన్న ట్విస్ట్



విజయవాడ, ఫిబ్రవరి 22 బెజవాడలో రాజకీయ నేతలు ఓడిపోతే రాజకీయాలకు దూరమైనట్టేనా? కాంగ్రెస్ మాజీ ఎంపీ లగడపాటి దారిలోనే కేశినేని నాని నడుస్తున్నారా? కేశినేని నాని కామెంట్స్ వెనుక అసలేం జరుగుతోంది? నాని చూపంతా కమలంపై పడిందా? పదవి లేకపోయినా.. ప్రజలకు అందుబాటులో ఉంటానని ఎందుకన్నారు? ఇదే చర్చ ఏపీ రాజకీయాల్లో సాగుతోంది.విజయవాడ మాజీ ఎంపీ కేశినేని నాని తిరిగి రాజకీయాల్లో యాక్టివ్ అవుతున్నట్లు కనిపిస్తోంది. విజయవాడ పార్లమెంట్ సెగ్మెంట్లో తిరువూరు, నందిగామ, మైలవరం ప్రాంతాల్లో నిత్యం ప్రజలకు అందుబాటులో ఉన్నట్లు తెలుస్తోంది. వచ్చే ఎన్నికల కోసం ఇప్పటి నుంచే గ్రౌండ్ ప్రిపేర్ చేసుకున్నట్లు ఓ టాక్ నడుస్తోంది. తాను బరిలోకి దిగుతానని సన్నిహితుల వద్ద ఆయన చెప్పినట్టు ఓ ఫీలర్ బెడవాడ పొలిటికల్ సర్కిల్స్ లో హంగామా చేస్తోంది. ఆయన ఏ పార్టీ వైపు వెళ్తారు అనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.చిరంజీవి పెట్టిన ప్రజారాజ్యం పార్టీతో రాజకీయాల్లోకి వచ్చారు కేశినేని నాని. కొద్దిరోజుల తర్వాత ఆ పార్టీకి గుడ్ బై చెప్పేశారు. కొత్త పార్టీ కంటే పాత పార్టీలే బెటరని భావించారు. ఆ తర్వాత టీడీపీలోకి ఎంట్రీ ఇచ్చారు. 2014, 19 ఎన్నికల్లో టీడీపీ నుంచి ఎంపీగా గెలిచారు. తన జిల్లాకు చెయాల్సిన పనులు చేపట్టారు. కాకపోతే రెండుసార్లు ఎంపీగా గెలవడంతో తనకు తిరుగులేదని భావించారు. ఆ తర్వాత పార్టీకి వ్యతిరేకంగా గళం వినిపించారు. గత ఎన్నికల ముందు వైసీపీ తీర్థం పుచ్చుకున్న ఆయన, తన తమ్ముడు శివనాథ్ చేతిలో ఓటమి పాలయ్యారు. ఆనాటి నుంచి రాజకీయాలకు దూరంగా ఉంటున్నారు.లేటెస్ట్గా నందిగామలో జరిగిన ఓ కార్యక్రమంలో మాజీ ఎంపీ కేశినేని నాని పాల్గొన్నారు. తాను రాజకీయాల నుంచి తప్పుకున్నానని, కాకపోతే ప్రజా సేవ మాత్రం వీడలేదన్నది ఆయన మాట. పదవిలో లేకపోయినా ప్రజలకు నిత్యం అందుబాటులోనే ఉంటానని తన మనసులోని మాట బయపెట్టారు. గడిచిన పదేళ్లు ఎవరి దగ్గర కప్పు టీ కూడా తాగకుండా పని చేశానని తన గురించి కాసింత మంచి మాటలు చెప్పుకొచ్చారు.ప్రస్తుతం కేశినేని నాని చూపు బీజేపీపై పడింది. ఎంపీగా ఉన్న పదేళ్ల కాలంలో బీజేపీ నేతలతో ఆయనకు మంచి సంబంధాలు ఉన్నాయి. ఈ సంబంధాలను ఉపయోగించుకుని కాషాయం పార్టీలో చేరాలని భావిస్తున్నట్లు నాని అనుచరుల మాట. మరోవైపు ఏపీ బీజేపీ అధ్యక్షురాలు పురందేశ్వరితో ఆయన ఇప్పటికే మంతనాలు చేసినట్టు తెలుస్తోంది. ఈ విషయమై పార్టీ హైకమాండ్ తో ఆయన చర్చలు జరుపుతున్నట్లు తెలుస్తోంది.కూతురు శ్వేతకు రాజకీయ భవిష్యత్తు ఇవ్వడం కోసం ఆయన బీజేపీని ఎంచుకున్నట్లు వార్తలు లేకపోలేదు. కేశినేని నాని చేరికను టీడీపీ అంగీకరిస్తుందా? అనేది ఇక్కడ ఆసక్తికరమైన విషయం. ఒకవేళ కేశినేని నాని బీజేపీ తీర్థం పుచ్చుకుంటే విజయవాడ రాజకీయాలు మరింత ఆసక్తికరంగా మారే అవకాశాలున్నాయి.ఒక్కసారి విజయవాడ ఎంపీ నియోజకవర్గం విషయానికొస్తే.. విజయవాడలో కంటిన్యూగా రెండుసార్లు ఎంపీగా గెలిచినవారు ఆ తర్వాత రాజకీయాలకు దూరమైన సందర్భాలు ఉన్నాయి. గతంలో ఉపేంద్ర రెండుసార్లు (1996, 1998) కాంగ్రెస్ ఎంపీగా గెలిచారు. ఆ తర్వాత రాజకీయాలకు దూరమయ్యారు. మాజీ ఎంపీ లగడపాటి రాజగోపాల్ కూడా అంతే. 2004, 2009 ఎన్నికల్లో ఎంపీగా గెలిచారు. ఆ తర్వాత ఆయన గుడ్ బై చెప్పేశారు. ఇప్పుడు మాజీ ఎంపీ కేశినేని నాని వంతైంది. ఆయన కూడా 2014, 2019 ఎన్నికల్లో ఎంపీగా గెలిచి పార్లమెంటులో అడుగుపెట్టారు. ఈ క్రమంలో కేశినేని కూడా రాజకీయాలకు దూరమయ్యారు.

# తిరుపతి మేయర్ పై అవిశ్వాసం

తిరుపతి, ఫిబ్రవరి 22 కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అన్ని మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో మార్పులు జరుగుతున్నాయి. తిరుపతిలో సైతం మార్పులు చోటు చేసుకుంటున్నాయి. త్వరలో మేయర్‌పై అవిశ్వాసానికి సిద్ధమవుతున్నట్లు కార్పొరేటర్లు చర్చించుకుంటున్నారు. తిరుపతి ఆధ్యాత్మిక నగరంలో 3 లక్షలపైగా ఓటర్లు ఉన్నారు. ఇక్కడ 50 డివిజన్లు ఉన్నాయి. 2020లో కొవిడ్ ప్రారంభ సమయంలో కార్పొరేషన్ ఎన్నికలు జరగ్గా అప్పట్లో అధికారంలో ఉన్న వైసీపీ ధన, ఆర్థిక, అంగ బలంతో 50 డివిజన్లలో 25శాతం మాత్రమే ఎన్నికలు జరిగేలా చేసింది. అప్పట్లో కనీసం నామినేషన్ దాఖలు చేసేందుకు వచ్చిన వారి డాక్యుమెంట్లు సైతం లాకెళ్లిన ఘటనలు చూశాం. ఆ సన్నివేశాలను పోలీసులు చూస్తు ఉన్నారు తప్ప ఏమి చేయలేని పరిస్థితి. నామినేషన్లు దాఖలు చేసిన వారివి సైతం పత్రాలు చింపేసి అధికారులను అడ్డం పెట్టుకుని మరీ ఏకగ్రీవాలు చేశారు. ఆ సమయంలో కొవిడ్ కారణంగా లాక్ డౌన్ రావడంతో ఆ ఎన్నికలు వాయిదా పడ్డాయి. కొవిడ్ పరిస్థితుల తరువాత జరిగిన ఎన్నికల్లో వైసీపీ కార్పొరేటర్లు 50గాను 48 సొంత చేసుకున్నారు. 1 మాత్రమే టీడీపీ కైవసం చేసుకోగ.. 1 డివిజన్ కార్పొరేటర్ కోర్టును ఆశ్రయించగా ఎన్నికలు లేకుండా పోయింది.50 మంది కార్పొరేటర్లు మేయర్‌గా బీసీ (యాదవ) వర్గానికి చెందిన డాక్టర్ శిరీష ఎన్నికయ్యారు. డిప్యూటీ మేయర్‌గా కాపు సామాజిక వర్గానికి చెందిన ముద్ర నారాయణను నిలబెట్టారు. అప్పటి వైసీపీ ప్రభుత్వం రెండో డిప్యూటీ మేయర్ కోసం జీవో విడుదల చేయగా రెండో డిప్యూటీ మేయర్‌గా అప్పటి తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి కుమారుడు భూమన అభినయ్ రెడ్డిని ఎన్నుకున్నారు. గడిచిన నాలుగేళ్ల కాలంలో వైసీపీ తరఫున కార్పొరేటర్లు నోరు సైతం మెదపకుండా వారికి కావాల్సింది చేసుకుంటూ కౌన్సిల్ సమావేశం మీడియా సైతం అనుమతి లేకుండా పాలన సాగించారు. 2024లో సార్వత్రిక ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం తరఫున తిరుపతిలో జనసేన ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు 60వేల పైగా మెజారిటీతో గెలుపొందారు. వైసీపీ నుంచి టీడీపీలో చేరిన 4 కార్పొరేటర్లు ఈ విజయంలో కీలక పాత్ర పోషించారు. ఎన్నికల తరువాత కొంత మంది కార్పొరేటర్లు సైతం వైసీపీ వీడి కూటమి వైపు మొగ్గు చూపినా తీసుకోవడానికి ఆసక్తి చూపలేదు. అప్పటి వరకు బాగానే ఉన్నా మేయర్ తన పదవితో ఎమ్మెల్యే సహా ఎవర్నీ మాట్లాడనీయకుండా చేశారు. కూటమి ప్రభుత్వానికి మద్దతు ఇచ్చే కార్పొరేటర్లను టార్గెట్ చేసినట్టు చెప్పుకుంటున్నారు. ఎన్నికల్లో ఓటమి కారణంగా రెండో డిప్యూటీ మేయర్ అభినయ్ రెడ్డి రాజీనామా చేశారు. డిప్యూటీ మేయర్ పోస్టు ఖాళీ కావడంతో ఇటీవల డిప్యూటీ మేయర్ పోస్టుకు ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ ఎన్నికల్లో నాటకీయ పరిణామాలు జరిగాయి. ఈ డ్రామా మధ్యే 35వ డివిజన్ కార్పొరేటర్ ఆర్సీ ముని కృష్ణ డిప్యూటీ మేయర్ ఎన్నికయ్యారు. డిప్యూటీ మేయర్ ఎన్నిక తరువాత తొలి తిరుపతి కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈ క్రమంలో డిప్యూటీ మేయర్‌గా ఆర్సీ ముని కృష్ణ ప్రమాణ స్వీకారం జరిగింది. ఆ తరువాత బడ్జెట్ సమావేశం నిర్వహించారు. అనంతరం అజెండా అంశాలు చర్చకు వచ్చాయి. తన ముందే డిప్యూటీ మేయర్ ఎన్నిక సందర్భంగా అధికారులు దౌర్జన్యానికి దిగారని వారిపై చర్యలు తీసుకోవాలని మేయర్ డాక్టర్ శిరీష డిమాండ్ చేశారు. దీనిపై రియాక్ట్ అయిన కమిషనర్ మౌర్య క్షమాపణ చెప్పి ఏమి జరిగిందో విచారణ చేస్తామని చెప్పారు. అయితే దానికి సంతృప్తి చెందని మేయర్ కౌన్సిల్ నుంచి బాయ్ కాట్ చేశారు. దీంతో ఏమి చేయాలో తెలియక... కోరం నిర్ణయం మేరకు జిల్లా ఉన్నతాధికారులు ఆదేశాలు మేరకు డిప్యూటీ మేయర్ గా ఉన్న ముద్ర నారాయణను మేయర్ గా పెట్టి కౌన్సిల్ పూర్తి చేశారు.తిరుపతి మేయర్ ఉన్న అక్రమంగా భవనాలకు ఎలా అనుమతి ఇచ్చారు. ఇంత కాలం ఏమి చేశారు. అధికారుల పై చర్యలు గతంలో ఎందుకు తీసుకోలేదని కార్పొరేటర్లు చర్చకు దిగారు. మేయర్ హోదాలో సభ నుంచి బాయ్ కాట్ చేయడం ఏంటని ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలంటే అవిశ్వాసం పెట్టి ఆమెను పదవి నుంచి తొలగించాలని పావులు కదుపుతున్నారు. బీసీ (యాదవ్) సామాజికవర్గానికి చెందిన అన్నా అనిత, అన్నిత సంధ్య మేయర్ పదవి కోసం ఎదురుచూస్తుండగా ఇదే అదునుగా భావించి మరింత వేగంగా కార్పొరేటర్లతో చర్చలు జరుపుతున్నారు. మార్చి నెలలో జరిగే కౌన్సిల్ సమావేశంలో మేయర్‌పై అవిశ్వాసానికి సిద్ధమవుతున్నారు. మిగిలిన 8 నెలల కాలంలో మేయర్ పదవి సొంతం చేసుకోవడం వల్ల ఏమి లాభం ఉంటుందనేది కూడా చర్చకు వచ్చినట్లు సమాచారం. ఏమి జరుగుతుందో మార్చి వరకు వేచి చూడాల్సిందే.

# సైలెంట్ గా జిల్లా టూర్లలో జగన్



గుంటూరు, ఫిబ్రవరి 22 కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఎనిమిది నెలలు దాటిపోయింది కానీ ప్రతిపక్ష నేతగా జగన్ తన మార్క్ చూపించడంలో విఫలమయ్యారు. ప్రధాన ప్రతిపక్ష హోదా ఆయనకు లేనప్పటికీ ఏపీలో ఉన్న ఏకైక ప్రతిపక్ష నేత మాత్రం ఆయనే. దానికి తగ్గట్లుగా పోరుబాట ఎంచుకుంటారని.. అనుకున్నారు కానీ ఆయన నింపాదిగా ఉన్నారు. ప్రభుత్వంపై వ్యతిరేకత పెరిగే వరకూ వేచి చూడాలని అనుకున్నారు. అందుకే కార్యకర్తలను పరామర్శించేందుకు ఆయన జిల్లాల టూర్ పెట్టుకున్నారు. కానీ దాని గురించి ఇప్పుడు మాట్లాడటం లేదు. కానీ ప్రజా సమస్యలపై మాత్రం మెల్లగా పర్యటనలు ప్రారంభించాలని డిసైడయ్యారు. జగన్ రెండు రోజుల కిందట బెంగళూరు నుంచి వచ్చారు. రాగానే విజయవాడలో వంశీ ని జైలులో పరామర్శించారు. అక్కడ ఓ పాప ఆయన కోసం ఏడవడం.. ఆ పాపతో సెల్ఫీ దిగడం వంటి కార్యక్రమాలతో జగన్ మళ్లీ తన రాజకీయం ప్రారంభించారని వైసీపీ నేతలు అర్థం చేసుకుననారు. వెంటనే గుంటూరులో మిర్చి రైతుల పరామర్శకు అని వెళ్లారు. ఎన్నికల కోడ్ ఉన్నా సరే లెక్క చేయలేదు. అనుమతి లేని పర్యటనకు పోలీసులు కూడాపెద్దగా బందోబస్తు ఏర్పాటు చేయలేదు. అక్కడ ఆవేశంగా చంద్రబాబుపై విమర్శలు చేశారు. మిర్చి కోరు కారణంగా ఇబ్బంది పడినప్పటికీ కొంత మంది రైతులతో మాట్లాడి వెళ్లారు. అక్కడ కూడా జగన్ మార్క్ కనిపించింది. జగన ఇటీవలి కాలంలో ఎక్కువగా బెంగళూరులోనే ఉంటున్నారు. వారానికి మూడు లేదా నాలుగు రోజులు తాడేపల్లిలో ఉంటున్నారు. దానికి సంబంధించి ఆయన కారణాలు ఆయనకు ఉండవచ్చు కానీ ఏపీకి వచ్చిన రోజుల్లో తాడేపల్లిలో పార్టీ కార్యకర్తల సమావేశాలు నిర్వహించేవారు. అయితే ఇక నుంచి ఓ జిల్లా పర్యటనకు వెళ్లాలని అనుకుంటున్నట్లుగా తెలుస్తోంది. ప్రజాసమస్యలను తీసుకుని ఆ సమస్య పరిశీలనకు జగన్ ప్రజల్లోకి వెళ్లాలని అనుకుంటున్నారని వైసీపీ వర్గాలు చెబుతున్నాయి. తన ప్లాన ను బయట పెట్టలేదు కానీ అన్ ప్లాన్డ్ గానే ఆయన ప్రజల్లోకి వెళ్తే మంచి స్పందన వస్తుందని కొత్తగా వ్యూహకర్తలు ప్లాన్ రెడీ చేసుకుంటున్నట్లుగా తెలుస్తోంది.అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కాబోతున్నాయి. అసెంబ్లీకి హాజర్యయేందుకు సిద్ధంగా లేరు. ప్రతిపక్ష నేత హోదా ఇచ్చి చంద్రబాబుతో సమానంగా మాట్లాడే అవకాశం ఇస్తేనే వస్తానని ఆయనంటున్నారు కాబట్టి హాజరయ్యే అవకాశం లేదు. అయితే అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్నప్పుడు ఆయన సైలెంట్ గా ఉండే అవకాశం లేదు. ఏదో ఓ రాజకీయ కార్యక్రమం పెట్టుకుంటారు. గతంలో ఆయన మాక్ అసెంబ్లీ నిర్వహించాలని అనుకున్నారు. కానీ నిర్వహించలేదు. ఈ సారి జనాల్లోకి వెళ్లాలని అనుకుంటున్నట్లుగా తెలుస్తోంది. అసెంబ్లీకి ఎందుకు వెళ్లలేదో తన వాదన వినిపిస్తూ.. అక్కడి నుంచి ప్రజాసమస్యలపై ప్రశ్నిస్తానని ఆయన వ్యూహాన్ని ఖరారు చేసుకునే అవకాశం ఉంది.

# ఒక్క రోజే ప్లీనరీ

కాకినాడ ఫిబ్రవరి 22 జాతీయ పార్టీ అయినా ప్రాంతీయ పార్టీ అయినా ప్లీనరీ అంటే ఆ పార్టీ కార్యకర్తలకు అభిమాన శ్రేణులకి పండగనే చెప్పాలి. సాధారణంగా పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్లీనరీలు ఏర్పాటు చేస్తుంటారు పార్టీల అధినేతలు. పార్టీ శ్రేణులకు భవిష్యత్తు దిశా నిర్దేశం చేయడానికి ప్లీనరీలను ఏర్పాటు చేస్తాయి రాజకీయ పార్టీలు. పవన్ కల్యాణ్ లాంటి విపరీతమైన జనాకర్షణ ఉన్న నాయకుడు తన పార్టీకి ప్లీనరీ ఏర్పాటు చేస్తే ఆయన అభిమానులకు కార్యకర్తలకు ఎంతటి ఉత్సాహం ఉంటుందో చెప్పనక్కర్లేదు. ఇప్పుడు జనసేన నేతలు, ఆయన అభిమానులు దాని కోసమే ఎదురు చూస్తున్నారు. పార్టీ స్థాపించిన పదేళ్లకు అధికారంలోకి వచ్చాం ప్లీనరీ ధూంధాంగా చేస్తారని రెండు రాష్ట్రాల్లోని జనసైనికులు ఎంతగానో ఎదురు చూస్తూ ఉన్నారు. ఇదిగో అదిగో అంటూ చాలా కాలం నుంచి వారిని ఊరిస్తూ వచ్చిన పార్టీ చివరకు విషయాన్ని చాలా కూల్‌గా చెప్పేసింది. ఈసారి పవన్ కల్యాణ్ సొంత నియోజకవర్గంలో గ్రాండ్‌గా సెలబ్రేట్ చేయబోతున్నారని పేర్కొంది. అయితే అందులో కూడా భారీ ట్విస్ట్ ఇచ్చింది జనసేన అధినాయకత్వం. కొద్ది కాలంగా ప్రచారంలో ఉన్నట్టు మూడు రోజులు కాకుండా కేవలం ఒక్కరోజుకే ప్లీనరీని పరిమితం చేసింది. నిన్న మొన్నటి వరకు పిఠాపురంలో ఈ ప్లీనరీ మూడు రోజులు పాటు జరుగుతుంది జోరుగా ప్రచారం జరిగింది. దీనిపై జనసేన హైకమాండ్ నీళ్లు చల్లి ఒక్క రోజుకే పరిమితం కావడంతో జన సైనికుల్లో నిరాశ కనిపిస్తోంది.అధికారంలోకి వచ్చిన తర్వాత తొలిసారి జరుగుతున్న పార్టీ ప్లీనరీ అందులోనూ అధినాయకుడు పవన్ కల్యాణ్ రికార్డు మెజారిటీతో గెలిచిన పిఠాపురంలో తొలి ప్లీనరీ. జన సైనికులు ఆనందంతో ఉప్పొంగిపోవడానికి ఈ ప్రకటన చాలు. మొదట్లో దానికి అనుగుణంగానే మూడు రోజులపాటు అంటే మార్చి 12 నుంచి 14 వరకు ప్లీనరీ జరుగుతుందని భావించారు. అందుకు తగ్గట్టుగానే పార్టీ ప్రతినిధులతో సమావేశం, శ్రేణులకు దిశా నిర్దేశం జరిగిపోయింది. జన సైనికులను ప్రజలను ఉద్దేశించి బహిరంగ సభ అందులో పవన్ ప్రసంగం ఇలా పక్కా ప్లాన్‌తో మూడు రోజుల పాటు ప్లీనరీ సంబరం జరుగుతుందని అంతా భావించారు. ఈవిషయాన్ని జనసేన ముఖ్య నేతలు నాదెండ్ల మనోహర్ సహా ఇతర కీలక నేతలు జనవరిలోనే ప్రకటించారు. కాని సడన్‌గా ప్లీనరీ ఒక్కరోజే జరుగుతుందని జనసేన నుంచి ప్రకటన వెలువడింది. పార్టీ ఆవిర్భవించిన మార్చి 14 బహిరంగ సభ ఉంటుందని ప్రస్తుతానికి స్పష్టత వచ్చింది. పార్టీ ప్రతినిధుల సమావేశం అదే రోజు ఉదయం పూట జరుగుతుందా లేక అది రద్దు అవుతుందా అని దానిపై ప్రస్తుతానికి స్పష్టత రాలేదు.ఇటీవల పవన్ కల్యాణ్ అస్వస్థతకు లోనైనట్లు జనసేన వర్గాలు చెబుతున్నాయి. ఇటీవల జరిగిన క్యాబినెట్ మీటింగ్‌కి ఆయన అటెండ్ కాలేదు. అలాగే "జనంలోకి జనసేన" కార్యక్రమంలోనూ ఆయన పాల్గొన లేదు. ప్రస్తుతానికి ఆయన ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో బిజీగా ఉంటున్నారు. ఎక్కువగా స్ట్రెస్ తీసుకోవడం లేదని సమాచారం. ఒకవేళ ఇదే కారణమా లేక మరేదైనా ఆలోచనో తెలియదు. కానీ మూడు రోజులు జరుగుతుందని చెప్పిన ప్లీనరీ ఒక్క రోజుకే పరిమితం కావడం మాత్రం తమ అధినాయకుడు మూడు రోజులు పాటు తమతోనే ఉంటాడు అని భావించిన జన సైనికులకు కాస్త నిరాశ కలిగించే అంశమే.

# అర్ధరూపాయికి టమోటా



కర్నూలు, ఫిబ్రవరి 22, టమాటా ధరలు రోజురోజుకూ పతనం అవుతున్నాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా కిలో రెండు రూపాయలకు కూడా మార్కెట్ లో రైతుల వద్ద నుంచి కొనుగోలు చేయడం లేదు. మొన్నటి వరకూ కిలో నలభై నుంచి యాభై వరకూ బయట మార్కెట్ లో పలికిన టమాటా ధర నేడు పది రూపాయలకు పడిపోయింది. టమాటా తినే వినియోగదారులకు ఇది లాభదాయకమే అయినప్పటికీ, దానిని పండించే రైతులు మాత్రం తీవ్రంగా నష్టపోతున్నారు. పత్తికొండ, మదనపల్లి మార్కెట్ లో కిలో టమాటా ధర అర్ధ రూపాయికి కూడా కొనేవారు లేరు. దీంతో టమాటా పండించిన రైతులు కనీసం తాము పండించిన దానికి పెట్టుబడి రాకపోవడంతో మార్కెట్ బయట పారేసి వెళు తున్నారు. మరికొందరు రైతులు మాత్రం పొలాల్లోనే పశువుల మేతగా టమాటాను వదిలేస్తున్నారు. టమాటా కోయడానికి రైతులు కూలీలకు చెల్లించాల్సిన మొత్తం కూడా రాదని తెలియడంతో దానిని కోయడం అనవసరమని పొలాల్లోనే వదిలేస్తున్నారు. పశువులకు మేతగా తీసుకెళ్లవచ్చని కొన్ని చోట్ల పశువుల కాపర్లకు రైతులు చెబుతున్నారు. దీంతో టమాటా ధరలు ఇప్పట్లో పెరిగే అవకాశం లేదని తెలిసి రైతులు ఆందోళన చెందుతున్నారు. సాధారణంగా నవంబరు మాసం నుంచి టమాటా దిగుబడులు ఎక్కువగా వస్తుంటాయి. ఇతర రాష్ట్రాల నుంచి కూడా దిగుమతి అవుతుంటాయి. అందుకే కావాల్సిన దానికన్నా ఎక్కువ టమాటా మార్కెట్ లోకి వస్తుంది. దీని వల్ల ధరలు పడిపోతున్నాయని వ్యాపారులు చెబుతున్నారు. టమాటా ధరల రైతులు ఆందోళన వ్యక్తం చేయడంతో ఏపీ ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టింది. టమాటాకు గిట్టుబాటు ధర కల్పించేందుకు వ్యవసాయశాఖ చర్యలను ప్రారంభించింది. అనంతపురం, కర్నూలు, విజయనగరం జిల్లాల్లో ప్రభుత్వం టమాటా కొనుగోలు కేంద్రాలను ప్రారంభించింది. ఇప్పటివరకు రైతుల నుంచి కిలో ఎనిమిది రూపాయల చొప్పున వెయ్యి క్వింటాళ్ల టమాటా కొనుగోలు చేసినట్లు ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ శాఖ అధికారులు చెబుతున్నారు. విజయవాడ, విశాఖ, రాజమండ్రి, గుంటూరు రైతుబజార్లలో టమాటా విక్రయాలు చేపట్టారు. నాఫెడ్, ఏపీసీఎఫ్ ద్వారా ఆపరేషనల్ ఖర్చులు భరించేలా ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది. కిలో టమాటాపై పది రూపాయల నుంచి పదిహేను రూపాయల గిట్టుబాటు ధర అందేలా ఏపీ వ్యవసాయశాఖ చర్యలు ప్రారంభించింది. కానీ ఇప్పటికీ రైతులు తమకు గిట్టుబాటు ధర లభించడం లేదని చెబుతున్నారు. తమిళనాడు, తెలంగాణ, మధ్యప్రదేశ్, మహారాష్ట్రలో విక్రయించేలా కేంద్రంతో చర్చలు ప్రారంభించింది.

# రూ.3 లక్షల కోట్లతో.. బడ్జెట్

విజయవాడ , ఫిబ్రవరి 22 ఏపీ అసెంబ్లీ సమావేశాలు ఈనెల 24న ప్రారంభం కానున్నాయి. 28వ తేదీన ప్రభుత్వం పూర్తిస్థాయి బడ్జెట్‌ను ప్రవేశపెట్టనుంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రవేశపెడుతున్న తొలి పూర్తిస్థాయి బడ్జెట్ ఇదే. ఏపీ అభివృద్ధిలో ఈ బడ్జెట్ కీలక పాత్ర పోషిస్తుందని నేతలు చెబుతున్నారురాష్ట్ర ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్.. 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు. ఈ నెల 28న చట్ట సభలకు బడ్జెట్‌ను సమర్పించనున్నారు. పయ్యావుల కేశవ్ శాసనసభలో బడ్జెట్ ప్రవేశపడతారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ప్రవేశపెట్టే తొలి పూర్తిస్థాయి బడ్జెట్ ఇదే కావడంతో.. ప్రజల్లో ఆసక్తి నెలకొంది. ఉభయ సభల సమావేశం ప్రారంభం సందర్భంగా గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రసంగిస్తారు. ఈనెల 25న గవర్నర్ ప్రసంగంపై చర్చ ఉండనుంది.ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు, మేనిఫెస్టోలో చెప్పిన పథకాల అమలు కోసం ఈ బడ్జెట్‌లో నిధులు కేటాయించనున్నట్టు తెలుస్తోంది. ఇందుకోసం వనరుల సమీకరణపై ఆర్థిక శాఖ అధికారులు కసరత్తు చేస్తున్నారు. బడ్జెట్ రూపకల్పనపై ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక దృష్టిపెట్టారు. ఇప్పటికే ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, అధికారులతో రెండు మూడుసార్లు సమావేశమయ్యారు.చంద్రబాబుతో సమావేశం తర్వాత.. ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్.. అన్ని శాఖల మంత్రులు, కార్యదర్శులతో సమావేశాలు నిర్వహించారు. ఆయా శాఖల ప్రతిపాదనలపై చర్చించారు. ఈ సందర్భంగా మంత్రులు, ఆయా శాఖల కార్యదర్శులు ఆర్థిక శాఖకు ప్రతిపాదనలు సమర్పించారు. ముఖ్యంగా జలవనరుల శాఖ, సాంఘిక సంక్షేమ శాఖ, విద్య, వైద్య శాఖలకు భారీగా నిధులు కేటాయించే అవకాశం ఉందని తెలుస్తోంది.ఇటు కేంద్ర ప్రాయోజిత పథకాలను ఎక్కువగా వినియోగించుకునేందుకు అధికారులు ప్రణాళిక రూపొందిస్తున్నారు. అటు కేంద్రం నుంచి వీలైనంత ఎక్కువ నిధులు రాబట్టేలా ప్లాన్ చేస్తున్నారు. రాష్ట్ర ప్రస్తుత ఆర్థిక పరిస్థితిని వివరిస్తూ.. నిధులు సమీకరించుకోవాలి ఏపీ ప్రభుత్వం భావిస్తోంది. ముఖ్యంగా విద్య, వైద్య శాఖ ద్వారా కేంద్రం నుంచి ఎక్కువ నిధులు పొందవచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు.సూపర్‌సిక్స్ హామీల్లో భాగంగా తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకాలను.. కొత్త ఆర్థిక సంవత్సరంలో ప్రారంభించేందుకు ప్లాన్ చేస్తున్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక నూతన ఇసుక విధానాన్ని అమలు చేసింది. దీంతో ఆదాయం తగ్గింది. పోలవరం, అమరావతి వంటి కీలక ప్రాజెక్టులకు కేంద్రం సాయం చేస్తోంది. ఇది కొంతమేర ఊరటనిస్తోంది. అయితే.. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దృష్ట్యా ప్రత్యేక సాయం చేయాలని సీఎం చంద్రబాబు కేంద్రాన్ని కోరుతున్నారు.గత ప్రభుత్వం భవిష్యత్తు ఆదాయాలను కూడా తాకట్టు పెట్టిందని.. ఆర్థిక వ్యవస్థ గాడి తప్పిందని కూటమి నేతలు విమర్శిస్తున్నారు. ప్రస్తుతం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తున్నామని చెబుతున్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి రూ.2.94 లక్షల కోట్లతో నవంబర్‌లో బడ్జెట్ ప్రవేశపెట్టారు. ఇప్పుడు రూ.3 లక్షల కోట్లు దాటే అవకాశం ఉందని తెలుస్తోంది. సరే.. ఇవన్నీ పక్కనపెడితే బడ్జెట్ పై ఇప్పటికే అధికారులు కసరత్తులు చేశారు. ప్రాధాన్యత రంగాలకు కేటాయింపులపై చర్చించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూడా అధికారులతో సమావేశమై ఏ ఏ శాఖలకు నిధులు కేటాయింపులు జరపాలో అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈసారి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2024 - 25 సంవత్సరానికి 2.95 లక్షల కోట్లతో బడ్జెట్ అంచనాలను రూపొందించి గత శాసనసభలో ప్రవేశపెట్టింది. ఇందులో రెవెన్యూ వ్యయంగా 2,35,916 కోట్లు, మూలధన వ్యయంగా 32,712 కోట్ల రూపాయలుగా చూపించింది. ప్రభుత్వం మారింది. ఇప్పుడు ఈ ప్రభుత్వం మూడు లక్షల కోట్లకు పైగానే బడ్జెట్ ను శాసనసభలో ప్రవేశపెట్టే అవకాశముంది... అయితే గత ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలకు నిధుల కేటాయింపుపైనే ఇప్పుడు సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. వరసగా మూడు నెలలకు మూడు హామీలను నెరవేర్చేందుకు ప్రభుత్వం సిద్ధమయింది. మార్చి నెలలో మహిళలకు బస్సు ప్రయాణం, ఏప్రిల్ నెలలో రైతులకు అన్నదాత సుఖీభవ, మే నెలలో తల్లికి వందనం కార్యక్రమాలను అమలు చేయాలని ఇప్పటికే చంద్రబాబు నిర్ణయించారు. ఈ మూడు పథకాలకు సంబంధించి దాదాపు పదిహేను నుంచి ఇరవై వేల కోట్ల నిధులు అవసరమవుతాయని అంచనా వేస్తున్నారు. అయితే ఈ పథకాలకు సంబంధించి ఇంత వరకూ విధివిధానాలను ఖరారు చేయకపోవడంతో పాటు నిధులు ఎంత కేటాయిస్తారన్న దానిపై కూడా చర్చ జరుగుతుంది. మరొక వైపు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు డ్రీమ్ ప్రాజెక్ట్స్ అమరావతి, పోలవరం ప్రాజెక్టులకు కూడా నిధులు కేటాయించాలి. కేవలం పోలవరానికి మాత్రమే కాకుండా బనకచర్లకు కూడా నిధులు కేటాయించాల్సి ఉంటుంది. బనకచర్ల ను చంద్రబాబు గేమ్ ఛేంజర్ గా అభివర్ణిస్తుండటంతో దానికి నిధులు కేటాయించే అవకాశాలున్నాయని చెబుతున్నారు. మరొక వైపు సంక్షేమ పథకాలకు కూడా పెద్దయెత్తున నిధులు కేటాయించాల్సి ఉంటుంది. బడ్జెట్ లో కేటాయింపులను బట్టే అవి అమలవుతాయా? లేదా? అన్న దానిపై స్పష్టత వచ్చే అవకాశముంది. అందుకే మార్చి 3వ తేదీన ప్రవేశ పెట్టే బడ్జెట్ కోసం రాష్ట్ర ప్రజలు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. మరి కూటమి ప్రభుత్వం ఏంచేస్తుందన్నది చూడాలి.

## ఘనంగా గగోమాత పుట్టిన రోజు

నల్లగొండ జిల్లా నార్కట్ పల్లి (మం) చిన్న నారాయణపురంలో గోమాత పట్ల భక్తి భావం చాటుకున్నరొకరు.గోమాత పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు.కేక్ కటింగ్ కార్యక్రమం తోనే సరిపెట్టలేదు.వేడుకలకు ఊరందరినీ ఆహ్వానించాడు.కుటుంబ సభ్యుల ఫంక్షన్ మాదిరిగా తీరొక్క రుచులతో భోజనం వడ్డించి సంబరం అంగరంగ వైభవంగా జరుపుకున్నారు... గ్రామానికి చెందిన సైదాచారి, ఓ రైతు వద్ద నెల రోజుల వయసు గల గోమాత ను తెచ్చుకుని పెంచుకుంటున్నాడు.దానికి ముద్దుగా గౌరీ అని పేరు పెట్టాడు.ఇంట్లోకి గోమాత ఎంట్రి తన జీవితాన్ని మార్చేసిందంటున్నారు సైదాచారి.ఇంట్లో సిరి సంపదలతో పాటు,ఆశీర్వచనం తీసుకుని బయటికి వెళితే అనుకున్న పని సక్సెస్ అవుతుందని చెబుతున్నారు.అందుకే గోవును కుటుంబ సభ్యుల్లో ఒకరిలా కంటికి రెప్పలా కాపాడుకుంటున్నానని గర్వంగా చెబుకుంటున్నారు. అందుకే బర్త్ డే వేడుకలను గ్రాండ్ గా నిర్వహించుకున్నానని సైదాచారి అంటున్నారు.ఇక ఈ వేడుకలకు వచ్చిన వారంతా గోమాత ను దీవించి,పూజించి ఆశీర్వచనం కూడా తీసుకున్నారు.

## యాదాద్రిలో కొనసాగుతున్న మహా కుంభాభిషేకం

**యాదాద్రి ప్రజాబలం ప్రతినిధి** యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి వారి స్వర్ణ విమాన రాజగోపురం మహా కుంభాభిషేకం మూడో రోజు పూజలు నిర్వహించడం జరిగింది యాగశాలలో స్వామివారి అమ్మవారి ఉత్సవ మూర్తులను ప్రతిష్టించి యజ్ఞాతి హోమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రుత్వికులను ఆహ్వానించడం జరిగింది. 23వ తేదీన ఉదయం 10:30 నుండి మహా కుంభాభిషేకం నిర్వహించడం జరుగుతుందని ఆలయ ప్రధాన అర్చకులు తెలిపారు.

# తిన్నోళ్లకు తిన్నంత చికెన్

గుంటూరు, ఫిబ్రవరి 22, తెలుగు రాష్ట్రాలను బర్డ్ ఫ్లూ భయాలు వెంటాడుతున్నాయి. చికెన్ తింటే బర్డ్ ఫ్లూ వస్తుందనే భయంతో చాలా మంది చికెన్, కోడి గుడ్లకు దూరంగా ఉంటున్నారు. మాంసం, కోడి గుడ్లు బాగా ఉడికిస్తే ప్రమాదం ఉండదని అధికారులు చెప్తున్నప్పటికీ.. జనాల్లో ఆందోళన తగ్గడం లేదు. దీంతో చికెన్ రేట్లు పడిపోయాయి. కోడి గుడ్డు ధర సైతం భారీగా పతనమైంది. చికెన్, కోడిగుడ్ల రేట్లు పడిపోవటంతో కోళ్లఫారం యజమానులు, పౌల్ట్రీ రైతులు ఆందోళన చెందుతున్నారు. ఈ నేపథ్యంలో పౌల్ట్రీ ఫెడరేషన్ నివారణ చర్యలకు దిగింది. పౌల్ట్రీ ఫెడరేషన్ ఆధ్వర్యంలో బర్డ్ ఫ్లూపై అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నారు. అందులో భాగంగానే గుంటూరులో చికెన్ ఫుడ్ మేళా నిర్వహించారు.పౌల్ట్రీ ఫెడరేషన్ ఆధ్వర్యంలో గుంటూరులో నిర్వహించిన చికెన్ ఫుడ్ మేళాకు విశేషమైన స్పందన వచ్చింది. చికెన్ ఫుడ్ మేళాలో నిర్వాహకులు చికెన్ వంటకాలను ఉచితంగా అందజేశారు. ఉడికించిన చికెన్, కోడి గుడ్లు తినడం వల్ల ఇబ్బంది ఉండదని వచ్చిన జనాలకు నిర్వాకులు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు కన్నా లక్ష్మీనారాయణ, నసీర్ అహ్మద్ సైతం పాల్గొన్నారు. మరోవైపు ఉచితంగా చికెన్ వంటకాలు పంపిణీ చేస్తూ ఉండటంతో ఆహార ప్రియులు చికెన్ ఫుడ్ మేళాకు భారీగా తరలివచ్చారు. దీంతో ప్రాంగణం మొత్తం నిండిపోయింది. ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా నిర్వాహకులు గేట్లకు తాళం వేయాల్సి వచ్చింది. అటు హైదరాబాద్‌లోని ఉప్పల్‌లో కూడా ఇలాగే ఫ్రీగా చికెన్ పంపిణీ చేశారు. ఉచితంగా చికెన్, కోడిగుడ్ల వంటకాలు పంపిణీ చేశారు. దీంతో ఈ చికెన్ మేళాకు భారీగా జనం క్యూ కట్టారు. సుమారుగా అర కిలోమీటర్ మేర బారులు తీరారు.మరోవైపు ఆంధ్రప్రదేశ్‌లో బర్డ్ ఫ్లూ వైరస్ వ్యాప్తి అదుపులో ఉందని ఏపీ పశుసంవర్ధక శాఖ తెలిపింది. బర్డ్ ఫ్లూ వైరస్ గురించి పశు సంవర్ధక శాఖ డైరెక్టర్ ఇటీవల ప్రకటన విడుదల చేశారు. తూర్పుగోదావరి జిల్లా కానూరు అగ్రహారం, పశ్చిమ గోదావరి జిల్లాలోని వేల్పూరు, కృష్ణా జిల్లాలోని బాదంపూడి, కర్నూలు జిల్లాలోని ఎన్.ఆర్.పేట, ఎన్టీఆర్ జిల్లాలోని గంపలగూడెంలో బర్డ్ ఫ్లూ వైరస్ కేసులు నమోదయ్యాయి. దీంతో ఆయా ప్రాంతాలలో పశు సంవర్ధక శాఖ అధికారులు ఆంక్షలు అమలు చేస్తున్నారు. బర్డ్ ఫ్లూ వైరస్ కారణంగా కోళ్లు చనిపోయిన ప్రాంతాలను కంటైన్‌మెంట్ జోన్లుగా ప్రకటించి.. అక్కడి నుంచి ఇతర ప్రాంతాలకు వైరస్ విస్తరించకుండా చర్యలు తీసుకుంటున్నారు. ఆ ప్రాంతం నుంచి కోళ్లు, కోడిగుడ్ల రవాణాపై ఆంక్షలు విధించారు.

# బతికిన బతుకమ్మ కుంట

**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి** ఫిబ్రవరి 22 గ్రేటర్ హైదరాబాద్ మున్సిపాలిటీ పరిధిలో చెరువులు కుంటల సంరక్షణ పునరుద్ధరణలో.. హైడ్రా మరో విజయం సాధించింది. బఫర్ జోన్లలో నాళాలపైన అక్రమ నిర్మాణాలను కూల్చివేయడంతో పాటు చెరువులను పునరుద్ధరించే పనులు నిర్వహిస్తున్న హైడ్రా.. అంబర్ పేట్ బతుకమ్మ కుంటలో తవ్వకాలు చేపట్టింది. మోకాల లోతు తవ్వగానే బతుకమ్మ కుంటలో నీళ్లు వచ్చాయి. దీంతో బతుకమ్మకుంట బ్రతికే ఉందంటూ స్థానికులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.రేవంత్ సర్కారు ఏర్పాటు చేసిన హైడ్రా పుణ్యమా అంటూ అంబర్ పేట్‌లోని బతుకమ్మకుంట బయటపడింది. కబ్జా చెర వీడడంతో దీని అభివృద్ధి పైన హైడ్రా దృష్టి పెట్టింది. ఇళ్లను కూల్చకుండా కుంటపైనే దృష్టిపెట్టింది. ఆ తర్వాత చెత్త, మొక్కల్ని తొలగించిన అధికారులు తాజాగా చెరువులో పూడిక తీయడం స్టార్ట్ చేశారు. బుధవారం జేసీబీలు కేవలం అడుగున్నర తవ్వగా లోపల నుంచి వాటర్ ఉబికి వచ్చాయి. ఈ దృశ్యాన్ని చూస్తున్న స్థానికులు హర్షం వ్యక్తం చేస్తూ.. కుంట అభివృద్ధిలో తమ వంతు సహకారాన్ని అందించడానికి ముందుకు వచ్చారుబడాబాబుల కబ్జాలకు గురై కుంట ఎండిపోయి జీవం పోయిందనుకున్న బతుకమ్మ కుంట బ్రతికే ఉందని తెలిసి స్థానికులు చేరుకుంటున్నారు. ఆ కుంటలో మోకాళ్ల లోతు మట్టి తీయగానే బిరబిర గంగమ్మ బయటకు వచ్చిందని స్థానికులు చెబుతున్నారు. అయితే ఇటీవల కొందరు ఇది బతుకమ్మకుంట కాదు.. మా స్థలమని నమ్మబలికిన వారు ఇప్పుడేమంటారు అక్కడి స్థానికులు ప్రశ్నిస్తున్నారు.కాగా హైదరాబాద్‌ను మహా నగరంగా తీర్చిదిద్దేందుకు హైడ్రా చర్యలు చేపడుతుంది. నగరంలో ట్రాఫిక్ సమస్యలను తీర్చిదిద్దేందుకు చర్యలు చేసేందుకు కృషి చేస్తున్నారు. దాని కోసం జీహెచ్ఎంసీ హెచ్-సిటీ ప్రాజెక్టు పేరులో ఫ్లై ఓవర్లు, జంక్షన్ల అభివృద్ధి, అండర్‌పాస్‌ల నిర్మాణాలకు రూ.5,942 కోట్ల విలువైన 38 పనులకు ప్రభుత్వం పాలనా పరమైన అనుమతులు ఇచ్చింది. ఇక ఫోర్త్ సిటీ లక్ష్యం, నగరం నలుమూలలా మెట్రో విస్తరణ, అంతర్జాతీయ సంస్థలకు హైదరబాద్ ఫస్ట్ ఛాయిస్‌గా ఎదుగుతుండడంతో కొత్త టెక్నాలజీ రంగాలకు హబ్‌గా హైదరాబాద్‌ను నిలిపేందుకు, ఏఐ, సైబర్ సెక్యూరిటీ రంగాల్లో అగ్రగామిగా నిలిపేందుకు సీఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారు.రాబోయే రోజుల్లో హైదరాబాద్‌లో పెద్ద ఎత్తున ఆధునిక సదుపాయాల వృద్ధికి.. ప్రభుత్వం నడుంబిగించడమే కాకుండా నగరాన్ని సస్టైనబుల్ సిటీగా తీర్చిదిద్దడమే హైడ్రా లక్ష్యమని ప్రభుత్వం చెబుతుంది. ఇందులో భాగంగా బతుకమ్మ కుంటలో కొన్ని అడుగుల తవ్వకాలకే నీళ్లు ఉబికిరావడం అందరినీ ఆశ్చర్యానికి గురి చేసింది. హైడ్రా చర్యల వల్లే బతుకమ్మకుంటకు పునరుజ్జీవం దక్కిందని కాంగ్రెస్ నేతలు కుంట వద్ద సంబరాలు చేసుకుంటున్నారు.ఏర్పాటైన అతి తక్కువ కాలంలోనే ఔటర్ రింగ్ రోడ్డు వరకు తన పరిధిని పెంచుకొని చెరువులు, కుంటలు, నాళాలు, ప్రభుత్వ భూముల పరిరక్షణ బాధ్యతలను హైడ్రా చేపట్టింది. కాగా అతి త్వరలోనే హైడ్రా మొదటి పోలీసు స్టేషన్ కూడా ఏర్పాటు కానుంది. ఈ నేపథ్యంలో రాబోయే హైడ్రా చర్యలపై ఆసక్తి నెలకొంది.

# నరేష్ తొలగిస్తారా....

తిరుమల, ఫిబ్రవరి 22, తిరుమల పవిత్రతకు నిదర్శనం. కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వర స్వామి కొలువైన పుణ్యక్షేత్రమిది. అంతటి మహిమాన్విత క్షేత్రంలో పని చేసే అవకాశం దక్కడం మహా భాగ్యం. ఇక్కడ పని చేసే ఉద్యోగులు కూడా స్వామి వారి మీద భక్తి భయంతో విధులు నిర్వహిస్తారు. కొందరు దురుసుతనం ప్రవర్తించినా, వారిపై టీటీడీ సీరియస్ యాక్షన్ తీసుకుంటుంది. అందుకే తిరుమలలో ఉద్యోగులు వారి విధులను జాగ్రత్తగా నిర్వర్తించాల్సిన పరిస్థితి. కానీ ఇటీవల టీటీడీ బోర్డు సభ్యులలో ఒకరు చేసిన నిర్వాకంతో, ఒక్కసారిగా ఉద్యోగులు భగ్గుమన్నారు. ఈ పరిస్థితిని చక్కదిద్దుకొనేందుకు ఆ సభ్యుడే నేరుగా వారితో మాట్లాడనున్నట్లు సమాచారం

.టీటీడీ పాలకమండలిలో పలువురిని సభ్యులుగా నియమిస్తారు. అలా నియమింపబడ్డ వారే నరేష్ కుమార్. ఇటీవల తిరుమల శ్రీవారి దర్శనానికి వచ్చిన సమయంలో మహాద్వారం గేటు వద్ద నరేష్ కుమార్ ఆగారు. గేటు తీయాలని కోరగా, టీటీడీ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మహాద్వారం గేటు తీయడం జరగదని టీటీడీ ఉద్యోగి బాలాజీ తెలిపారు. ఇక అంతే.. శ్రీవారి ఆలయ పవిత్రతను కాపాడే స్థానంలో ఉన్న నరేష్ కుమార్ ఆగ్రహం కట్టలు తెంచుకుంది. థర్డ్ క్లాస్ అంటూ ఉద్యోగి బాలాజీని ఉద్దేశించి సీరియస్ కామెంట్స్ చేశారు. ఇలా పవిత్రమైన పుణ్యక్షేత్రంలో భాధ్యతాయుతమైన బోర్డు సభ్యుడిగా ఉన్న నరేష్ కుమార్ తీరుపై ఉద్యోగులు, భక్తులు కూడా ఆగ్రహం వ్యక్తం చేశారు.నరేష్ కుమార్ ప్రవర్తించిన తీరు, సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. కర్ణాటకకు చెందిన నరేష్ కుమార్ బీజేపీకి చెందిన నేతగా గుర్తింపు పొంది, బోర్డు సభ్యుడిగా నియమితులయ్యారు. సభ్యుడిగా ఉండి కూడా ఇలా నరేష్ కుమార్ ప్రవర్తించిన తీరుకు ఏకంగా బోర్డు సభ్యుడిగా తొలగించాలన్న డిమాండ్ వినిపిస్తోంది. ఎందరో ప్రముఖులు, సాధారణ భక్తుల వలె శ్రీవారిని దర్శించుకొనేందుకు ఆసక్తి చూపుతారు. కానీ బోర్డు సభ్యుడిగా ఉన్న నరేష్ ప్రవర్తించిన తీరుతో బోర్డుకు మచ్చ వచ్చిందని భావిస్తున్నట్లు టాక్ వినిపిస్తోంది.థర్డ్ క్లాస్ ఉద్యోగి అంటూ అవమానించిన నరేష్ కుమార్ ను వదిలే ప్రసక్తే లేదని టీటీడీ ఉద్యోగులు తెలుపుతున్నారు. తాము నిరంతరం భక్తులకు సేవలు చేస్తూ, బోర్డు సూచనల మేరకు నడుచుకుంటున్న నేపథ్యంలో తమను అవమానించడం ఎంతవరకు సబబని ఉద్యోగులు ప్రశ్నిస్తున్నారు.

అయితే ఈ విషయంపై ఇంత జరుగుతున్నా, టీటీడీ స్పందించక పోవడం విశేషం. ఛైర్మన్ బీఆర్ నాయుడు భాద్యతలు స్వీకరించిన సమయం నుండి ఉద్యోగుల సంక్షేమ కోసం, భక్తుల కోసం ఎన్నో చర్యలకు శ్రీకారం చుట్టారు. నరేష్ నిర్వాకం వల్ల టీటీడీ బోర్డు మీదనే పెద్ద మచ్చ వచ్చిందని టీటీడీ బోర్డు సభ్యులు అభిప్రాయ పడుతున్నట్లు సమాచారం. చివరకు వివాదం చిలికిచిలికి గాలివానగా మారుతున్న క్రమంలో నరేష్.. సారీ చెప్పేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. తిరుమలకు చేరుకొని ఉద్యోగుల సమక్షంలో సారీ చెప్తానని, ఈ వివాదానికి ఫుల్ స్టాప్ పెట్టాలని నరేష్ సమాచారం ఇచ్చారట. ఇదే నిజమైతే నరేష్ సారీతో వివాదం సద్దుమణుగుతుందా? లేక బోర్డు సభ్యుడిగా తొలగిస్తారా అన్నది ముమ్మందు తెలిసే అవకాశం ఉంది.

# మళ్లా తెలంగాణ సెంటిమెంట్...

**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి ఫిబ్రవరి 22** రాజకీయాల్లో నేతల ప్రతీ మాటకు ఓ లెక్క ఉంటుంది. కొద్ది మంది తమ మాటల ద్వారా ప్రజల్ని తమ వైపు తిప్పుకుంటారు. మరి కొద్ది మంది నేతలు తమ మాటల ద్వారా ప్రత్యర్థి నేతలను, పార్టీలను ఢిఫెన్స్‌లోకి నెడతారు. మరి కొద్ది మంది నేతలు మాట జారి వివాదస్పదమై సెల్ఫ్ డిఫెన్స్‌లోకి జారుకుంటారు. అలాంటి వ్యాఖ్యలతో పార్టీకి, ప్రజలకు ఓ సంకేతాన్ని పంపుతారు ఇంకొందరు. ఇదంతా ఎందుకంటే రాజకీయ నేతలకు ప్రధాన ఆయుధం వారి మాటలే. బుధవారం తెలంగాణ భవన్‌లో జరిగిన పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్ చేసిన వ్యాఖ్యలు చర్చాంశనీయమయ్యాయి. ఏపీ సీఎం చంద్రబాబు తెలంగాణలో పాగా వేసేందుకు ప్రయత్నిస్తున్నారు అని కేసీఆర్ వాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలు కాకతాళీయంగా చేసినవి కాదన్న చర్చ రాజకీయ వర్గాల్లో సాగుతోంది. చాలా ఆచితూచి ప్రయోగించిన పాత అస్త్రంగా కేసీఆర్ రాజకీయాలన్ని దగ్గరి నుంచి చూస్తోన్న విశ్లేషకులు చెబుతున్నారు. విస్తృత స్థాయి సమావేశంలో కేసీఆర్ చంద్రబాబు పాలన నాటి రోజులను గుర్తు చేశారు. కరెంటు కోతలు, కరెంటు ఛార్జీల పెంపు, ఉద్యమం నాటి పరిస్థితులను చెప్పే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలోనే తాను తెలంగాణ ఉద్యమాన్ని ఎత్తుకోవాల్సి వచ్చింది, కనీసం తన పార్టీకి కార్యాలయం దొరకనీయకుండా చంద్రబాబు చేశారని గుర్తు చేశారు. కొండా లక్ష్మణ్ బాపూజీ జల దృశ్యంలో తన ఇంటినే కార్యాలయంగా ఇస్తే దాన్ని చంద్రబాబు కూల్చివేశారని చెప్పుకొచ్చారు. ఈ వ్యాఖ్యల ద్వారా తెలంగాణ ప్రాంతానికి చంద్రబాబు ప్రధాన శత్రువు అని చెప్పే ప్రయత్నం చేశారు కేసీఆర్. చంద్రబాబు అడుగుపెడితే అవే పరిస్థితులు పునరావృతం అవుతాయని హెచ్చరికను పార్టీ శ్రేణులకు, ప్రజలకు పంపే ప్రయత్నం చేశారు.తెలంగాణ ఏర్పడిన తర్వాత జరిగిన తొలి శాసన సభ ఎన్నికల్లోను కేసీఆర్ ప్రధాన ప్రచారాస్త్రం చంద్రబాబే. తెలంగాణను అడ్డుకున్న వ్యక్తిగా చంద్రబాబును ఆ ఎన్నికల్లో కేసీఆర్ చిత్రీకరించారు. తెలంగాణను అడ్డుకునేందుకు టీడీపీ ఎమ్మెల్యేలతో రాజీనామాలు చేయించిన చంద్రబాబు తిరిగి తెలంగాణ రాజకీయాల్లోకి ఎలా రానిద్దామంటూ ప్రతీ సభలో కేసీఆర్ ప్రజలను ప్రశ్నించారు. ఈ ప్రచారం ప్రజల్లోనీ తీవ్ర చర్చ రెకెత్తించింది. కేసీఆర్ ఎత్తుగడ ఫలించింది. ఆ ఎన్నికల్లో గులాబీ పార్టీ మెజార్టీ స్థానాలు గెల్చుకోని అధికారంలోకి వచ్చింది. 2018లో కూడా చంద్రబాబును టార్గెట్ చేస్తూ ప్రచారం చేశారు. ఆయన టార్గెట్‌గానే కేసీఆర్ ప్రతి సభలో విమర్శలు చేశారు. కాంగ్రెస్‌తో పొత్తు పెట్టుకొని తెలంగాణపై పెత్తనం చేయడానికి వస్తున్నారని తీవ్ర స్థాయిలో సెంటిమెంట్ రగిల్చారు. అప్పుడు కూడా చంద్రాస్త్రంతోనే కేసీఆర్ పవర్‌లోకి వచ్చారు. అధికారం కోల్పోయి ఏడాదిన్నర అవుతున్న టైంలో పార్టీ విస్తృత స్థాయి సమావేశం వేదికగా కేసీఆర్ చంద్రబాబు అస్త్రాన్ని బయటకు తీశారు. తిరిగి ఎన్డీఏ పేరుతో చంద్రబాబు తెలంగాణలో రాజకీయాలు చేయనున్నారని ఇది తెలంగాణ ప్రాంతానికి నష్టం చేస్తోందని చెప్పేందుకు కేసీఆర్ విమర్శలు చేశారు. ఓవైపు చంద్రబాబు ఏపీ సీఎంగా ఉంటూ, తెలంగాణలో రాజకీయాల్లో కూడా అడుగుపెడితే తెలంగాణాకు అన్యాయం, ఏపీకి లాభం జరుగుతుందన్న లాజిక్‌ను వాడే ప్రయత్నం చేస్తున్నారు కేసీఆర్.ఎన్డీఏలో చక్రం తిప్పే పరిస్థితుల్లో ఉన్న చంద్రబాబు, తెలంగాణలోకి రానిస్తే కేంద్రం నుంచి వచ్చేవి రాకుండా అడ్డుపడే అవకాశం ఉంటుందని, గోదావరి, కృష్ణా జలాలను తరలించుకునే అవకాశం ఉందని అందుకే కేసీఆర్ ఈ వాఖ్యలు చేసినట్లు గులాబీ ముఖ్య నేతలు చెబుతున్నారు. చంద్రబాబు శిష్యుడైన రేవంత్ రెడ్డి ఇక్కడ సీఎంగా ఉండటంతో చంద్రబాబుకు అడ్డు లేకుండా పోతుందని అందుకే కేసీఆర్ ముందు చూపుతో చేసిన వ్యాఖ్యలగా బీఆర్ఎస్ నేతలు విశ్లేషిస్తున్నారు. ఎన్డీఏ పేరుతో తెలంగాణలోకి చంద్రబాబు రాకుండా చేసే ప్రచారం కేసీఆర్ చేపట్టే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. ఈ ప్రచారంతో తెలంగాణ ప్రజల్లో మరోసారి సెంటిమెంట్ రేకేత్తించవచ్చున్నది ఆయన వ్యూహంగా రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. 2014, 2018లో మెజార్టీ స్థానాలు బీఆర్ఎస్ గెలవడానికి కారణం తెలంగాణలో చంద్రబాబు ప్రచారం చేయడమే అన్న విశ్లేషణలు ఉన్నాయి. మళ్లీ ఇప్పుడు చంద్రబాబు తెలంగాణలో తిరిగితే అది కేసీఆర్‌కు ప్లస్ అవుతుందని రాజకీయ పరిశీలకుల అభిప్రాయం. ఇదే జరిగితే మళ్లీ ఎన్నికలు ఎప్పుడు వచ్చినా అది కేసీఆర్‌కు సెంటిమెంట్ అస్త్రంగా మారనుందని అంటున్నారు. ఇదే వ్యూహంతో కేసీఆర్ చాలా

# పాలమూరుపై పంతాల్

# బీఆర్ఎస్ వర్సెస్ కాంగ్రెస్

**మహబూబ్ నగర్ ప్రజాబలం ప్రతినిధి ఫిబ్రవరి 22,** పాలమూరు జిల్లా పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు ఫైర్ అయ్యారు. పాలమూరు ప్రగతిపై పచ్చి అబద్ధాలు చెప్పారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కృష్ణా జలాలను ఏపీ యథేచ్ఛగా తరలించుకపోతుంటే ఆపడం చేతగాక? బీఆర్ఎస్ మీద రంకెలేయడమేంటని ప్రశ్నించారు.టీడీపీ, కాంగ్రెస్ పాలమూరుకు తీరని ద్రోహం చేసింది రేవంత్ రెడ్డి. ఇదిచరిత్ర చెపుతున్న సత్యం. పాలమూరును దత్తత తీసుకున్న అని చెబుతూనే పడావు పెట్టిండు నీ గురువు చంద్రబాబు. పాలమూరు ప్రాజెక్టులను పెండింగ్ ప్రాజెక్టులుగా మార్చి? పాలమూరు ప్రజల బతుకుల్లో నిప్పులు పోసింది కాంగ్రెస్. పాలమూరును ఎండబెట్టిన పాపం కాంగ్రెస్, టీడీపీలదే. ఆ 2 పార్టీల్లో ఉన్న రేవంత్ రెడ్డికి ఆ రెండు పాపాల్లో వాటా ఉంది. నువ్వు వక్రీకరించినంత మాత్రాన చరిత్ర మారుతుందా?? నీ వక్రబుద్ధి ప్రజలకు తెలియకుండా పోతుందా..?" అని హరీశ్ రావు ప్రశ్నించారు."పోతిరెడ్డిపాడు నీళ్లు తరలిస్తుంటే హారతులు ఇచ్చి.. వైఎస్ రాజశేఖర్ రెడ్డికి ఊడిగం చేసింది కాంగ్రెస్ నేతలే. అలాంటి చరిత్ర మరిచి రేవంత్ మాట్లాడటం గురివింద సామెత ను గుర్తు చేస్తోంది. చంద్రబాబుకు ఊడిగం చేసినా మోదీకి భయపడి బడే భాయ్ అన్నా అది రేవంత్ రెడ్డికే సాధ్యం. రేవంత్ కు నీటి విలువ తెలియదు. నోటి విలువ తెలియదు. తెలిసింది ఒక్క అవినీతి నోట్ల విలువ మాత్రమే. పాలమూరు - రంగారెడ్డి ఎత్తిపోతలకు అడ్డుపడుతూ కేసులు వేయించిన వ్యక్తివి నువ్వే" అని హరీశ్ రావు విమర్శలు గుప్పించారు.కాంగ్రెస్ అధికారంలోకి రాకుంటే పాలమూరు ఎత్తిపోతల పూర్తి చేసి నారాయణపేట కొడంగల్ రైతుల కాళ్లు కడిగేవాళ్లమని హరీశ్ రావు అన్నారు. వలసలకు, ఆకలి చావులకు నిలయంగా మారిన పాలమూరు తలరాతను మార్చింది కేసీఆర్ అని స్పష్టం చేశారు. పెండింగ్ లో ఉన్న ప్రాజెక్టులను రన్నింగ్ ప్రాజెక్టులుగా మార్చారని గుర్తు చేశారు."పదేళ్ల బీఆర్ఎస్ పరిపాలనలో దాదాపు 12 లక్షల ఎకరాల ఆయకట్టుకు పాలమూరులో నీళ్లు అందించిన ఘనత మాది. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పూర్తికాగానే మరో ఏడు లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుంది. ఒక్క ఎకరానికి నీళ్లు ఇవ్వని నువ్వు కేసీఆర్ మీద రంకెలేస్తావా..? సూర్యుడి మీద ఉమ్మేసినట్టే. 14 నెలల్లో ఒక్క చెక్ డాం కూడా కట్టని ముఖ్యమంత్రివి నువ్వు కేసీఆర్ గురించి మాట్లాడుతావా..? నీ 14 నెలల పాలన మీద చర్చకు నేను సిద్ధం. నీ సవాలును స్వీకరిస్తున్నా. ఏ రోజు చర్చ చేద్దాము, ఎక్కడ చర్చ చేద్దామో నువ్వే చెప్పు. నువ్వు చెప్పిన చోటికి, చెప్పిన సమయానికి వస్తా. నీ కొడంగల్ నియోజకవర్గమైన సరే, చివరకు నీ ఇంట్లో అయినా సరే తప్పకుండా వస్తా" అంటూ హరీశ్ రావు కౌంటర్ ఇచ్చారు.నారాయణపేటలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు. గత పాలకులు పాలమూరు జిల్లాను పట్టించుకోలేదని విమర్శించారు.

పదేళ్లు సీఎంగా ఉన్న కేసీఆర్ పాలమూరు ప్రాజెక్టులను ఎందుకు పూర్తి చేయలేదని ప్రశ్నించారు.

కాంగ్రెస్ పాలన సరిగా లేదని విమర్శలు చేస్తున్న బీఆర్ఎస్, బీజేపీ పార్టీలకు రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు. "10 ఏళ్లు కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నారు.. 12 ఏళ్ల నుంచి మోడీ ప్రధానిగా ఉన్నారు. 12 నెలలుగా కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం అధికారంలో ఉంది. ప్రతిపక్ష నేతగా కేసీఆర్, కేంద్ర మంత్రిగా కిషన్‌రెడ్డి చర్చకు వస్తే సీఎం నేను సిద్ధం. గత పదేళ్ల పాలనపై చర్చిద్దాం"

## జిల్లాలో యథేచ్ఛగా ఇసుక దోపిడీ

**నిజామాబాద్ ప్రజాబలం ప్రతినిధి**జిల్లాలో యాదేశచ్చగా ఇసుకు అక్రమ రవాణాకు గురవుతోంది. అనుమతుల పేరిట అక్రమ రవాణా సాగుతోంది. ఏరుగట్ల మండలం బట్టాపూర్ వద్ద పెద్ద వాగులో ఇసుక జాతర జరుగుతోంది. నిబంధనలకు విరుద్ధంగా జేసిబిల తో ఇసుక తవ్వకాలు జరుగుతున్నాయి. సీఎం రేవంత్ ఆదేశాలు భే ఖాతర్ అయ్యాయి. 30 వే బిల్లులతో 3 వందల ట్రాక్టర్ల ఇసుక తరలింపు జరిగినట్లు సమాచారం.

## హోమో సెక్స్ వద్దన్నాడని హత్య

**సిద్ధిపేట ప్రజాబలం ప్రతినిధి** ఈ నెల 19న జరిగిన హత్యకేసుని పోలీసులు ఛేదించారు. హోమో సెక్స్ కి సహకరించలేదని స్నేహితుడిని నిందితుడు కొట్టి చంపినట్లు గుర్తించారు. శ్రీనివాస్(40), రాజు ఇద్దరు స్నేహితులు. గత కొంతకాలంగా రాజు భార్యతో గొడవల కారణంగా ఒంటరిగా ఉంటున్నాడు. ఈ నెల 19న నర్సాపూర్ చౌరస్తాలోని ఓ బిల్డింగ్ లో శ్రీనివాస్ కి రాజు మద్యం తాగించాడు. శ్రీనివాస్ మద్యం మత్తులోకి జారుకోగానే హోమో సెక్స్ కి ప్రయత్నించాడు. శ్రీనివాస్ కి మెలుకువ వచ్చి ప్రతిఘటించడంతో కర్రతో కొట్టి చంపివేసాడు.

# హైడ్రాకు మరిన్ని పవర్ పోలీస్ స్టేషన్

**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి** ఫిబ్రవరి22 హైడ్రా గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. హైడ్రా పేరు వింటేనే అక్రమదారులు భయపడాల్సిన పరిస్థితి నెలకొంది. అయితే హైడ్రాకు ప్రభుత్వం రోజురోజుకీ మరింత బలాన్ని చేకూరుస్తోంది. ఆర్థికంగా ప్రభుత్వం ఫుల్ సపోర్టు చేస్తోంది. గతంలో హైడ్రాకు పోలీస్ స్టేషన్ కూడా అందుబాటులోకి రానుందని హైడ్రా కమిషనర్ రంగనాథ్ కీలక వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. పోలీస్ స్టేషన్ ఏర్పాటు అయ్యాక హైడ్రాకు మరింత బలం చేకూరనుంది.మార్చి మొదటి వారంలో హైడ్రా పోలీస్ స్టేషన్ అందుబాటులోకి రానుంది. ఇప్పటికే హైడ్రా పోలీస్ స్టేషన్ పనులు వేగవంతంగా జరుగుతున్నాయి. పోలీస్ స్టేషన్ కు సంబంధించిన అన్ని రకాల పనులు ఫిబ్రవరి చివరి వారంలోగా పూర్తి చేయాలని హైడ్రా కమిషనర్ రంగనాథ్ కీలక ఆదేశాలు జారీ చేశారు. దీంతో పోలీస్ స్టేషన్ లో కావాల్సిన సిబ్బంది గురించి కమిషనర్ ప్రభుత్వానికి లేఖ రాశారు. కావాల్సిన సిబ్బందిని ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తోంది.హైడ్రాకు ఒక పోలీస్ స్టేషనే కాక వెబ్ సైట్, మొబైల్ యాప్ కూడా అందుబాటులోకి రానున్నాయి. హైడ్రాకు సంబంధించిన వెబ్ సైట్ , మొబైల్ యాప్ కూడా రూపొందించేందుకు ఇప్పటికే అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఇప్పటికే వీటికి సంబంధించిన పనులు కూడా వేగవంతంగా జరుగుతున్నాయి. మొబైల్ యాప్ లో చెరువులు, కుంటలు, ఎఫ్టీఎల్, బఫర్ జోన్ ల వివరాలను తెలియజేయనున్నారు. దీంతో భాగ్యనగర వాసులకు ఎలాంటి స్థలం కొనాలో ఈజీగా తెలుసుకోవచ్చు. ఎక్కడ ల్యాండ్ కొనకూడదో తెలుసుకోవచ్చు. హైడ్రా పోలీస్ స్టేషన్, వెబ్ సైట్, యాప్ సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించాలని నిర్ణయించారు. మార్చి ఫస్ట్ వీక్ లో ఈ మూడు అందుబాటులోకి రానున్నట్లు హైడ్రా కమిషనర్ రంగనాథ్ పేర్కొన్నారు.హైడ్రా ప్రధాన కార్యాలయానికి పైగా ప్యాలెస్ ను కేటాయించిన విషయం అందరికీ తెలిసిందే. ఈ భవంతికి సంబంధించిన మరమ్మతులను హెచ్ఎండీఏ చేపడుతోంది. పైగా ప్యాలెస్ భవనానికి పూర్తి స్థాయిలో మరమ్మతులు చేయడానికి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ కూడా ఇచ్చింది. అయితే, ఈ మరమ్మతుల పనులు అన్నీ పూర్తి కావడానికి సంవత్సర కాలం పట్టే అవకాశముందని అధికారులు చెబుతున్నారు. అలాగే రీజనల్ అఫీసులను కూడా ఏర్పాటు చేయనున్నారు.భాగ్యనగరానికి సంబంధించిన రీజినల్ కార్యాలయాన్ని బుద్ధ భవన్ లో ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. రాచకొండకు సంబంధించిన రీజినల్ కార్యాలయాన్ని తార్నాకలోని పాత హెచ్ఎండీఏ కార్యాలయంలో ఏర్పాటు చేయనున్నారు. సైబరాబాద్ కు సంబంధించిన రీజనల్ కార్యాలయాన్ని నానక్ రాం గూడలోని హైదరాబాద్ గ్రోత్ కారిడార్ లిమిటెడ్(ఊఉఅఓ)లో ఏర్పాటు చేయనున్నారు. ఇప్పటికే వీటి పనులు ప్రారంభమయ్యాయి.

ఈ విధంగా రీజనల్ కార్యాలయాలు:

హైదరాబాద్ ? బుద్ధభవన్

రాచకొండ- తార్నాక ఓల్డ్ హెచ్ఎండీఏ ఆఫీస్

## చికెన్ కోసం ఎగబడ్డ జనాలు

గుంటూరులో ఉచితంగా చికెన్ పంపిణీ చేశారు పౌల్ట్రీ పరిశ్రమ నిర్వాహకులు.బర్డ్ ఫ్లూ వదంతుల తో పడిపోయిన చికెన్ అమ్మకాల ను తిరిగి పుంజుకునేలా చేసేందుకు సిద్ధమయ్యారు.నష్టాల పాలైన నేపథ్యంలో, పౌల్ట్రీ పరిశ్రమకు మద్దతుగా రంగంలోకి దిగి చికెన్ తినాలంటున్న ప్రజా ప్రతినిధులు ప్రచారం చేస్తున్నారు.ప్రజల్లో అవగా హన కల్పించే ప్రయత్నాలు చేస్తు న్నారు.. అందులో భాగంగా.. గుంటూరులోని స్వామి థియేటర్ ప్రాంగణంలో ప్రజలకు ఉచితంగా చికెన్, గుడ్ల వంటకాలను పంపిణీ చేశారు పౌల్ట్రీ పరిశ్రమ నిర్వాహకు లు.. ఉడికించిన చికెన్, గుడ్లు తినడం వల్ల ఎలాంటి సమస్యలు రావని వివరించారు. ఈ కార్యక్ర మంలో ఎమ్మెల్యేలు కన్నా లక్ష్మీనారాయణ, నసీర్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.. ఇక, చికెన్ వంటకాల కోసం ఆహార ప్రియులు భారీగా తరలివచ్చారు. ఊహించని విధంగా ప్రజలు తరలిరావడంతో నిర్వాహకులు గేట్లకు తాళం వేయాల్సిన పరిస్థితి వచ్చింది.

# ఎల్ ఆర్ ఎస్ పై రూల్స్... కండిషన్స్ అప్లై

**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి ఫిబ్రవరి 22,** ఎల్ఆర్ఎస్ (లే అవుట్ల క్రమబద్ధీకరణ) దరఖాస్తులను పరిష్కరించే దిశగా తెలంగాణ సర్కార్ మరో కీలక నిర్ణయం తీసుకుంది. స్కీమ్ అమలులో వేగం పెంచేందుకు 25 శాతం రాయితీని ప్రకటించింది. 2020లో తీసుకువచ్చిన రూల్స్ కి కొన్ని సవరణలు చేసింది.

అవుట్ల క్రమబద్ధీకరణ ప్రక్రియపై తెలంగాణ ప్రభుత్వం దృష్టి పెట్టింది. ఇటీవలనే కీలక నిర్ణయం తీసుకోగా.. తాజాగా ఇందుకు సంబంధించిన ఉత్తర్వులు కూడా జారీ చేసింది. క్రమబద్ధీకరణ ఫీజులో 25 శాతం రాయితీ ఇవ్వనుంది. అయితే మార్చి 31లోగా ప్రభుత్వం నిర్ణయించిన ఫీజును చెల్లించిన వారికి మాత్రమే ఈ రాయితీ నిర్ణయం వరిస్తుంది. ఇదే విషయాన్ని ఉత్తర్వుల్లో కూడా ప్రభుత్వం స్పష్టం చేసింది.

గతంలో ఉన్న నిబంధనల్లో పలు మార్పులు తీసుకువచ్చింది.స్కీమ్ లో తీసుకువచ్చిన తాజా మార్పులతో చాలా మంది భూయాజమానులు తమ స్థలాలను క్రమబద్ధీకరించుకునే అవకాశం ఉంది. దీని ద్వారా ప్రభుత్వ ఖజానాకు భారీగానే ఆదాయం రానుంది. అయితే ఈ స్కీమ్ లో తాజాగా తీసుకువచ్చిన మార్పులు, కటాఫ్ తేదీ వివరాలకు సంబంధించిన ముఖ్యమైన విషయాలు ఇక్కడ చూడండి?.

ఎల్ఆర్ఎఎస్ స్కీమ్ - 10 ముఖ్యమైన అంశాలు: ఎల్ఆర్ఎస్ స్కీమ్ 2020 ఏడాదిలో తీసుకొచ్చారు. ఇందుకోసం గ్రామాలు, పట్టణాల్లో భారీగా దరఖాస్తులు వచ్చాయి. ఈ స్కీమ్ లో భాగంగా?అక్రమ లేఅవుట్లు, ప్లాట్ల క్రమబద్ధీకరణకు అవకాశం కల్పించారు.

దరఖాస్తు ఫీజు కింద రూ. 1000 నిర్ణయించారు. ఎల్ఆర్ఎస్‌కు సంబంధించి ప్రభుత్వానికి 25.67 లక్షల దరఖాస్తులు అందాయి. ఇందులో ప్లాట్లకు సంబంధించినవి 25.53 లక్షల దరఖాస్తులు కాగా, లేఅవుట్ల దరఖాస్తులు 0.13 లక్షలుగా ఉన్నాయి. ఇవన్నీ కూడా పెండింగ్ లో ఉన్నాయి. ఎల్ఆర్ఎస్ స్కీమ్ విషయంలో నాటి బీఆర్ఎస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు వచ్చాయి. దీంతో నాటి ప్రభుత్వం ముందుకు వెళ్లలేకపోయింది. దీంతో అప్పట్నుంచి? నేటి వరకు కూడా ఈ దరఖాస్తుల విషయం పెండింగ్ లోనే ఉండిపోయింది. దరఖాస్తుదారులంతా క్రమబద్ధీకరణ కోసం ఎదురుచూస్తున్నారు.

రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం?. ఎల్ఆర్ఎస్ దరఖాస్తులపై ఫోకస్ పెట్టింది. జిల్లాల వారీగా ప్రత్యేక డెస్క్ లను ఏర్పాటు చేసి? పరిష్కారం చేసే దిశగా ప్రయత్నాలు చేసింది. అయితే అనుకున్న స్థాయిలో స్పందన రాలేదు.

ఇటీవలే తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. 10 శాతం ప్లాట్లు రిజిస్టరైన లేఅవుట్లలో మిగిలిన ప్లాట్ల క్రమబద్ధీకరణకు అవకాశం కల్పించాలని నిర్ణయించింది. మార్చి 31 లోపు క్రమబద్ధీకరణ ఫీజు చెల్లిస్తే 25 శాతం రాయితీ ఇస్తామని మంత్రుల బృందం ప్రకటించింది.

మంత్రుల బృందం ప్రకటన తర్వాత తాజాగా ఇందుకు సంబంధించి అధికారికంగా ఉత్తర్వులు జారీ అయ్యాయి. 'తెలంగాణ రెగ్యూలరైజేషన్ ఆఫ్ అన్అప్రూవ్డ్ అండ్ ఇల్లీగల్ లేఅవుట్ రూల్స్ 2020కి సవరణలు చేస్తూ జీవో నెంబర్ 28ని విడుదల చేశారు. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఉత్తర్వులను జారీ చేశారు.

ఈ జీవో వివరాల ప్రకారం? లే ఔట్ల క్రమబద్ధీకరణ ఫీజులో 25 శాతం రాయితీ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. మార్చి 31లోగా ఫీజు చెల్లించిన వారికి ఈ రాయితీ వర్తిస్తుందని స్పష్టం చేసింది.

తాజా సవరణల ప్రకారం ఒఖీూ కటాఫ్ తేదీ (26.08.2020) నాటికి లేఔట్లలో కనీసమైనా 10 శాతం ప్లాట్లు విక్రయించి ఉండాలి. దీంతో మిగతా విక్రయించని ప్లాట్లను ప్రస్తుతం రిజిస్ట్రేషన్ చేసుకునేందుకు వీలు ఉంటుంది.

ఈ లేఔట్లలో భూమిని కొనుగోలు చేసినవారు సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్ కు వెళ్లి వివరాలను సమర్పించవచ్చు. వీటిని ఎల్ఆర్ఎస్ పోర్టల్ కు అనుసంధానం చేస్తారు. ఇక్కడ క్రమబద్ధీకరణ చార్జీలతో పాటు ప్రోరేటా ఓపెన్ స్పేస్ చార్జీలు వసూలు చేసి రిజిస్ట్రేషన్‌కు అనుమతిస్తారు.

# ఐదేళ్ల తర్వాత సేమ్ సీన్....

## నీటి దొంగలు అంటూ ఆరోపణలు

**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి ఫిబ్రవరి 22,** తెలంగాణలో కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఆంధ్రప్రదేశ్ లో ఐదేళ్ల పాటు జగన్ సీఎంగా ఉన్నారు.

అప్పుడు కాంగ్రెస్ ఇద్దరు కుమ్మక్కయ్యారని, జగన్ తో లాలూచీపడి కేసీఆర్ తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలను పణంగా పెట్టారని ఆరోపించింది. ఇప్పుడు ముఖ్యమంత్రులు మారినా అదే విమర్శ మళ్లీ వినపడుతుంది. ఈసారి తెలంగాణలో ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ఉండగా, ఏపీలో చంద్రబాబు సీఎంగా ఉన్నారు. కృష్ణానది నీటిని ఏపీ తరలించుకుపోతున్నా పట్టించుకోవడం లేదని అప్పుడూ..ఇప్పుడూ ఆరోపణలు ఒక్కటే.

దీనికి ముఖ్యమైన కారణం ఇద్దరి ముఖ్యమంత్రుల మధ్య ఉన్న సాన్నిహిత్యమే కారణమని చెప్పకతపపదు. అదే విపక్షాలకు వరంగా మారిందని చెప్పాలి. ఎందుకంటే కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఏపీలో జగన్ సీఎంగా ప్రమాణ స్వీకార కార్యక్రమానికి వెళ్లి వచ్చారు. తర్వాత ఇద్దరి మధ్య బంధం బలపడింది. జగన్ కూడా ప్రగతి భవన్ కు వచ్చి కేసీఆర్ తో ముచ్చటించారు. కేటీఆర్ కూడా జగన్ సీఎం కాక ముందు ఆయన నివాసానికి వెళ్లి మాట్లాడి వచ్చారు. ఇలా ఈ ఇద్దరి మధ్య సఖ్యత అనేది బాగా ఉందని అందరికీ తెలిసిందే. బహిరంగ రహస్యమే. అయితే రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రుల మధ్య సఖ్యత ఉండటాన్ని ఎవరూ తప్పుపట్టడానికి వీలులేదు. కానీ దానిని రాజకీయ ప్రయోజనాలకు వాడుకుంటూ విపక్షాలు ఎదిగేందుకు చేస్తున్న ప్రయత్నమే ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది. మొన్నటి ఎన్నికల్లోనూ జగన్ గెలుస్తారని కేసీఆర్ వ్యాఖ్యానించారురేవంత్, చంద్రబాబు... ఇక 2023 ఎన్నికల్లో తెలంగాణ లో కాంగ్రెస్ రాగా, 2024 ఎన్నికల్లో ఏపీలో కూటమి ప్రభుత్వం వచ్చింది. రెండు ప్రభుత్వాలకు సారూప్యత లేదు. అయితే ప్రస్తుత తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలుగుదేశం పార్టీ నుంచి వచ్చిన వారే కావడంతో పాటు ఆయన రాజకీయ గురువు అని భావించే చంద్రబాబుతో లాలూచీ పడి రాష్ట్ర ప్రయోజనాలు తాకట్టుపెడుతున్నారని ప్రస్తుత బీఆర్ఎస్ ఆరోపిస్తుంది.

కొంతకాలం క్రితం చంద్రబాబు కూడా వచ్చి రేవంత్ రెడ్డితో సమావేశమై రాష్ట్ర విభజన సమస్యలపై చర్చించి వెళ్లారు. అయితే ఇద్దరి పార్టీల మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమంటుంది. ఇలాంటి పరిస్థితుల్లో ఎవరి రాష్ట్రం వారికి కావాలి. జగన్ కోసం కేసీఆర్, చంద్రబాబు కోసం రేవంత్ లు రాష్ట్రాన్ని పణంగా పెట్టరు.

ఎందుకంటే ఏమాత్రం నలుగురి లో ఏ ఒక్కరు రాష్ట్ర ప్రయోజనాలు పణంగా పెట్టినా ప్రజలు రాజకీయ సమాధి కట్టేస్తారని తెలయని నేతలు కాదు. కృష్ణా నదిని తరలించుకుపోతుంటే కేసీఆర్ చూస్తూ ఊరుకుండరు. అలాగే రేవంత్ రెడ్డి కూడా మౌనంగా ఉండరు. ఖచ్చితంగా పోరాడతారు. కేఆర్ఎంబీ ఒకటి ఉంది. అది నిర్ణయించిన మేరకే నీటి వాటాలుంటాయి తప్పించి ఎవరిష్టం వారు నీటిని తోడుకుపోయే అవకాశం ఉండదు.

కానీ రాజకీయాలకు ఇవన్నీ అనవసరం. ఎవరు విపక్షంలో ఉన్నప్పటికీ ఈ ఆరోపణలను కట్టిపెట్టి వాస్తవాలను ప్రజల ముందుంచాలి. అయితే రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులుగా ఎవరున్నా సఖ్యతగానే ఉంటూ ఇరురాష్ట్రాల రైతుల, ప్రజల కు సాగు,తాగునీరు అందించగలగాలి. అదే కదా? ఎవరైనా కోరుకునేది. అందుకే విపక్షాలు విమర్శలు మాని సహేతుకమైన సూచనలు చేస్తే బాగుంటుంది.

## భారీగా పెరిగిన ఎక్స్ చార్జీలు

**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి ఫిబ్రవరి 22** భారత ఎక్స్ యూజర్లకు ప్రపంచ కుబేరుడు ఎక్స్ సీఈవో ఎలాన్ మస్క్ పెద్ద షాక్ ఇచ్చాడు. ఎక్స్ ప్రీమియం + సబ్‌స్క్రిప్షన్ ధరలను భారత్‌లో భారీగా పెంచేశాడు. ఈ పెంపుతో గతంలో ఉన్న ధరలకు ఈ ధరలు రెంట్టిపు కానున్నాయి. మరోవైపు ఇప్పటికే ఒకసారి ఎక్స్ ప్రీమియం + చార్జీలను పెంచారు. మూడు నెలల వ్యవధిలో రెండోసారి చార్జీలు పెంచేశారు. మస్క్ తీరుపై ఎక్స్ యూజర్లు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. గ్రోక్3 ఏఐ విడుదల తర్వాత ఎక్స్ ప్రీమియం + సబ్‌స్క్రిప్షన్ చార్జీలు పెంచడం గమనార్హం.మస్క్‌కు చెందిన ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్సు సంబంధించిన స్టార్టప్ సంస్థ ఎక్స్ఏఐ తాజాగా గ్రోక్3 సేవలను అందుబాటులోకి తెచ్చింది. ఇక ఈ ఎక్స్ఏఐని వినియోగించాలంటే ఎక్స్ ప్రీమియం ప్లస్ సబ్‌స్క్రిప్షన్ తీసుకోవాల్సి ఉంటుంది. ఈ విషయాన్ని గ్రోక్3 ప్రారంభించిన సమయంలోనే మస్క్ వెల్లడించాడు. ఈ నేపథ్యంలో తాజాగా ప్రీమియ్ + సబ్‌స్క్రిప్షన్ ధరలు పెంచేశారు.ఇప్పటి వరకు ఇండియాలో ప్రీమియమ్ + సబ్‌స్క్రిప్షన్ ధర నెలకు రూ.1,750గా ఉంది. తాజా పెంపుతో అది రూ.3,470కి చేరింది. అంటే ఈ ప్లాన్ ధరలు దాదాపు రెట్టింపు పెరిగాయి. ఇక ఏడాది మొత్తానికి తీసుకునే ప్లాన్ ధరను రూ.18,300 నుంచి రూ.34,340కి పెంచింది. అంటే ఈ ప్లాన్ ధరలు దాదాపు రెట్టింపయ్యాయి. అయితే ట్విట్టర్(ఎలితిబివతీ)ను కొనుగోలు చేసిన ఎలాన్ మస్క్.. ఆ తర్వాత అందులో ఎన్నో సంచలన మార్పులు చేశారు. ఈ క్రమంలోనే ట్విట్టర్‌ను కొనుగోలు చేసిన వెంటనే దానిపేరు ఎక్స్ గామార్చేశారు. తర్వాత ఎక్స్‌నుంచి ఆదాయం సమకూర్చుకునేందుకు 2020 అక్టోర్‌లోనే మొదటిసారి 6పీమియం + సబ్‌స్క్రిప్షన్‌ను ప్రవేశపెట్టారు. అయితే మొదట ప్రీమియం + ప్లాన్ ధర చాలా తక్కువగా నిర్ణయించారు. 2023 అక్టోబర్‌లో రూ.1,300గా ఉన్న ఎక్స్ ప్రీమియం + సబ్‌స్క్రిప్సన్ ధర.. ఆ తర్వాత 2024 డిసెంబర్‌లో రూ.1,750కి పెంచారు. తాజాగా మూడు నెలల వ్యవధిలోనే మరోమారు ప్లాన్ ధర పెంచారు. రూ.1,750 నుంచి ఒక్కసారి రూ.3,470కి పెంచడంతో యూజర్లపై భారం పడనుంది. అయితే ఎక్స్‌లో ఇతర ప్లాన్‌ల ధరలు మాత్రం పెంచకపోవడం ఊరటనిచ్చే అంశం. బేసిక్ సబ్‌స్క్రిప్షన్ ప్లాన్ ధర ప్రస్తుతం నెలకు రూ.244గా నిర్ణయించారు. ఇక ప్రీమియం + సబ్‌స్క్రిప్షన్ ప్లాన్ ధర నెలకు రూ.650గా ఉంది. యాడ్?ఫ్రీ ఎక్స్‌పీరియన్స్, సుదీర్ఘ పదాలు రాసే అవకాశం ఈ ప్రీమియం ప్లాన్ల ద్వారా ఎక్స్ యూజర్లకు లభిస్తుంది.

## బీసీ సర్వేతో బీఆర్ఎస్ కు నష్టం

**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి**ప్రజా భవన్ లో బిసి నేతల సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ద్వారానే సామాజిక న్యాయం జరుగుతుందని ప్రతి ఇంటికి ప్రచారం చేయండి. ఈ దేశంలో ఇప్పటివరకు బీసీ జన గణన సైంటిఫిక్ గా తేల్చలేదు.. మొదటిసారి తేల్చింది తెలంగాణ ప్రభుత్వమే నని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేసిన బీసి జన గణనను ఏ సర్వే తోనూ పోల్చలేరు. 2011లో జరిగిన జన గణన లో కేవలం ఎస్సీ, ఎస్టీ, ఇతర జనాభా లెక్కలే తేల్చారు. కెసిఆర్ ప్రభుత్వం చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వే అధికారికం కాదు. దానిని క్యాబినెట్లో పెట్టలేదు, శాసనసభలో చర్చకు పెట్టలేదు. కాబట్టి అది చెల్లుబాటు కాదు. దేశంలో మొదటిసారి బీసీ జనాభాను అధికారికంగా లెక్క తేల్చి ముద్ర వేశాం. దీనిని ఆయా వర్గాల ప్రయోజనం కోసం ఎలా ముందుకు తీసుకువెళ్లాలనేది బీసీ ప్రజా ప్రతినిధులు, సంఘాలు ఆలోచన చేయాలి. బీసీ సర్వే అధికారికంగా జరగడం మూలంగా టిఆర్ఎస్ కు నష్టం.

# అంతు పట్టని దళపతి వ్యూహం

## ఆత్మ స్తుతి, పరనింద

**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి ఫిబ్రవరి 22,** నెలల లాంగ్ రెస్ట్ తర్వాత గులాబీ బాస్ జనంలోకి వచ్చారు. పార్టీ ఆఫీస్ లో మీటింగ్ పెట్టారు. ఇంత చేసి భవిష్యత్ పై దిశానిర్దేశం చేస్తారని చాలా మంది గులాబీ లీడర్లు అనుకున్నారు. కానీ కేసీఆర్ మాత్రం తెలంగాణ ఉద్యమ చరిత్ర ? బీఆర్ఎస్ పాత్రపై గంటలు గంటలు మాట్లాడారు. మళ్లీ సెంటిమెంట్ రగిల్చి లాభపడే ఉద్దేశమే తప్ప.. భవిష్యత్ లో ఏం చేద్దాం.. ఎలా ముందుకెళ్దాం అన్న పాయింట్లు లేకుండా పోయాయన్న వాదన వినిపిస్తోంది. ఆత్మ స్తుతి, పరనింద ఇదేనా గులాబీ బాస్ కొత్త సందేశం?మరోసారి తెలంగాణ ఉద్యమ చరిత్ర, అందులో కేసీఆర్ పాత్ర, సెంటిమెంట్ చుట్టూనే మ్యాటర్ మొత్తం తిప్పారు. పార్టీ నేతలతో మాట్లాడిన స్పీచ్ లో ఎక్కువ దానికే కేటాయించారు. ఎక్కడైనా చేసిన పని గెలిపిస్తుంది. నిలబెడుతుంది. ఇంకా ఎన్నాళ్లు సెంటిమెంట్ ను పట్టుకుంటారన్న విమర్శలను ప్రత్యర్థులు వినిపిస్తున్నారు. ఇంత చేసి గత పదేళ్లలో ఉద్యమకారులకు కేసీఆర్ ఏపాటి గౌరవం ఇచ్చారన్న ప్రశ్నలు వచ్చి పడుతున్నాయ్. రాకరాక జనంలోకి వచ్చి పార్టీని ఎలా జనంలోకి తీసుకెళ్లాలన్న విషయంపై దిశానిర్దేశం చేసుకోవాలి. కానీ విస్తృతస్థాయి మీటింగ్ లో అలా జరగలేదు. ఏదో అనుకుని ఇంకేదో చెప్పారా.. అన్న టాక్ ఇంటర్నల్ గా నడుస్తోంది. తమ పాలన భేష్, కాంగ్రెస్ పాలన బేకార్ అన్నట్లుగా మాట్లాడారు. అన్ని రంగాలు పడకేశాయన్నారు. అన్ని వర్గాల వారు రోడ్డున పడ్డారన్నారు. ప్రతిపక్ష నేతగా ఇవన్నీ రొటీన్ డైలాగ్సే. అయితే కొంత వరకైనా కనెక్ట్ అయ్యేలా ఉండాలి కదా అన్న పాయింట్ ను ప్రత్యర్థులు వినిపిస్తున్నారు.బీఆర్ఎస్ పార్టీ ఇప్పుడు ఏ పొజిషన్ లో ఉంది. అన్నది కేసీఆర్ చూసుకోవడం లేదా అన్న పాయింట్ కూడా చర్చకు వస్తోంది. నడిపించే నాయకుడు జనానికి దూరంగా.. ఉంటే నష్టం ఎవరికి అన్నది కూడా ఆలోచించడం లేదా అంటున్నారు. ప్రధాన ప్రతిపక్ష నేతగా అసెంబ్లీకి వచ్చి.. ప్రభుత్వం ఏవైనా తప్పులు చేస్తే నిలదీయడం, ఎండగట్టడం, సలహాలు ఇవ్వడం వంటివి కూడా చేయకపోతే ఎలా అన్న పాయింట్ కూడా తెరపైకి వస్తోంది. అంతెందుకు కులగణనలో పాల్గొనకుండా తిరిగి ఆ సర్వేపైనే విమర్శలు చేయడం.. ఇవన్నీ జనం అబ్జర్వ్ చేసే అంశాలే.అసెంబ్లీ ఎన్నికల్లో పరాజయం తర్వాత బీఆర్ఎస్ పార్టీ గ్రాఫ్ మరింతగా పడిపోయింది. తమకు తెలంగాణలో తిరుగే లేదు అనుకున్న గులాబీ పార్టీకి పార్లమెంట్ ఎన్నికల్లో వచ్చిన సీట్లు సున్నా. ఇది ఎవరూ ఊహించలేదు. అయితే రాష్ట్రంలోనే ఓడారు.. ఇక ఎంపీ సీట్లు గెలిపించడం ఎందుకని జనం దూరం పెట్టేశారు. ఇప్పుడు ఏకంగా ఆదిలాబాద్-నిజామాబాద్-కరీంనగర్-మెదక్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానానికి వరుసగా పోటీ పెట్టకపోవడం కూడా వేరే సిగ్నల్స్ ను పార్టీ శ్రేణుల్లోకి, జనంలోకి తీసుకెళ్తోందిఅంతెందుకు ఈ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ పరిధిలోనే కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు, కవిత ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఇలా సొంతంగా ప్రాతినిధ్యం వహించే చోట కూడా అభ్యర్థిని పెట్టి తమ స్టామినా ఏ పొజిషన్ లో ఉందో చూసుకోవాల్సిన టైంలో అస్త్ర సన్యాసం ఏంటన్న ప్రశ్నలకు కూడా తాజా మీటింగ్ లో జవాబు రాకుండా పోయింది. బీఆర్ఎస్ టిక్కెట్ వస్తుందని నమ్ముకున్న రవీందర్ సింగ్ లాంటి లీడర్లు.. ఇండిపెండెంట్ గా నామినేషన్లు వేసుకున్నారు. ఇదేనా గులాబీ బాస్ తమ లీడర్లు, క్యాడర్ కు ఇచ్చుకునే సందేశం?సో తిరిగి పుంజుకున్నాం.. జనంలోనే ఉన్నాం.. అని చెప్పుకోవాల్సిన పోటీలో దూరం ఉండడం గులాబీ పార్టీకి చాలా నష్టం చేసే అంశం. కేసీఆర్ అధికారంలో ఉన్నప్పుడు కూడా ఫాంహౌజ్ సీఎం అన్న ప్రచారం జరిగి అది ఓటమికి దారి తీసింది. ఇప్పుడు కూడా పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు అధ్యక్షుడిగా ముందుండి నడపాల్సిన టైంలో ఏకంగా 7 నెలల గ్యాప్ తర్వాత ఫాంహౌజ్ నుంచి బయటకు వచ్చారు.

ఇలా జరిగితే క్యాడర్ లో జోష్ పెరిగేదెలా.. లీడర్లలో ఉత్సాహం వచ్చేదెలా అన్నది గులాబీ పార్టీలో ఇంటర్నల్ గా జరుగుతున్న డిబేట్. పనిలో పనిగా కాంగ్రెస్ నేతలు కూడా కేసీఆర్ సీజనల్ పొలిటీషియన్ అంటూ, ఆయన ఫాంహౌజ్ లో పర్మినెంట్ గా రెస్ట్ తీసుకుంటేనే బెటర్ అని కౌంటర్లు కూడా ఇస్తున్నారు.అయిపోయిందనుకున్న పార్టీలు లేచాయి. లేచిన పార్టీలు పడిపోయిన సందర్భాలు చరిత్రలో ఉన్నాయి. అయితే తెలంగాణలో మాత్రం బీఆర్ఎస్ స్పేస్ ను బీజేపీ క్రమంగా ఆక్రమిస్తూ వస్తోంది. ఇది ఆ పార్టీకి అన్నిటికంటే పెద్ద సవాల్. అలాంటి విషయాలపై దిశానిర్దేశాలు లేకుండా పోవడమే పెద్ద మైనస్ అన్న టాక్ ఆ పార్టీలోనే వినిపిస్తోంది.కాంగ్రెస్, బీజేపీకి చెరో 8 ఎంపీ సీట్లున్నా నిధులు తేలేదన్నారు కేసీఆర్. మరి అదే అధికారంలో ఉన్నప్పుడు కేసీఆర్ ఎన్నిసార్లు ఢిల్లీ వెళ్లి.. ఎన్నిసార్లు ప్రధానిని కలిశారన్న పాయింట్ వినిపిస్తోంది. అటు కృష్ణా జలాలను కాపాడుకోవడం తెలియట్లేదన్నారు. మరి బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు సంగమేశ్వరం పనులు జరుగుతుంటే ఏం చేశారన్న ప్రశ్న తెరపైకి వస్తోంది. ఎమ్మెల్యేలు పార్టీ మారిన చోట్ల బైపోల్స్ రావడం ఖాయమే అంటున్నారు కేసీఆర్. బైపోల్స్ కు పోటీ చేసే ఉత్సాహం గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో లేదా.. ధైర్యం చాలట్లేదా.. గతంలో బలం ఉన్నా ప్రత్యర్థి పార్టీల నుంచి ఎమ్మెల్యేలను ఎందుకు లాగేశారన్న ప్రశ్నలకు జవాబులు లేవు.పార్టీ పని అయిపోయిందని సొంత పార్టీ వాళ్లే ప్రచారం చేయడంతోనే పది మంది ఎమ్మెల్యేలు వెళ్లిపోయారని కేసీఆర్ మీటింగ్ లో అన్నారు. కానీ అక్కడ జరిగింది నిజంగా అదే ఫ్యాక్టరా.. అంటే కాదన్న జవాబు వస్తోంది. మరోవైపు కేసీఆర్ పవర్ లో ఉన్నప్పుడు కేంద్రంతో అంటీ ముట్టనట్లు ఉండడం, ప్రధాని మోడీ రాష్ట్రానికి వచ్చినా కనీసం వెళ్లి కలవకపోవడం, అలక పాన్పు ఎక్కడం, ఎడమొహం పెడమొహం అన్నట్లుగా డీల్ చేయడం ఇవన్నీ జరిగాయి. కేంద్రంతో గట్టిగా కొట్లాడలేదు.. అడగాల్సినవి అడగలేదు. ఫాలోఅప్ చేయాల్సినవి చేయలేదు.. మరి వచ్చేవి ఎలా వస్తాయన్న ప్రశ్నలకు జవాబు లేకుండా పోయింది.ఇంత చేసి తాజా విస్తృతస్థాయి మీటింగ్ లో గులాబీ బాస్ బీజేపీపై ఒక్క మాట కూడా మాట్లాడలేదంటున్నారు. ఇంతకు ముందు కూడా బీజేపీని పెద్దగా టార్గెట్ చేయడం లేదు. బీజేపీ ఇప్పుడు బీఆర్ఎస్ కు డేంజర్ గా మారింది. బీఆర్ఎస్ ఓటు బ్యాంక్ బీజేపీకే వెళ్తోంది. పార్లమెంట్ ఎన్నికల్లోనే ఇది క్లారిఫై అయింది.

అలాంటప్పుడు బీజేపీ విషయంలో సాఫ్ట్ గా ఉంటే ఇంకా సమస్యలు ఎదురవుతాయి. కానీ కేసీఆర్ మాత్రం బీజేపీని టార్గెట్ చేసే పరిస్థితిలో కూడా లేరంటున్నారు.

అంతెందుకు ఉత్తర తెలంగాణ జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ పెట్టకుండా బీజేపీకి పరోక్షంగా సపోర్ట్ ఇస్తున్నారన్నది కాంగ్రెస్ నేతల విమర్శ. ఇలా ఎన్ని కౌంటర్లు పడ్డా.., మాట మాత్రం మాట్లాడడం లేదు. ఎమ్మెల్యే, ఎంపీ ఎన్నికల్లో వరుస ఓటములతో పార్టీ లీడర్స్, క్యాడర్ అంతా నైరాశ్యంలో ఉండడంతోనే ఎమ్మెల్సీకి పోటీ పెట్టడం లేదని ఓవైపు గులాబీ లీడర్లు చెబుతుంటే.. ఉప ఎన్నికలకు రెడీ అవ్వాలని, స్థానిక ఎన్నికల్లో సత్తా చాటుదామని కేసీఆర్ ఎలా చెబుతారన్న ప్రశ్నలకు మాత్రం జవాబు ఇవ్వలేని పరిస్థితి.పరిస్థితి చూస్తుంటే.. పోటీ చేయకపోయినా పర్వాలేదు.. ఓడినా పర్వాలేదు.. కానీ అధికార పార్టీ మాత్రం గెలవొద్దు ఇప్పుడు గులాబీ నాయకత్వం ఇదే కాన్సెప్ట్ తో పని చేస్తోందా అన్న డౌట్లు కూడా వస్తున్నాయి. సో ఫైనల్ గా కేసీఆర్ రాజకీయ వ్యూహాలను తక్కువ అంచనా వేయడానికి లేదు. అలాగని సీరియస్ గా తీసుకోవాల్సిన పని కూడా లేదన్నది ప్రత్యర్థుల మాటే. ఎందుకంటే ఆ వ్యూహాలకు కాలం చెల్లిపోయిందంటున్నారు. ఎన్ని చేసినా కథ మారదని గుర్తు చేస్తున్నారు. అయినా

# పద కవితా పితామహుడు, వాగ్గేయకారుడు తాళ్ళపాక అన్నమయ్య

## -వేంకటేశ్వరస్వామి ని కీర్తిస్తూ 32వేలకు పైగా కీర్తనలు రచించిన అన్నమయ్య

## -నేడు ఆయన వర్ధంతి



అన్నమయ్య లేదా తాళ్ళపాక అన్నమాచార్యులు వైశాఖమాసం విశాఖ నక్షత్రంలో ఒక శుభలగ్నంలో మూడు గ్రహాలు ఉన్నత దశలో వుండగా నారాయణసూరి, లక్కమాంబలకు నందకాంశమున పుత్రోదయమైనది, మగశిశువు గా ఉదయించాడు. సర్వధారి సంవత్సరం వైశాఖ శుద్ధ పూర్ణిమ నాడు (మే 9, 1408) కడప జిల్లా లోని రాజంపేట మండలం తాళ్ళపాక గ్రామములో అన్నమయ్య జన్మించాడు. 8వ యేట అన్నమయ్యకు ఆయన గురువు ఘనవిష్ణు దీక్షనొసగినపుడు అన్నమాచార్య నామం స్థిరపడింది. నారాయణసూరి ఆ శిశువునకు ఆగమోక్తంగా జాతకర్మ చేశాడు.

అన్నమాచార్య తెలుగు సాహితీ చరిత్రలో లభించిన ఆధారాల ప్రకారం మొదటి వాగ్గేయకారుడు (సాధారణ భాషలో గేయాలను కూర్చేవారు). అన్నమయ్యకు పదకవితా పితామహుడు అని బిరుదు ఉన్నది. దక్షిణాపథంలో భజన సాంప్రదాయానికి, పదకవితాశైలికి ఆద్యుడు. గొప్ప వైష్ణవ భక్తుడు. తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామి ని, అహోబిలము లోని నరసింహ స్వామి ని, ఇతర వైష్ణవ సంప్రదాయ దేవతలను కీర్తిస్తూ 32వేలకు పైగా కీర్తనలు రచించాడు . అన్నమయ్య పాటలు, పదాలు, పద్యాలలో భక్తి, సాహిత్యం, సంగీతం, శృంగారం, భావలాలిత్యం పెనవేసికొని ఉంటాయి.కన్నడ వాగ్గేయకారుడు పురందరదాసు అన్నమయ్యను శ్రీనివాసుని అవతారంగా ప్రశంసించాడంటారు. (సాక్షాత్తు శ్రీమహావిష్ణువు ఖడ్గమైన నందకం అంశతో అన్నమయ్య జన్మించాడని శ్రీవైష్ణవసంప్రదాయంలో నమ్మకం ఉన్నది. ప్రధాన మందిరంలో ఘంట అవతారమని కూడా అంటారు). త్యాగయ్య, క్షేత్రయ్య, రామదాసు వంటి సంకీర్తనాచార్యులకు అన్నమయ్య మార్గదర్శకుడు.

చందమామ రావే జాబిల్లి రావే అంటే వేంకటేశుడు ముద్దలు తిన్నాడో తినలేదో కానీ, తెలుగు పిల్లలు మాత్రము గబుక్కున తింటారు. జోఅచ్యుతానంద జో జో ముకుందా అంటే ముకుందుడు నిద్ర పోతాడో లేదో కానీ తెలుగు పిల్లలు మాత్రము హాయిగా నిద్ర పోతారు. అన్నమయ్య పాటలు తెలుగు సంస్కృతికి ప్రతిరూపాలు. అవి తెలుగు సంస్కృతిలో ఒక భాగమై పోయినాయి; జనాల నోళ్ళలో నాటుకొని పోయినాయి. తుమ్మెద పాటలు, గొబ్బిళ్ళ పాటలు, శృంగార గీతాలు, ఆధ్యాత్మిక పదాలు - ఇలా మొత్తము ముప్పై రెండు వేల పాటలు వ్రాసాడు.

95 సంవత్సరాలు పరిపూర్ణ జీవితం గడిపిన అన్నమయ్య దుందుభి నామ సంవత్సరం ఫల్గుణ బహుళ ద్వాదశి నాడు (1503 ఫిబ్రవరి 23) పరమపదించాడు. రాగిరేకులమీద వ్రాసిన తిథుల కారణంగా అతని జన్మ, మరణ దినాలు తెలుస్తున్నాయి.

# ఇండియానే ఊపేస్తున్న చావా...

ఒక్క సినిమా.. ఇప్పుడు ఇండియాని కదిలిస్తోంది. ఒక్కడి చరిత్ర.. మరాఠాలందరినీ భావోద్వేగానికి గురిచేస్తోంది. మరాఠా రాజు ఛత్రపతి శంభాజీ మహారాజ్ జీవితకథతో తెరకెక్కిన ఛావా.. సినీ ప్రియుల్నే కాదు భారతీయులందరినీ కదిలిస్తోంది. తెరపై శంభాజీని చూసి.. ప్రతి ఒక్కరూ ఏడ్చేస్తున్నారు. శంభాజీ వీరత్వాన్ని తలచుకొని.. భావోద్వేగానికి గురవుతున్నారు. కానీ.. బొమ్మ పడ్డాక లెక్క మారిపోయిందఛావా.. ఇండియాలో లేటెస్ట్ సెన్సేషన్! అంతకుమించి.. సినీ లవర్స్‌కి, ముఖ్యంగా మరాఠాలందరికీ గట్టిగా కనెక్ట్ అయిన ఎమోషన్. కొన్ని కొన్ని సార్లు.. కొన్ని సినిమాలు ఎలాంటి అంచనాల్లేకుండానే రిలీజ్ అయిపోతుంటాయ్. థియేటర్లో బొమ్మ పడ్డాకే.. దాని వెయిట్ ఏంటో తెలుస్తుంది. ఇప్పుడు టాకీస్‌లో నడుస్తున్న ఛావా కూడా అలాంటిదే! మూవీ టాక్.. ముందు టాకీస్ దాటింది. తర్వాత స్టేట్ బోర్డర్స్ దాటింది. సోషల్ మీడియాలో అయితే.. ఇంటర్నెట్ బారియర్స్‌ని బద్దలుకొట్టి.. ఛత్రపతి శంభాజీ మహారాజ్ చరిత్రని అందరికీ తెలిసేలా చేస్తోంది.ఛావా సినిమాని.. ఎవరూ ఓ సినిమాలా చూడట్లేదు. చూసిన ప్రతి ఒక్కరూ.. సినిమాతో ఎమోషనల్‌గా కనెక్ట్ అవుతున్నారు. ఛత్రపతి శివాజీ వీరత్వాన్ని, ఆయన వారసుడి పరాక్రమాన్ని తెరపై చూస్తూ.. మళ్లీ చరిత్రను గుర్తు చేసుకుంటున్నారు. భావోద్వేగానికి గురవుతున్నారు. ఛత్రపతి శంభాజీ మహరాజ్‌ని.. మరాఠాలు తమ ఆత్మగౌరవానికి ప్రతీకగా చూస్తున్నారు. ఆ రోజుల్లో.. మొఘలులతో జరిగిన పోరాటం, మరాఠాల వీరత్వం, శంభాజీ పరాక్రమం, ఆయన అనుభవించిన నరకం, చేసిన త్యాగం.. ఇలా ప్రతి ఎలిమెంట్‌తో ఎమోషనల్‌గా కనెక్ట్ అవుతున్నారు. థియేటర్‌లో కూర్చున్నచోటే నిలబడి.. నివాళులర్పిస్తున్నారు. భావోద్వేగానికి గురవుతున్నారు. చిన్నా, పెద్దా అనే తేడా లేదు. మరాఠా గడ్డపై పుట్టినోళ్లంతా.. ఇప్పుడు ఛావా సినిమాని ఓ పండగలా సెలబ్రేట్ చేసుకుంటున్నారు.నిజానికి.. దేవుడి సినిమాలు, దేశభక్తికి సంబంధించిన సినిమాలు రిలీజైనప్పుడు.. ఇలాంటి సీన్లు థియేటర్లలో కనిపిస్తూ ఉంటాయ్. తెలుగులో అన్నమయ్య, శ్రీరామదాసులాంటి సినిమాలు వచ్చినప్పుడు.. అంతా థియేటర్లకు క్యూ కట్టారు. దేవుళ్లకు, సినిమా పోస్టర్లకు పూజలు చేశారు. ఆ మధ్య వచ్చిన.. ఉరి సినిమాకు కూడా ఇలాంటి రెస్పాన్సే కనిపించింది. హౌ ఈజ్ ద జోష్ అనే స్లోగన్.. ఇండియా మొత్తం రీసౌండ్‌లో వినిపించింది. కానీ.. ఓ పీరియాడికల్ డ్రామాకు.. జనం నుంచి ఇంత స్పందన, ఈ రకమైన ఎమోషనల్ రియాక్షన్ వస్తుందని ఎవరూ ఊహించలేదు. కానీ.. ఇప్పుడదే జరుగుతోంది. చరిత్ర సృష్టించి.. చరిత్రలో గొప్పగా నిలిచిపోయిన ఛత్రపతి శంభాజీ మహారాజ్ గురించి.. ఇప్పుడు దేశవ్యాప్తంగా చర్చ నడుస్తోంది.సినిమా.. చాలా మందికి ఎమోషనల్‌గా కనెక్ట్ అయింది. మూవీ టాక్ విన్నాక.. థియేటర్లలో ఆడియెన్స్ ఎమోషనల్ రియాక్షన్స్ చూశాక.. అంతా తీరిక చేసుకొని మరీ.. సినిమాకు వెళ్తున్నారు. కనెక్ట్ అవుతున్నారు. అక్కడే ఏడ్చేస్తున్నారు. ఛత్రపతి శంభాజీ మహరాజ్ చరిత్రని తెరపై చూస్తూ.. పండగ చేసుకుంటున్నారు.ఛత్రపతి శంభాజీ మహరాజ్ పాత్రలో విక్కీ కౌశల్ నటన చూశాక.. ప్రతి ఒక్కరూ ఆ పాత్రతో కనెక్ట్ అవుతున్నారు.

థియేటర్‌కు వచ్చిన ప్రేక్షకులు.. క్లైమాక్స్‌లో భావోద్వేగానికి గురవుతున్న వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. శంభాజీ పాత్రలో విక్కీ కౌశల్ యాక్టింగ్ చూసివాళ్లంతా.. శభాష్ అంటున్నారు. ఊహించని విధంగా బ్లాక్ బస్టర్ అయిన ఈ సినిమాని.. అభిమానులు, మరాఠా ప్రజలు సెలబ్రేట్ చేసుకుంటున్న తీరు అందరినీ ఆకర్షిస్తోంది. సినిమా పూర్తవగానే.. ఏకంగా గుర్రంపై శంభాజీ వేషధారణలో సినిమా హాల్లోకి వచ్చేశాడు ఓ అభిమాని. ఇది చూసిన వారంతా.. జై శంభాజీ మహరాజ్ అంటూ నినాదాలు చేయడం వైరల్‌గా మారింది.చిన్నా, పెద్దా అనే తేడా లేదు. ఛావాను ప్రతి ఒక్కరూ ఎంజాయ్ చేస్తున్నారు. సినిమా చూసి చిన్నారులు చేస్తున్న నినాదాలు అందరినీ భావోద్వేగానికి గురిచేస్తున్నాయి. శంభాజీ మహారాజ్‌కు జై, జై భవానీ.. నినాదాలతో థియేటర్లు దద్దరిల్లిపోతున్నాయి. ఇలాంటి వీడియోలు షేర్ చేస్తూ.. ఇది తాము సొంతం చేసుకున్న నిజమైన గౌరవం అంటూ ఛావా మూవీ టీమ్ చెబుతోంది. సినిమా చూసిన చాలా మంది.. థియేటర్ల నుంచి కన్నీళ్లతో బయటకొస్తున్నారు. ఛత్రపతి శివాజీ వారసుడి పరాక్రమాన్ని, వీరత్వాన్ని గుర్తుచేసుకుంటున్నారు.దక్కన్ కా శివ! మరాఠాల ఛత్రపతి.. శివాజీ మహారాజ్! కాలగమనంలో.. సింహం పడిపోయి ఉండొచ్చు. కానీ.. అప్పటికి సింహం పిల్ల బతికే ఉంది. అతడే.. ఛత్రపతి శంభాజీ మహారాజ్. మరాఠాల.. ఛావా! ఛత్రపతి శివాజీ పెద్దకొడుకుగా.. ఆయన మరణానంతరం ఆయన వారసుడిగా మరాఠా రాజ్యాన్ని పాలించాడు శంభాజీ. తండ్రికి ఏమాత్రం తగ్గకుండా.. తాను ఉన్నంత వరకు మొఘులల గుండెల్లో భయం అనే టైమ్ బాంబుని పెట్టిన మొనగాడు ఛావా! అతను.. మరాఠాల ఆత్మగౌరవమే కాదు.. హిందుత్వ అస్థిత్వం కూడా! అందుకే.. ఛావా ఇంతలా జనానికి కనెక్ట్ అయింది.లక్షల మంది సైన్యంతో మొఘలులు చేసిన దండయాత్రల్ని.. వీరోచితంగా తిప్పికొట్టాడు శంభాజీ. శంభాజీ ధాటికి తట్టుకోలేక.. ఔరంగజేబు.. 27 ఏళ్ల పాటు ఉత్తర భారతంలోకి అడుగుపెట్టలేకపోయాడు. కొద్దికాలంలోనే.. శంభాజీ మెరుపు వీరుడిలా విజృంభించాడు. కొంకణ్ తీరంలో బలవంతపు మత మార్పిళ్లతో హిందువుల్ని హింసిస్తున్న వాళ్లని.. తరిమికొట్టాడు. శంభాజీ పోరాటం వల్లే.. హిందూ ధర్మ రాజ్యం వేళ్లూనుకొని పటిష్టంగా నిలిచింది.

అఖండ భారతమంతటికీ విస్తరించింది.శివాజీ అస్తమయం తర్వాత.. ఔరంగజేబు హిందూ ధర్మ రాజ్యాన్ని నాశనం చేసేందుకు కక్షకట్టాడు. తన సమస్త బలగాలని, యుద్ధాలను మరాఠాల మీదే కేంద్రీకరించాడు. అప్పుడు కూడా వెన్ను చూపకుండా.. శంభాజీ మహారాజ్ ధర్మపోరాటాలు కొనసాగించాడు. ఆయన చేసిన యుద్ధాల కారణంగానే.. బుందేల్‌ఖండ్, పంజాబ్, రాజస్థాన్ ప్రాంతాల్లో.. హిందూ రాజ్యాలు మొఘలుల బారిన పడకుండా మనుగడ సాగించాయ్. అయినప్పటికీ.. మొఘల్ సైన్యాలు నాసిక్ నుంచి చొరబడి తమ సామ్రాజ్యాన్ని విస్తరించేందుకు కుట్ర పన్నాయి.ఔరంగజేబు సేనలు ఐదేళ్ల పాటు ఎన్ని దొంగ యుద్ధాలు చేసినా.. శంభాజీ నాయకత్వంలో మరాఠా యోధులు వాటన్నింటినిటి తిప్పికొట్టారు. తండ్రి ఛత్రపతి శివాజీ మహారాజ్ నుంచి నేర్చుకున్న గెరిల్లా వ్యూహాలతో.. మొగలాయిలకు చుక్కలు చూపించారు.

1689లో.. కొంకణ్ ప్రాంతంలోని సంగమేశ్వర్ దగ్గర ఓ గ్రామంలో.. శంభాజీ తన కమాండర్లతో రహస్యంగా సమావేశమయ్యారు. ఆయన బావమరిది అయిన గాణోజీ షిర్కే.. అత్యంత హేయమైన ద్రోహానికి ఒడిగట్టాడు.ఈ రహస్య సమావేశానికి సంబంధించిన సమాచారం.. కొన్నిరోజుల ముందుగానే.. మొఘలులకు అందించాడు. వారితో చేతులు కలిపి.. పథకం ప్రకారం శంభాజీపై పెద్ద ఎత్తున దాడి చేశారు. ఈ దాడిలో.. శంభాజీ మహారాజ్‌ని, అతని సలహాదారుడు కవికలశ్‌ని బందీలుగా పట్టుకున్నారు. ఇస్లాం మతం స్వీకరిస్తే.. ప్రాణాలతో వదిలేస్తానన్నాడు ఔరంగజేబు. ఎన్ని చిత్రహింసలు పెట్టినా.. హిందువుగానే జీవిస్తాను.. హిందువుగానే మరణిస్తానన్నాడు ఛత్రపతి శంభాజీ మహారాజ్. హిందూ ధర్మం అనంతంగా ప్రవహిస్తూనే ఉంటుందని.. తాము మరణించినా సత్యం, ధర్మం జయిస్తామని నినదించి.. అమరులయ్యారు.శంభాజీ మహారాజ్ పాలనలో.. మొఘల్ దళాలు మరాఠా సామ్రాజ్యాన్ని స్వాధీనం చేసుకునేందుకు అనేక ప్రయత్నాలు చేశాయ్. కానీ.. బీజాపూర్, గోల్కొండ తప్ప.. ఇతర ప్రాంతాల్ని స్వాధీనం చేసుకోలేకపోయాయ్. మొఘల్ పాలకులు చివరి క్షణం దాకా.. దక్కన్‌ని స్వాధీనం చేసుకోలేకపోయారు. ఔరంగజేబు మరణం తర్వాత.. మొఘల్ సామ్రాజ్యం నిరంతరం క్షీణించింది. కానీ.. ఛత్రపతి శంభాజీ మహారాజ్ మరణం తర్వాత కూడా.. మరాఠా సామ్రాజ్యం కొనసాగిందంటే.. మరాఠా యోధుల బలమేంటో అర్థం చేసుకోవచ్చు.

మొత్తానికి.. ఛావా సినిమాతో.. శంభాజీ మహారాజ్ పరాక్రమం గురించి మళ్లీ చర్చ జరుగుతోంది. ఈ సినిమాపై.. అంతటా ప్రశంసల జల్లు కురుస్తోంది. హిందూ రాజ్య స్థాపనే లక్ష్యంగా.. తన పోరాటం సాగించిన ఛత్రపతి శివాజీ మహారాజ్.. మొఘల్ పాలకుడు ఔరంగజేబుకు కంటిమీద కునుకు లేకుండా చేస్తే.. ఆయన వారసుడిగా.. దాదాపు తొమ్మిదేళ్ల పాటు అదే పోరాటాన్ని కొనసాగించి.. హిందూ ధర్మ రక్షణకు తన జీవితాన్ని అర్పించాడు.ఛత్రపతి శంభాజీ మహారాజ్. అందుకే.. ఛావా సినిమాకు ఇండియా ఇంతలా కనెక్ట్ అయింది. ఛత్రపతి శంభాజీ మహారాజ్ గొప్పతనాన్ని.. గుండెలకు హత్తుకుంటోంది.

## కులగణన( రీ )సర్వేలో పాల్గొని-సమాజ భవిష్యత్తు నిర్మాణం చేద్దాం

### కులగణన భవిష్యత్ తరాలకు దిక్సూచి

### మంత్రి పొన్నం



**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి**జాతీయ బీసీ దళ్ ఆధ్వర్యంలో బంజారాహిల్స్ లోని మినిస్టర్ కోటర్స్ లో కులగణనపై అవగాహనకు సంబంధించిన టీ షర్ట్ లను లాంఛ్ చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్ ఆవిష్కరించారు. ఈ గొప్ప పనికి శ్రీకారం చుట్టిన జాతీయ బీసీ దళ్, దుంద్ర కుమారస్వామిపై ప్రశంసలు కురిపించారు మంత్రి పొన్నం ప్రభాకర్. కులగణనకు సంబంధించి ఇంటింటి (రి)సర్వే లో పాల్గొనాలని ప్రజలను చైతన్య పరుస్తోంది జాతీయ బీసీ దళ్. ఇంతకు ముందు ఇంటింటి సర్వేలో పాల్గొనని వారి కోసం ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా రీ సర్వే ను ప్రారంభించింది. ఫిబ్రవరి 16 నుంచి 28 వరకు వివరాల నమోదుకు అవకాశం కల్పించింది. ఇంతకు ముందు నిర్వహించిన సర్వేలో రాష్ట్రవ్యాప్తంగా 3.1 శాతం మంది వివరాలు నమోదు చేసుకోలేదు. వారికోసం ప్రభుత్వం మరోసారి అవకాశం కల్పించింది. టోల్ ఫ్రీ నెంబర్ 04021111111 కూడా ఏర్పాటు చేసింది. ఆన్లైన్ ద్వారా లేదా మండల కార్యాలయంలో కూడా వివరాలు నమోదు చేసుకునే అవకాశాన్ని ఇచ్చింది.

మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. టీ షర్ట్స్ ద్వారా అవగాహన కల్పించాలని జాతీయ బీసీ దళ్ చేసిన ప్రయత్నం చాలా గొప్పది. ప్రజలలో మరింత అవగాహన కోసం లాభాపేక్ష లేకుండా జాతీయ బీసీ దళ్ చేస్తున్న ప్రయత్నాలు సంతోషాన్ని ఇస్తున్నాయి. తెలంగాణ రాష్ట్రానికి చెందిన మేధావులు బీసీ వర్గాల నాయకులు అందరి విజ్ఞప్తి మేరకు కుల గణనలో నమోదు చేసుకొని వారికి మరో అవకాశం ఇవ్వడం జరిగిందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఇప్పటి వరకు కుల సర్వే లో పాల్గొనకుండా సమాచారం ఇవ్వని వారు ఎన్రోల్ చేసుకోవాలని.. మూడు పద్ధతుల్లో కుల సర్వే లో సమాచారం ఇవ్వడానికి అవకాశం ఇవ్వడం జరిగిందని, దయచేసి తెలంగాణ సమాజంలో కుల గణన సర్వేలో నమోదు చేసుకోని వారు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. జాతీయ బీసీ దళ్ అధ్యక్షులు దుంద్ర కుమారస్వామి మాట్లాడుతూ.. కులగణన భవిష్యత్ తరాలకు దిక్సూచిగా మారుతుందని అన్నారు. తెలంగాణలో కులగణన ఓ చారిత్రాత్మక నిర్ణయం. రాహుల్ గాంధీ కులగణన అంశానికి దేశవ్యాప్తంగా బ్రాండ్ అంబాసిడర్. తెలంగాణ కుల గణనను విజయవంతంగా పూర్తి చేసి వెనుకబడిన తరగతులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు న్యాయం చేశారు. కుల గణనలో బీసీ జనాభా లెక్కలు తీసుకుని వస్తామని కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్గాంధీ హామీని రేవంత్రెడ్డి నెరవేర్చారని, అసెంబ్లీలో నివేదికను ప్రవేశపెట్టి చరిత్ర సృష్టించారన్నారు.

## ప్రధాని మోదీ నాయకత్వంలో వికసిత భారత్- 2047 ను సాకారం చేయటంలో కార్మికులది కీలకపాత్ర

### అన్ని రంగాల్లో ఆత్మనిర్భర్ భారత్ దిశగా శర వేగంగా అడుగులు వేసేందుకు కార్మికుల భాగస్వామ్యం చాలా అవసరం

### – కేంద్ర ఉక్కు,భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ

భువనేశ్వర్/ న్యూఢిల్లీ : అసంఘటిత రంగ కార్మికుల సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తోందని కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ అన్నారు. ఒడిశా రాజధాని భువనేశ్వర్ లో శనివారం జరిగిన భారతీయ మజ్దూర్ సంఘ్ ప్రతినిధుల (బీఎంఎస్) అనుబంధ పారిశ్రామిక విభాగానికి చెందిన పబ్లిక్ సెక్టార్ ఎంప్లాయిస్ నేషనల్ కాన్ఫెడరేషన్ 15వ త్రైవార్షిక ప్రారంభోత్సవ సమావేశాలలో కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ మాట్లాడుతూ కార్మికుల ఆర్థిక స్వావలంబన దిశగా అడుగులు వేసేందుకు ఈ – శ్రమ్ పోర్టల్ ని కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చి చేపట్టిన అవగాహన కార్యక్రమాలతో ఇప్పటి వరకు 30 కోట్ల మంది కార్మికులు తమ పేర్లను నమోదు చేసుకున్నారని అన్నారు. 70 ఏళ్లుగా శ్రామిక, కార్మికుల పక్షాన నిలబడుతూ వారి కోసం పనిచేస్తున్న ప్రపంచంలోనే అతిపెద్ద కార్మిక సంస్థ భారతీయ మజ్దూర్ సంఘ్ అని, బీఎంఎస్ వ్యవస్థాపకులు, ప్రచారక్ శ్రీ దత్తో పంత్ ను స్మరించుకున్నారు. భారత ప్రధాని మోదీ నాయకత్వంలో వికసిత భారత్ – 2047 కలను సాకారం చేసేలా అన్ని రంగాల్లో దేశాన్ని ఆత్మ నిర్భర్ భారత్ దిశగా శర వేగంగా అడుగులు వేసేందుకు కార్మికుల భాగస్వామ్యం అవసరమని అన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం నారీ శక్తిని బలోపేతం చేసేలా, ప్రసూతి చట్టాన్ని సవరించి, సెలవులను 12 వారాల నుంచి 20 వారాలకు పెంచినట్టు తెలిపారు. అలాగే కనీస వేతనాన్ని 10 వేల నుంచి 21 వేలకు పెంచి కార్మికులకు అండగా నిలిచామని, ప్రభుత్వ రంగ సంస్థల్లో కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలను 12 వేల నుంచి 18 వేలకు పెంచామని అన్నారు. ఉద్యోగుల పెన్షన్ పథకాన్ని సవరించి కనీస పెన్షన్ నెలకు వెయ్యి రూపాయలకు, గ్రాట్యుటీ మొత్తాన్ని 2018 నుంచి 10 లక్షల నుంచి 20 లక్షలకు పెంచినట్టు శ్రీనివాస వర్మ తెలిపారు. ఈఎస్ఐ చందాదారులకు మరణ బీమా కవరేజ్ గరిష్ట పరిమితిని 3.6 లక్షల నుంచి 6 లక్షలకి పెంచి వారికి ప్రయోజనం చేకూర్చామని, అసంఘటిత రంగ కార్మికులకు ఈఎస్ఐ ప్రయోజనాలను విస్తరింపజేశామని అన్నారు. మొన్నటి బడ్జెట్లో స్విగ్గి, జొమోటోలో పని చేసే కార్మికులు కూడా ఈ – శ్రమ్ పోర్టల్లో నమోదు చేసుకునే అవకాశం కల్పించిన ఘనత తమకే దక్కిందని అన్నారు. మోదీ నిర్ణయంతో కోటి మందికి ప్రయోజనం చేకూరుతోందని అన్నారు. రానున్న రోజుల్లో కార్మికుల సంక్షేమానికి మరిన్ని సంస్కరణలు తీసుకొస్తామని, మజ్దూర్ సంఘ్ ప్రతినిధులు ఈ సమావేశం ద్వారా తమ దృష్టికి తీసుకువచ్చే తీర్మానాలను అధికారులతో స్టడీ చేసి సాధ్యమైనంత త్వరగా అమలు చేసేందుకు కృషి చేస్తానని, కార్మికులు తమ హక్కులతో పాటు బాధ్యతలను కూడా నెరవేర్చాలని కేంద్ర మంత్రి వర్మ విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ఆలిండియా బీఎంఎస్ ప్రెసిడెంట్ హరన్మయ్ పాండ్యా జీ, ఆల్ ఇండియా బీఎంఎస్ ప్రభారి పిఎస్ఈఎన్ఎస్ ఎస్.మల్లేశం జీ, ఆల్ ఇండియా బీఎంఎస్ కార్యదర్శి రామ్‌నాథ్ గణేశా జీ, పెద్ద సంఖ్యలో మజ్దూర్ సంఘ్ ప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## ఎస్ఎల్బీసీ ఘటనపై మంత్రి కోమటిరెడ్డి దిగ్భ్రాంతి

**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి**ఎస్ఎల్బీసీ టన్నెల్ ప్రమాదంపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. × ఎస్ఎల్బీసీ టన్నెల్ స్కీంలో భాగంగా శ్రీశైలం నుంచి దేవరకొండ వైపు వెళ్లే టన్నెల్ 14 కిలోమీటర్ ఇన్లెట్ వద్ద (దోమలపెంట దగ్గర) సి పేజ్ ను పూడ్చివేసిన కాంక్రీట్ సెగ్మెంట్ స్లిప్ అవడంవల్ల ప్రమాదం జరిగిందని ఈ సందర్భంగా మంత్రి ఒక ప్రకటనలో తెలిపారు. టన్నెల్ వద్ద పైకప్పు కూలి పలువురికి గాయాలైన సమాచారం అందిన వెంటనే సంబంధిత శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తో మాట్లాడి అధికారులను అప్రమత్తం చేసినట్లు తెలిపారు.

## వెంటనే ఏపీలో రిపోర్ట్ చేయండి ఐపీఎస్ ఆఫీసర్లకు ఆదేశం

**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి ఫిబ్రవరి 22,** తెలంగాణలో కీలక బాధ్యతలు నిర్వహిస్తున్న ముగ్గురు ఐపీఎస్‌లకు కేంద్ర హోం శాఖ షాకిచ్చింది. ప్రస్తుతం ఉన్న పోస్టుల నుంచి రిలీవ్ చేస్తూ.. 24 గంటల్లోగా ఏపీలో రిపోర్ట్ చేయాలని ఆదేశాలు జారీ చేసింది. ఆ ముగ్గురు ఐపీఎస్‌లు ఎవరంటే.. అంజనీ కుమార్, అభిలాష బిస్త్, అభిషేక్ మహంతి. ఈ ముగ్గురిని వెంటనే రిలీవ్ చేయాలని హోం శాఖ ఆదేశాలిచ్చింది. డీజీ అంజనీ కుమార్ ఏపీ క్యాడర్ ఐపీఎస్ అధికారిగా ఉన్నారు. ఆయన తెలంగాణ డీజీపీగా కూడా గతంలో పనిచేశారు. అభిషేక్ మహంతి ప్రస్తుతం కరీంనగర్ సీపీగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. అభిలాష బిస్త్ తెలంగాణ స్టేట్ పోలీస్ అకాడమీ డైరెక్టర్‌గా వ్యవహరిస్తున్నారు. అంజనీ కుమార్, అభిలాష బిస్త్ డీజీ ర్యాంక్‌లో ఉండగా, అభిషేక్ మహంతి ఎస్పీ ర్యాంక్‌లో కొనసాగుతున్నారు.ఈ ముగ్గురికి కేవలం 24 గంటల సమయం మాత్రమే ఇచ్చిన కేంద్ర హోం శాఖ వెంటనే ఏపీ ప్రభుత్వానికి రిపోర్ట్ చేయాలని ఆదేశాలిచ్చింది. అయితే ఈ ఆదేశాలపై ఐపీఎస్‌లు కొంత సమయం కావాలని కోరే అవకాశం ఉంది. మూడు నెలల క్రితం ముగ్గురు ఐఏఎస్ అధికారులను ఇలాగే బదిలీ చేసింది కేంద్ర ప్రభుత్వం. తాజాగా ఈ ముగ్గురు ఐపీఎస్‌లకు షాక్ ఇచ్చింది. తెలంగాణ ఏర్పాటైనప్పటి నుంచి వీళ్లు ఇక్కడే ఉన్నారు. రాష్ట్ర విభజన జరిగిన సమయంలో ఈ ముగ్గురిని కూడా కేంద్రం ఏపీకి అలాట్ చేసింది. కానీ, ఆ నిర్ణయాన్ని వీరు ముగ్గురు సవాల్ చేస్తూ క్యాట్‌ని ఆశ్రయించారు. అక్కడ వీరి అలాట్‌మెంట్‌కు సంబంధించిన వాదనలు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి.

## మళ్లీ దడ పుట్టిస్తున్న చైనా

బీజింగ్, ఫిబ్రవరి 22, చైనా రూపొందించిన రోబో డాగ్, డ్రోన్ మధ్య పోరాట వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయింది. ఇప్పుడు చైనా సైన్యం చేసిన విన్యాసాలు దానికి మరింత ఊతం ఇచ్చాయి. గురువారం(ఫిబ్రవరి20) చైనా పీపుల్స్ లిబరేషన్ ఆర్మీ (ఖఒం) న్యూక్లియర్, బయోలాజికల్ అండ్ కెమికల్ డిఫెన్స్ డ్రిల్‌లో లు, రోబోటిక్ డాగ్‌లను ప్రదర్శించారు. చైనా ఇప్పుడు ఇలాంటి రోబోటిక్ కుక్కలపై దృష్టి సారించింది. రక్షణ రంగంలో ముందుకు సాగడంతో పాటు సైన్యాన్ని బలోపేతం చేసే దిశగా దీనిని ఒక పెద్ద అడుగుగా అభివర్ణిస్తున్నారు.రోబోటిక్ డాగ్‌లు శత్రువులను ఎదుర్కోవడానికి వ్యూహాన్ని మెరుగుపరుస్తాయి. సైనికుల బలిదాన ప్రమాదాన్ని తగ్గిస్తాయి. గత సంవత్సరం కూడా, చైనా తన సైన్యంలో భాగమైన రోబోటిక్ కుక్క లక్షణాలను పరిచయం చేసింది. అవి ఎలా పనిచేస్తాయో తెలుసా, చైనీయులకు ఎన్ని రకాల రోబోటిక్ కుక్కలు ఉన్నాయి, చైనా, కంబోడియా మధ్య ఉమ్మడి సైనిక విన్యాసాల వీడియో విడుదలైంది. రోబో డాగ్ సామర్థ్యాలను వీడియోలో చూపించారు. సరళంగా చెప్పాలంటే, శత్రువుల ఇళ్లలోకి ప్రవేశించి వారిపై దాడి చేయగల సైనికులకు ప్రత్యామ్నాయంగా రోబోట్ కుక్కలను తయారు చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. నష్టం జరిగితే తక్కువగా ఉంటుంది. చైనా ఇప్పుడు టెక్నాలజీ సహాయంతో తన సైన్యాన్ని బలోపేతం చేసుకుంటోంది. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం కలిగిన మానవరహిత వైమానిక వాహనాలు, రోబోట్ కుక్కలు దీనికి ఉదాహరణలు.చైనా రోబో కుక్కలు నడవగలవు. పరుగెత్తవచ్చు. దూకవచ్చు, అడుగడుగునా అడుగులు వేయవచ్చు. అవసరమైనప్పుడు దూకవచ్చు కూడా. అవి అస్సాల్ట్ రైఫిళ్లను కూడా సమర్థవంతంగా నిర్వహిస్తారు. చైనా సైన్యంలో రెండు రకాల రోబో కుక్కలు ఉన్నాయి. మొదటి కుక్క మరింత శక్తివంతమైనది. దీనికి అస్సాల్ట్ రైఫిల్ అమర్చారు. 50 కిలోల బరువున్న ఈ కుక్క తన లక్ష్యాన్ని ట్రాక్ చేస్తున్నప్పుడు తన దిశను కూడా మార్చుకుంటుంది. దాని లక్ష్యం దాని స్థానాన్ని మారుస్తుందని అనుకుందాం. అప్పుడు అది తన స్థానాన్ని మార్చుకుంటూనే తన లక్ష్యాన్ని గురి చూస్తుంది. రెండవ రోబో కుక్క బరువు 15 కిలోలు. దీనిని శత్రువుపై నిఘా పెట్టడానికి, కొన్ని నిర్దిష్ట విషయాలను గుర్తించడానికి ఉపయోగించవచ్చు.ఈ రోబోటిక్ కుక్కలను చైనీస్ స్టార్టప్ కంపెనీ యూనిట్రీ రోబోటిక్స్ అభివృద్ధి చేసిందని అనేక మీడియా నివేదికలలో పేర్కొన్నారు. అయితే, ఆ కంపెనీ దానిని చైనా పీపుల్స్ లిబరేషన్ ఆర్మీకి సరఫరా చేయడానికి నిరాకరించింది. ఈ రోబోటిక్ కుక్కలను ఎక్కడి నుండి తీసుకువస్తున్నారో చైనా సైన్యం కూడా స్పష్టం చేయలేదు.గత సంవత్సరం గోల్డెన్ డ్రాగన్ 2024 వ్యాయామంలో కూడా వీటిని ప్రదర్శించారు. ఈ సైనిక విన్యాసాలను చైనా, కంబోడియా సంయుక్తంగా 2024 మే 16 నుండి 30 వరకు నిర్వహించాయి. ఈ శిక్షణలో, చైనా సైన్యం తన బలాన్ని ప్రదర్శించింది. భూమిపై, ఆకాశంలో తన ఆధునిక ఆయుధాలను మోహరించింది. ఇప్పుడు మరోసారి చైనా రోబోటిక్ కుక్క వార్తల్లో నిలిచింది. గత నెలలో వైరల్ అయిన ఒక వీడియోలో, కుక్క డ్రోన్‌ను లక్ష్యంగా చేసుకుని దాడి చేస్తున్నట్లు కనిపించింది. ఈ వీడియోపై నెటిజన్లు రకరకాలుగా కామెంట్స్ చేస్తున్నారు.

## హైదరాబాద్ లో రోజు రోజుకీ కొత్త మోసాలు

**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి ఫిబ్రవరి 22** హైదరాబాద్ లో రోజు రోజుకీ కొత్త మోసాలు బయటపడుతున్నాయి. ఎవరూ అమాయకంగా కనిపిస్తారో వారిని ఇట్టే మోసం చేస్తారు. భాగ్యనగరంలో రకరకాల మోసాలు చూస్తుంటాం. ఆన్ లైన్ లో మోసాలు, ఫ్లిప్ కార్ట్, అమెజాన్ పేరు వాడుకుని చాలా రకాలుగా ప్రజలను మోసం చేస్తుంటారు. తాజాగా ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహిస్తున్న వారిని మై ఫ్రూట్ బాక్స్ పేరుతో మోసం చేసిన ఘటన హైదరాబాద్, బోరబండలో చోటుచేసుకుందిమార్నింగ్ బ్రేక్ ఫాస్ట్, మధ్యాహ్నం లంచ్, రాత్రి డిన్నర్ కు వివిధ పండ్లను సప్లై చేస్తామని ఆన్ లైన్ లో ప్రమోషన్ కూడా చేయించారు. ఫ్రూట్ బౌల్ కు రూ.3000, మినీ ఫ్రూట్ బౌల్ కు రూ.1500 వరకు ఛార్జ్ చేస్తున్నారు. డబ్బులచెల్లించిన తర్వాత ఫ్రూట్ డెలివరీ చేయకుండా ముఖం చాటేస్తున్నారు. ఇప్పటికే ఇలా చాలా మంది మోసపోయారు.కాల్ చేస్తే లిఫ్ట్ చేయడం లేదన్న కస్టమర్స్ లబోదిబోమంటున్నారు. ఆఫీస్ కు వెళ్లి అడిగితే కేసు పెడుతున్నారని కస్టమర్స్ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మై ఫ్రూట్ బాక్స్ వల్ల 1600 మందికి పైనే మోసపోయారని తెలుస్తోంది. మై ఫ్రూట్ బాక్స్ నడిపే వారిని కఠినంగా శిక్షించాలని కస్టమర్స్ అధికారులను వేడుకుంటున్నారు.బోరబండ, శ్రీనగర్ కాలనీలో ఓ కస్టమర్ మోసపోయాడు. ఫేస్ బుక్, ఇన్ స్టాగ్రామ్, యూట్యూబ్ లల్లో చూసి తాము ఆర్డర్ పెట్టామని వాపోయాడు. ఆర్డర్ పెట్టి వారం రోజులు అవుతుందని.. డబ్బులు చెల్లించే వరకు స్పందించారని.. చెల్లించాక వాళ్లు అందుబాటులో లేరని ఆవేదన వ్యక్తం చేశారు. ఇన్ స్టాగ్రామ్ చూసి రూ.3000 డబ్బులు పే చేశానని మరో బాధితుడు వాపోయాడు. ఆ తర్వాత డబ్బులే చెల్లించలేదని.. కనీసం అందుబాటులో లేరని బాధిత వ్యక్తి ఆవేదన వ్యక్తం చేశాడు. వారికి వందల సార్లు ఫోన్ చేశామని అయినప్పటికీ స్పందించలేదని వాపోయారు.

# కూలిన ఎస్ఎల్బీసీ టన్నెల్

నల్గోండ ప్రజాబలం ప్రతినిధి ఫిబ్రవరి 22ఎస్-ఎల్బీసీ టన్నెల్ వద్ద జరిగిన ప్రమాదంపై తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. టన్నెల్ వద్ద 14వ కిలోమీటర్ వద్ద పైకప్పు కూలడంతో అందులో పనిచేస్తున్న వారు పలువురికి గాయాలయ్యాయి. ఎస్ఎల్బీసీ ప్రమాదంపై సమాచారం అందిన వెంటనే అధికారులను సీఎం రేవంత్ రెడ్డి అప్రమత్తం చేశారు. జిల్లా కలెక్టర్, నాగర్‌కర్నూల్ ఎస్పీ, అగ్నిమాపక శాఖ, ఇరిగేషన్ విభాగం అధికారులు వెంటనే అక్కడికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టాలని సీఎం రేవంత్ ఆదేశించారు. సీఎం ఆదేశాలతో ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఇరిగేషన్ సలహాదారు ఆదిత్య నాథ్ దాస్, కొందరు అధికారులు ప్రత్యేక హెలికాప్టర్ లో ప్రమాదం జరిగిన ఎస్ఎల్బీసీ టన్నెల్ ప్రాంతానికి బయలుదేరారు. శ్రీశైలం ఎడమ గట్టు కాలువ సొరంగంలో శనివారం ఘోర ప్రమాదం జరిగింది. ఎస్ఎల్బీసీ టన్నెల్ శ్రీశైలం ఎడమవైపు సొరంగం వద్ద 14వ కిలోమీటర్ నుంచి 3 మీటర్ల మేర పైకప్పు కూలిపోయింది. కొందరు టన్నెల్ లో చిక్కుకుపోయారని సమాచారం. వారిని రక్షించేందుకు సహాయక చర్యలు చేపట్టారు. నేటి ఉదయం 8.30 గంటలకు ప్రమాదం జరిగినట్లు తెలుస్తున్నది. దాదాపు ఐదేళ్ల విరామం తర్వాత ఫిబ్రవరి 18న టన్నెల్ తవ్వకం పనులు ప్రారంభమయ్యాయి.త్వరగా పూర్తి చేయాలనే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం ఇటీవల పనులు తిరిగి ప్రారంభించింది. ఎస్ఎల్బీసీ ఎడమవైపు సొరంగం వద్ద 4 రోజుల కిందట మళ్లీ పనులు మొదలయ్యాయి. శనివారం ఉదయం పనులు కొనసాగుతుండగా దోమలపెంట సమీపంలో టన్నెల్ కూలిపోవడంతో ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. సమాచారం అందుకున్న అధికారులు ప్రమాదం జరిగిన టన్నెల్ వద్దకు వెళ్లి పరిశీలిస్తున్నారు.

ఎస్ఎల్బీసీ టన్నెల్ ప్రాజెక్టు కథేంటీ..

నల్లగొండ జిల్లాకు సాగునీరు, తాగు నీరు అందించేందుకు ఎస్ఎల్బీసీ సొరంగం ప్రాజెక్టుకు రూపకల్పన చేశారు. దివంగత సీఎం వైఎస్సార్ హయాంలో 2005లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఈ ప్రాజెక్టు పనులు చేపట్టారు. ఐదేళ్ల కాలంలో ఎస్ఎల్బీసీ టన్నెల్ పనులు పూర్తి చేయాలని ప్రభుత్వం భావించింది. శ్రీశైలం ప్రాజెక్టు నుంచి నల్లగొండకు కృష్ణా జలాలు 30 టీఎంసీలు తరలించాలని ఈ సొరంగం పనులకు శ్రీకాం చుట్టారు. గతంలో టన్నెల్ బోరింగ్ మిషన్‌తో ాఒఃఅ సొరంగం తవ్వకాలు చేపట్టగా ఏదో కారణంతో పనులు ఆగుతున్నాయి. కొన్నిసార్లు సాంకేతిక సమస్యలు, కొన్నిసార్లు వరదలతో పనులు వాయిదా పడుతూ వచ్చాయి.ఇన్ లెట్, అవుట్ లెట్ సొరంగాలు కలిపి మొత్తం 44 కిలోమీటర్లు తవ్వాల్సి ఉండగా.. 34 కిలోమీటర్ల పనులు పూర్తయయాయి. మిగిలిన 9.5 కిలోమీటర్ల సొరంగం పనులు పూర్తి చేయాలని ఇటీవల తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. 2026 జూన్ వరకు పనులు పూర్తిచేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ప్రాజెక్టు అంచనా ఖర్చు రూ.4,637కు పెంచగా.. ఇందులో రూ.2646 కోట్లు ఖర్చు పెట్టారు. ఈ పనులు పూర్తయితే 200 పైగా గ్రామాలకు తాగునీరుతో పాటు 3.41 లక్షల ఎకరాలకు సాగునీరు అందనుంది.

నిధుల లేమే ప్రధాన సమస్య

ాఒఃఅ సొరంగంలో 14వ కిలోమీటర్ దగ్గర ప్రమాదం జరిగింది. పైకప్పు 3 మీటర్ల మేర కుంగిపోయిన ఘటనలో? కొందరు కార్మికులు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. వారిని వెంటనే ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఘటనా స్థలానికి చేరుకున్న ఇరిగేషన్ అధికారులు? ప్రమాదానికి గల కారణాలు విశ్లేషిస్తున్నారు. ప్రమాదంపై మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కూడా ఆరా తీశారు. కొన్నేళ్లుగా ఆగిపోయిన ాఒఃఅ సొరంగం పనులు? తిరిగి 4 రోజుల కిందటే ప్రారంభమయ్యాయి. ఈలోపే పైకప్పు కూలిపోవడంతో? దానికి కారణాలేంటో అధికారులు తెలుసుకుంటున్నారు. అయితే ఈ ప్రమాద సమయంలో 50 మంది వరకు టన్నెల్లో ఉన్నట్లు తెలుస్తోంది. అందులో ఏడుగురు ఆచూకీ తెలియాల్సి ఉందని సిబ్బంది చెబుతున్నారు శ్రీశైలం నుంచి సొరంగం మార్గం ద్వారా నల్గొండ జిల్లాకు సాగు, తాగు నీరు అందించాలనే లక్ష్యంతో 2005లో అప్పటి సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో శ్రీశైలం సొరంగం మార్గం పనులు మొదలయ్యాయి. 16 ఏళ్లు పైనే అవుతున్నా ఇంకా ఈ పనులు పూర్తి కాలేదు. మరో 10 కిలోమీటర్లు ాఒఃఅ సొరంగం పనులు పూర్తి చేయాల్సి ఉంది. ఈ ప్రాజెక్టు పూర్తయితే 30 టీయంసీల నీటిని తరలించి నల్గొండ జిల్లాలో మూడు లక్షల ఎకరాలకు సాగునీరు, 516 ఫ్లోరైట్ పీడిత గ్రామాలకు కృష్ణా జలాలను అందించేలా ఈ ప్రాజెక్టును డిజైన్ చేశారు.ాఒఃఅ ప్రాజెక్టులో భాగంగా 44 కిలోమీటర్ల మేర ఇన్‌లెట్, ఔట్‌లెట్ సొరంగాలను తవ్వే పనులు కొన్నేళ్లుగా సాగుతున్నాయి. ఇప్పటికే 34 కిలోమీటర్లకు పైగా సొరంగం పనులు పూర్తికాగా.. ఇంకా 9.5 కిలోమీటర్లకు పైగా తవ్వాల్సి ఉంది. ఈ పనుల కోసం 4 వేల 600 కోట్లకుపైగా నిధులు విడుదల చేయాలని నిర్ణయించిన తెలంగాణ ప్రభుత్వం.. ఇటీవలే గ్రీన్‌ఛానెల్ కింద తొలివిడతగా 2 వేల 200 కోట్లు విడుదల చేసింది. టన్నెల్ బోరింగ్ మిషన్‌తో 4 రోజుల కిందటే పనులు తిరిగి ప్రారంభించారు. ఈలోపే ఈ ప్రమాదం జరిగింది.2005లో ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం.. ాఒఃఅ ప్రాజెక్టు నిర్మాణానికి 2 వేల 200 కోట్లతో పరిపాలనా అనుమతులు జారీ చేసింది. 60 నెలల్లో పనులు పూర్తి చేసి నల్లగొండ జిల్లాకు 30 ఎఓఅల నీటిని తరలించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ జలాల ద్వారా 3 లక్షల 41 వేల ఎకరాలకు సాగునీరు, 200 గ్రామాలకు తాగునీరు ఇవ్వాలని భావించింది. కానీ? టన్నెల్ తవ్వకం పనులు మొదలయ్యాక అనేక సాంకేతిక సమస్యలు, వరదల కారణంగా పనులు చాలా ఆలస్యంగా జరుగుతున్నాయి. ఓవైపు టన్నెల్ బోరింగ్ మిషన్ పాడైపోవడం, ఃఖీూ ప్రభుత్వం వచ్చాక ాఒఃఅకి నిధులు విడుదల చేయపోవడంతో? పనులు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక? ప్రత్యేక శ్రద్ధ తీసుకుని ాఒఃఅ పనులను ప్రారంభించింది.

# ఏపీపీఎస్సీ గ్రూప్ పరీక్ష వాయిదా...?

విజయవాడ, ఫిబ్రవరి 22ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం లేఖ రాసిన వేళ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ కీలక నిర్ణయం తీసుకునే ఛాన్స్. అన్ని వర్గాల నుంచి వస్తున్న మేరకు ఆదివారం జరిగే గ్రూప్2 పరీక్షలను వాయిదా వేసేందుకు ఓకే చెప్పినట్టు తెలుస్తోంది. కాసేపట్లో దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన రానుంది. ఆంధ్రప్రదేశ్‌లో గ్రూప్ 2 అభ్యర్థులకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. మూడు రోజుల నుంచి వివిధ వర్గాల నుంచి వస్తున్న అభ్యర్థన మేరకు తప్పుల సవరణ, పరీక్ష నిర్వహణపై పునరాలోచించాలని ఏపీపీఎస్సీకి లేఖ రాసింది. వచ్చే నెలలో కోర్టు విచారణ కూడా ఉన్నందున పరీక్ష వాయిదా వేయాలని సూచించింది. ఆదివారం జరగనున్న గ్రూప్2 ఎగ్జామ్‌పై మూడు రోజులుగా తీవ్ర వివాదానికి కారణమైంది. ఎప్పటి నుంచో వివాదం ఉన్నప్పటికీ పరీక్ష దగ్గర పడటంతో వివాదం ముదిరింది. ఇందులో రోస్టర్ విధానంలో తప్పులు ఉన్నాయని, పోస్టింగ్ సమయంలో ఇబ్బందులు వస్తాయని అభ్యర్థులు నోటిఫికేషన్ వచ్చినప్పటి నుంచి ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వాటిని సరి చేసిన తర్వాత పరీక్ష పెట్టాలని డిమాండ్ చేస్తున్నారు.

ఏంటీ సమస్య?

ఏదైనా ప్రభుత్వ నోటఫికేషన్ విడుదల చేస్తే కచ్చితంగా అందులో వివిధ కమ్యూనిటీలకు పోస్టులు కేటాయించాలి. గత నోటిఫికేషన్లు, భర్తీ అయిన పోస్టులు ఆధారంగా రోస్టర్ విధానంలో ఈపోస్టుల కేటాయింపు ఉంటుంది. దీని ఆధారంగానే అభ్యర్థుల ఎంపిక ఉంటుంది. ఆయితే 2023లో వేసిన గ్రూప్ 2 నోటిఫికేషన్‌లో ఆ విధానంలోనే తప్పులు జరిగాయి. కులాల వారీగా పోస్టుల కేటాయింపు సరిగా జరగలేదని అభ్యర్థుల్లో ఆందోళన వ్యక్తం చేశారు. రోస్టర్ విధానంలో పోస్టులు డివిజన్ సరిగా చేయకుండా నోటిఫికేషన్ ఇవ్వడమేంటని అప్పట్లోనే అభ్యంతరం వ్యక్తం చేశారు. ఇవేమీ పట్టించుకోని వైసీపీ ప్రభుత్వం గత ఫిబ్రవరిలో ప్రిలిమ్స్ పరీక్ష పూర్తి చేసింది. అందులో దాదాపు 92వేల మందికిపై అభ్యర్థులు మెయిన్స్‌కు సెలెక్ట్ అయ్యారు. కీలకమైన ఆఖరి దశ పరీక్ష కాబట్టి ఈ పరీక్ష అయ్యేలోపు రోస్టర్ విధానంలో ఉన్న తప్పులు సరిచేయాలని అభ్యర్థించారు. అయినా ప్రభుత్వ వారి ఆందోళన పట్టించుకోలేదు. దీంతో కోర్టును ఆశ్రయించారు. కోర్టులో విచారణ సాగడం, మరోవైపు ఎన్నికల నోటిఫికేషన్ రావడంతో పరీక్ష వాయిదా పడుతూ వచ్చింది. కోర్టులో దీనిపై విచారణ సాగుతున్న టైంలోనే ఏపీపీఎస్సీ డేట్ ప్రకటించింది. ఫిబ్రవరి 23న మెయిన్స్ పరీక్ష ఉంటుందని వెల్లడించింది. దీంతో అభ్యర్థులు కోర్టులో మరిన్ని పిటిషన్లు వేశారు. విచారణ సాగుతున్న టైంలో పరీక్ష ఎలా పెడతారంటూ వాయిదా వేయాలని అభ్యర్థించారు. దీన్ని విచారణకు స్వీకరించిన ఏపీ హైకోర్టు పరీక్ష వాయిదా వేసేందుకు అంగీకరించలేదు. కోర్టులో ఎదురుదెబ్బ తగలడంతో అభ్యర్థులంతా ప్రత్యక్ష ఆందోళనలకు దిగారు. ప్రభుత్వంపై ఒత్తిడి పెంచారు. రోస్టర్ విధానం సరిగా లేకుంటే వెనుకబడిన కులాలు నష్టపోతాయని రిక్వస్ట్ చేశారు. దీంతో ప్రభుత్వం స్పందించి పరీక్ష వాయిదా వేయాలని నిర్ణయించింది. వెంటనే ఏపీపీఎస్సీకి లేఖ రాసింది. మార్చి 11న కోర్టులో విచారణ ఉన్నందున, రోస్టర్‌లో తప్పులు సరి చేసేందుకు పరీక్ష వాయిదా వేయాలని రిక్వస్ట్ చేసింది.

# సజ్జనార్ సార్... సారీ... ఇంకెప్పుడు చేయను

హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి ఫిబ్రవరి 22నాని సారీ చెప్పాడు. ఇకపై అలాంటి పనులు చేయనంటూ ప్రామిస్ కూడా చేశాడు. అంతేకాదు తన ఫాలోవర్స్ తో పాటు, తెలంగాణ ఆర్టీసీ ఎండీ సజ్జనార్ కు సైతం తనను క్షమించాలని వేడుకున్నాడు. అసలేం జరిగిందంటే..సీనియర్ ఐపీఎస్ అధికారి, తెలంగాణ ఆర్టీసీ ఎండీ సజ్జనార్ తన ట్విట్టర్ ఖాతా ద్వారా బెట్టింగ్ యాప్ లను ప్రమోట్ చేస్తున్న వారి భరతం పడుతున్న విషయం తెలిసిందే. తక్కువ కాలంలో డబ్బులు సంపాదించవచ్చని పలువురు సోషల్ మీడియా ద్వారా ప్రచారం చేస్తున్న నేపథ్యంలో, అమాయకులైన ప్రజలను అప్రమత్తం చేసేందుకు సజ్జనార్ పలు వీడియోలను పోస్ట్ చేస్తున్నారు. ఎందరో ఆన్లైన్ బెట్టింగ్ యాప్ ల దారుణాలకు బలైన ఘటనలు సైతం ఉన్నాయి. అటువంటి వారిని అప్రమత్తం చేసేందుకు సజ్జనార్ బెట్టింగ్ యాప్ లను ప్రమోట్ చేస్తున్న వారిని పలుమార్లు హెచ్చరించారు.ఈ నేపథ్యంలోనే బెట్టింగ్ యాప్ లను ప్రమోట్ చేస్తున్న ఇన్ఫ్లూయెన్సర్ల వీడియోలను పోస్ట్ చేస్తూ ఇటువంటి ప్రకటనల పట్ల తస్మాత్ జాగ్రత్త అంటూ సజ్జనార్ ప్రజలను చైతన్య పరుస్తున్నారు. తాజాగా వైజాగ్ కు చెందిన మత్స్యకారుడు నాని విడుదల చేసిన ఓ బెట్టింగ్ ప్రమోషన్ కు చెందిన వీడియోను ఆయన ఎక్స్ ఖాతా ద్వారా ట్వీట్ చేశారు. ఇలాంటి మోసాల పట్ల యువత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. దీనితో వైజాగ్ నానికి పలువురు బ్యాడ్ కామెంట్స్ చేయడంతో పాటు, ఇటువంటి వాటిని ప్రచారం చేసి యువతను దెబ్బతీయొద్దంటూ కోరారు.సజ్జనార్ లాంటి పోలీసు అధికారి వీడియో పోస్ట్ చేయడంతో నానిపై నెటిజన్ల నుండి విమర్శల వర్షం కురిసింది. ఈ నేపథ్యంలో నాని ఓ వీడియోని విడుదల చేశాడు. బెట్టింగ్ యాప్ లను ప్రమోషన్ చేసి తాను తప్పు చేశానని నాని ఒప్పుకున్నాడు. తాను చదువుకోలేదని, ఉన్నత చదువులు చదివిన వారు కూడా ప్రమోట్ చేసే విధానం చూసి మోస పోయానన్నాడు. ఇలాంటి ప్రమోషన్స్ చేయడాన్ని తాను తప్పుగా భావిస్తున్నట్లు వీడియో విడుదల చేశాడు. ఇకనుండి బెట్టింగ్ యాప్ లను ప్రమోట్ చేయనని చెప్పుకొచ్చాడు.తనను ఫాలో అవుతున్న ఫాలోవర్స్ ను మోసం చేయడం తప్పుగా భావించానని, సరైన సమయంలో పోలీస్ అధికారి సజ్జనార్, తనను అప్రమత్తం చేశారని నాని అన్నాడు. ఎంతో మంది అమాయకుల ప్రాణాలను బలి తీసుకుంటున్న ఆన్లైన్ బెట్టింగ్ యాప్లను ఇక నుండి తాను ప్రమోట్ చేయనని ప్రకటించాడు. అంతేకాకుండా సోషల్ మీడియా ఫాలోవర్స్ కు సారీ చెబుతూ నాని ఆవేదనకు గురయ్యాడు.

నాని విడుదల చేసిన వీడియోను సజ్జనార్ పోస్ట్ చేసి బెట్టింగ్ యాప్ ల ప్రమోషన్ చేయనంటూ ప్రకటించడంపై అభినందిస్తూ.. మిగిలిన సోషల్ మీడియా ఇన్ఫ్లూయెన్సర్లు మారకుంటే చట్ట ప్రకారం చర్యలు తప్పవని సజ్జనార్ హెచ్చరించారు. ఎందరో అమాయకులు బెట్టింగ్ యాప్ లకు బలవుతున్న పరిస్థితులలో, సజ్జనార్ స్పందిస్తూ.. యువతను చైతన్య పరచడంపై నెటిజన్స్ అభినందనలు తెలుపుతున్నారు.

# చంద్రబాబు చేతిలో రేవంత్ కీలు బొమ్మ

నిజామాబాద్ ప్రజాబలం ప్రతినిధి ఫిబ్రవరి 22బనకచర్ల ప్రాజెక్టు వెనుక కుట్ర దాగి ఉందని, ప్రజా భవన్ లో ఇరు రాష్ట్రాల సీఎంల సమావేశం తర్వాత చంద్రబాబు ప్రకటన చేశారని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆరోపించారు. నిజామాబాద్ పసుపు మార్కెట్ యార్డును ఎమ్మెల్సీ కవిత సందర్శించారు. ఈ సందర్భంగా పసుపు రైతుల సమస్యలు, పసుపు ధరలను అడిగి తెలుసుకున్నారు.

అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఎమ్మెల్సీ కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇరు రాష్ట్రాల సీఎంలు ప్రజా భవన్ లో సమావేశం అనంతరం చంద్రబాబు బనకచర్ల ప్రాజెక్టు చేపడుతామని ప్రకటించారు. ఏపీ సీఎం చంద్రబాబుకు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి బ్రీఫ్ చేసిన తర్వాతనే ఈ ప్రకటన వచ్చింది.గోదావరి నుంచి 200 టీఎంసీలు తరలించడానికి ఏపీ బనకచర్ల ప్రాజెక్టు చేపడుతోంది. తెలంగాణ దగ్గరి నుంచి నీటిని ఏపీ ఎత్తుకపోతుంటే చేతకాని సీఎం రేవంత్ రెడ్డి చూస్తూ నిలబడ్డారు. ఎందుకంటే నోట్ల బ్యాగుతో దొరికిన రేవంత్ రెడ్డి జుట్టు ఏపీ సీఎం చంద్రబాబు చేతిలో ఉంది. చంద్రబాబుకు కేంద్రం మద్దతు ఉంది. అందుకే కేంద్రం, ఏపీ ఎలా చెబితే రేవంత్ రెడ్డి అలా ఆడతారు. తెలంగాణ మంచి కోరినట్లయితే చంద్రబాబు ప్రాజెక్టు ప్రతిపాదనను వ్యతిరేకిస్తూ కేంద్రానికి లేఖ ఎందుకు రాయడం లేదు. రాష్ట్రానికి నష్టం జరుగుతుందని తెలిసినా కాంగ్రెస్ ప్రభుత్వం కోర్టుల్లో కేసులు వేయకపోవడంతో అనుమానాలు నిజమయ్యాయి. ఆనాడు ఏపీ ప్రాజెక్టులు చేపడితే, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ వ్యతిరేకిస్తూ కేంద్రానికి లేఖలు రాశారు. రేవంత్ రెడ్డికి తెలంగాణ రైతుల కంటే చంద్రబాబుపై ఎక్కువ ప్రేమ ఉందా ? ఈ విధంగా గురుదక్షిణ చెల్లించుకుంటున్నారా ?. రాష్ట్ర రైతుల ఉసురు తీసి గోదావరి, కృష్ణా జలాలు ఏపీకి ఇచ్చి గురుదక్షిణ చెల్లించుకుంటున్నారా ?. తక్షణమే సీఎం రేవంత్ రెడ్డి కేంద్రానికి రాయాలి. అవసరమైతే కోర్టుకు వెళ్లి బనకచర్ల ప్రాజెక్టును ఆపే ప్రయత్నం చేయాలి. కేంద్రం నామమాత్రంగా పసుపు బోర్డు ఏర్పాటు ఏర్పాటు అంటూ గెజిట్ జారీ చేసింది. ఆ పసుపు బోర్డుకు చట్టబద్ధత లేదు. కనుక పసుపు ధరలు పడిపోయే అవకాశం ఉంది. ఒకవేళ పసుపు బోర్డుకు చట్టబద్ధత ఉంటే బయటి దేశాల నుంచి నాసిరకం పసుపు దిగుమతులు తగ్గుతాయి. స్థానిక రైతుల పసుపునకు మంచి రేటు లభిస్తుంది. నాలుగైదు రోజులు ఎదుచూసినా పసుపు కొనడం లేదు. సిండికేట్ గా మారి పసుపు ధర తగ్గిస్తున్నారు. ఎంత నాణ్యత ఉన్నా పసుపునకు ధర లభించడం లేదు. రేవంత్ రెడ్డి, రాహుల్ గాంధీ పసుపునకు 12 వేల కనీస ధర కల్పిస్తామని హామీ ఇచ్చారు. దాని కంటే తక్కువ ధర ఉంటే బోనస్ రూపంలో మిగతా డబ్బును ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. పసుపుకు తక్షణమే బోనస్ ప్రకటించాలని మా డిమాండ్. పసుపు బోర్డుకు చట్టబద్ధత కల్పించడంతో పాటు, కనీస మద్ధతు ధర ఇచ్చే వరకు బీఆర్ఎస్ పోరాటం చేస్తుంది. మార్చి 1వ తేదీలోపు పసుపు పంటకు బోనస్ ప్రకటించకపోతే జిల్లా కలెక్టరేట్ ను దిగ్బంధిస్తాం' అని ఎమ్మెల్సీ కవిత హెచ్చరించారు.

రేవంత్ రెడ్డి సీఎం కావడం తెలంగాణ ఖర్మ

తనపై చేసిన వ్యాఖ్యలకు సీఎం రేవంత్ రెడ్డికి ఎమ్మెల్సీ కవిత కౌంటర్ ఇచ్చారు. 'ఆఖరికి సుప్రీంకోర్టు మొట్టికాయలు వేసినా రేవంత్ తీరు మారలేదని, తనపై కామెంట్స్ చేయవద్దని కోర్టు చీవాట్లు పెట్టినా తనపై మాట్లాడుతూనే ఉన్నారని కవిత ప్రస్తావించారు. సుప్రీం కోర్టు తిట్టిన మొట్టమొదట సీఎం రేవంత్ రెడ్డి కావడం తెలంగాణకు పట్టిన ఖర్మ. నేను రేవంత్ రెడ్డిలా మాట్లాడి నా స్థాయిని తగ్గించుకోలేను. నోరుంది కదా అని, ఆయనలా మాట్లాడలేనని' కవిత వ్యాఖ్యానించారు.

# లిఫ్ట్ లో ఇరుక్కున్న చిన్నారి మృతి

హైదరాబాద్, ఫిబ్రవరి 22 న్న రెండున్నర గంటల రెస్క్యూ ఆపరేషన్ నిర్వహించి ఆ బాలుడిని లిఫ్ట్ లో నుండి బయటకు తీశారు. కానీ మృతువు మాత్రం బాలుడిని వెంటాడి దరికి చేరింది. అభం శుభం తెలియని ఆ బాలుడు.. చికిత్స పొందుతూ శనివారం తుది శ్వాస విడిచాడు. ఈ ఘటన హైదరాబాద్ లోని మాసాబ్ ట్యాంక్ శాంతినగర్ లో జరిగింది.హైదరాబాద్ లోని మాసాబ్ ట్యాంక్ శాంతినగర్ లో ఆరేళ్ల బాలుడు లిఫ్ట్ లో ఇరుక్కున్న విషయం తెలిసిందే. ఆ బాలుడిని అగ్నిమాపక సిబ్బంది సుమారు రెండున్నర గంటలకు పైగా శ్రమించి, వైద్యశాలకు తరలించారు. అనంతరం వైద్యుల సలహా మేరకు కుటుంబ సభ్యులు నీలోఫర్ వైద్యశాలకు బాలుడిని తరలించి చికిత్స అందించారు.చికిత్స పొందుతున్న బాలుడు శనివారం మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. ఆక్సిజన్ అందక బాలుడి అవయవాలు దెబ్బతినడంతో ఆరోగ్యం మరింతగా క్షీణించి మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. బాలుడు మృతి పై స్థానిక కార్పొరేటర్ ఖాసిం మాట్లాడుతూ.. బాలుడు లిఫ్ట్ లో చిక్కుకున్నట్లు సమాచారం అందుకున్న వెంటనే జీహెచ్ఎంసీ అధికారులను స్పాట్ కు పిలిపించామన్నారు. ఆ తర్వాత బాబును అతి కష్టం మీద బయటకు తీయడం జరిగిందన్నారు. అనంతరం వైద్యశాలకు తరలించగా, బాబును కాపాడే ప్రయత్నం చేశారని అయినప్పటికీ మృతి చెందడం, దురదృష్టకరమైన ఘటనగా కార్పొరేటర్ విచారం వ్యక్తం చేశారు. కాగా బాలుడు తన తాతతో కలిసి లిఫ్ట్ లో పైకి వస్తున్న క్రమంలో ఈ ఘటన జరిగినట్లు తెలుస్తోంది. బాలుడి మృతి పై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.మీ ఇంట్లో పిల్లలు ఉన్నారా.. అలాగే లిఫ్ట్ సౌకర్యం కూడా ఉందా? అయితే తస్మాత్ జాగ్రత్త అంటున్నారు అధికారులు. లిఫ్ట్ సౌకర్యం ఉన్న గృహాలలో చిన్నారుల కదలికలపై పెద్దల దృష్టి ఉండాల్సిన అవసరం ఉంది. చిన్నారులను లిఫ్ట్ లో తీసుకు వెళుతున్న క్రమంలో వారికి లిఫ్ట్ వైపుకు రాకూడదని సూచించాలి. అదే మాటలు అర్థం చేసుకొనే పిల్లలతో లిఫ్ట్ ఉపయోగించే విధానాన్ని వివరించాలి. ఇష్టారీతిన లిఫ్ట్ లో గల బటన్స్ ప్రెస్ చేయరాదని హెచ్చరించాలి. అంతేకాకుండా చిన్నారులు లిఫ్ట్ వైపు వెళ్లిన సమయంలో జరిగే అనర్థాల గురించి వారి మాటల్లోనే వివరించాలి.కొన్ని సార్లు లిఫ్ట్ లో ఉండి బయటకు వచ్చే తీరు తెలియక కూడా చిన్నారులు ఇబ్బంది పడతారు. అందుకు అర్థం చేసుకొనే వయస్సుకు చిన్నారులు వచ్చేంత వరకు వారిని లిఫ్ట్ వైపు పంపించరాదు. మనతో పాటు లిఫ్ట్ లో చిన్నారులు ఉన్నప్పుడు తప్పనిసరిగా ఒక చేతితో వారిని పట్టుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. లేనియెడల లిఫ్ట్ లో ఏదైనా లోపం తలెత్తితే చిన్నారికి తీవ్ర గాయాలయ్యే అవకాశాలు ఉంటాయి.చాలా వరకు లిఫ్ట్ సౌకర్యం ఉన్న గృహాలలో పదే పదే చిన్నారుల ఆనందం కోసం లిఫ్ట్ లో రాకపోకలు సాగిస్తుంటాం. అలాంటి అలవాటుతో పెద్దల పర్యవేక్షణ లేని సమయంలో చిన్నారులు లిఫ్ట్ లోకి వెళ్లే ప్రమాదం పొంచి ఉంది. ఆటో మేటిక్ లిఫ్ట్ సౌకర్యం ఉన్న సమయంలో చిన్నారులు లిఫ్ట్ లో చిక్కుకున్నా అవి ఎక్కడో ఒక చోట ఆగిపోయే పరిస్థితి ఉంటుంది. కానీ ఆటోమేటిక్ లిఫ్ట్ లేని పరిస్థితుల్లో చిన్నారులపై ఓ కన్ను ఉంచాల్సిందే. శాంతినగర్ లో జరిగిన ఘటనలో ఆరేళ్ల బాలుడు మృతి చెందడం విషాదకరం. ముున్ముందు ఇలాంటి ఘటనలు జరగకుండా ఉండాలని అందరం కోరుకుందాం.

# పాలించే రాష్ట్రాన్ని అవమానించుకుంటారా

హైదరాబాద్, ఫిబ్రవరి 22 కాళేశ్వరం వల్ల రాష్ట్రంలో వ్యవసాయ విస్తరణ పెరిగిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. తెలంగాణ భవన్ లో కేటీఆర్ మీడియాతో మాట్లాడారు.గత 15 నెలలుగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి నేటి వరకు కాంగ్రెస్ నాయకులు మాట్లాడిందే మాట్లాడుతున్నారు. రాష్ట్రం దివాళ తీసిందని మాట్లాడే ఇలాంటి సీఎం ఎక్కడా లేరు. ఫిబ్రవరి 17న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలంగాణ స్టేట్ స్టాటిస్టకల్ అబ్‌స్ట్రాక్ట్ రిలీజ్ చేశారు. ఇందులో కొన్ని వాస్తవాలు చెప్పారు. ఇన్ని రోజులు సీఎం మాట్లాడిన అబద్ధాలను తిప్పకొడుతూ ఈ అట్లాస్ లో వాస్తవాలు తెలియజేశారు. సీఎం రేవంత్ రెడ్డి, మీ సహచరుడు భట్టి విక్రమార్క విడుదల చేసిన అట్లాస్ చదువుకోండి' అంటూ కేటీఆర్ వ్యాఖ్యానించారు.'డిప్యూట సీఎం భట్ట విక్రమార్క విడుదల చేసిన అబ్ స్ట్రాక్ట్ లో 2014లో తలసరి ఆదాయంలో తెలంగాణ పదో స్థానంలో ఉండగా.. 2022-23 నాటికి నెంబర్ వన్ స్థానంలో ఉందని పేర్కొంది. 2014లో రాష్ట్ర తలసరి ఆదాయం 1,24,00 ఉండగా.. ఇప్పుడు రాష్ట్ర తలసరి ఆదాయం 3,56,00 ఉంది. దేశ జీడీపీలో 5.1 శాతం తెలంగాణ నుంచే వస్తోంది. 2014లో రాష్ట్ర జీస్‌డీపీ రూ.5లక్షల కోట్లు ఉండగా.. ప్రస్తుతం రూ.15లక్షల కోట్లకు పెరిగింది. కాళేశ్వరం ప్రాజెక్ట్, రైతుబంధు స్కీం వల్ల రైతులకు మేలు జరిగింది' అని రిపోర్టులో ఉందని కేటీఆర్ పేర్కొన్నారుకురుమ సోదరులు, యాదవ సోదరులకు గొర్రెల పంపిణీ స్కీం ప్రారంభించి దేశంలోనే గొర్రెల సంఖ్యలో ప్రథమ స్థానం సాధించాం. 2014 నుంచి 2023 వరకు విద్యుత్ సామర్థ్యం పెరిగింది. పదేళ్ల కింద ధాన్యం ఉత్పత్తి 68లక్షల టన్నులు ఉంటే ప్రస్తుతం 2.68లక్షల ఉత్పత్తికి పెరిగింది. పాల ఉత్పత్తి, మాంసం ఉత్పత్తితో రెట్టింపు వృద్ధితో తెలంగాణ అభివృద్ధి చెందిందని మీరు విడుదల చేసిన రిపోర్టులో ఉంది' అని కేటీఆర్ తెలిపారు. ఇప్పటికైనా, సీఎం రేవంత్ రెడ్డి బుద్ధి తెచ్చుకోవాలి. పదే పదే కేసీఆర్ ను తిట్టడం మానేయాలి. ఇప్పటి వరకు రాష్ట్ర ప్రభుత్వం 22వేల కోట్లు మిత్తి మాత్రమే కట్టిందని చెప్పారు.కాంగ్రెస్ హయంలో తెలంగాణ పరిస్థితి దారుణంగా తయారైంది. ఈ సర్కార్ రాబడి కంటే ఖర్చు ఎక్కువ పెడుతోంది.

ఈ డబ్బు ఎక్కడికి పోతుంది?. ఎందుకు అప్పులు చేస్తున్నారు? రాష్ట్రంలో హైడ్రాతో రియల్ ఎస్టేట్ పడిపోయింది. కాళేశ్వరం ఎండ పెట్టడం వల్ల రాష్ట్రంలో భూగర్భ జలాలు పడిపోతున్నాయి. ఒక అభివృద్ధి చెందిన రాష్ట్రాన్ని దివాలా రాష్ట్రంగా కాంగ్రెస్ ప్రభుత్వం మారుస్తోంది. కాంగ్రెస్ పార్టీది అబద్ధాల పాలన. రాష్ట్రంలో ఆర్ఆర్ ట్యాక్స్ విధిస్తున్నారు. నేను చెప్పిన విషయాలు అబద్ధం అని చెబితే ఏం చేయడానికి అయిన నేను రెడీ' అని మాజీ మంత్రి కేటీఆర్ సవాల్ విసిరారు.

# మీలో అన్నను చూసుకుంటున్నాను!

## ప్రధాని మోదీపై భూటాన్ ప్రధాని ప్రశంసల వర్షం

న్యూఢిల్లీ ఫిబ్రవరి 22ప్రధాన మంత్రి నరేంద్ర మోదీపై భూటాన్ ప్రధానమంత్రి షెరింగ్ టోబ్గే ప్రశంసల వర్షం కురిపించారు. ప్రధాని మోదీ తనకు అన్నయ్య, గురువు లాంటి వారని పేర్కొన్నారు. న్యూఢిల్లీలో జరిగిన స్కూల్ ఆఫ్ అల్టిమేట్ లీడర్‌షిప్ కంక్లేవ్‌లో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. టోబ్గే మాట్లాడుతూ.."ఇండియా, భూటాన్ మధ్య బలమైన ఆధ్యాత్మిక బంధం ఉంది. అందులో ఒకటి బోధిసత్వుల పట్ల వారికి ఉన్న ప్రగాఢ గౌరవం. ప్రధాని మోదీ నాకు పెద్దన్న లాంటి వారు, ఆయన తన తెలివితేటలు, ధైర్యసాహసాలు, కరుణతో కేవలం పదేళ్లోనే భారత్‌ను ప్రగతి పథంలో నడిపించారు.సందేహం లేకుండా నేను మీలో ఒక అన్నను చూసుకుంటున్నాను. మీరు ఎల్లప్పుడూ నా వెన్నంటి ఉంటూ నన్ను నడిపిస్తుంటారు. ప్రధాని మోదీ నాయకత్వంలో ఇండియాలో పెద్ద సంఖ్యలో ప్రజలు పేదరికం నుంచి బయటపడ్డారు. అలాగే భారత ఆర్థిక వ్యవస్థ కూడా ఉన్నత శిఖరాలకు చేరుకుంది. మోదీ నాయకత్వంలో భారతదేశం వికసిత్ భారత్‌గా మారుతోంది. మేక్ ఇన్ ఇండియా, డిజిటల్ ఇండియా, స్వచ్ఛ భారత్ వంటివి ఇండియాకు మోదీ ఇచ్చిన బహుమతులు. నాయకత్వం అంటే బిరుదులు, పదవులు కాదు.. దార్శనికత, ధైర్యం, మార్పును ప్రేరేపించే సామర్థ్యం.నాయకత్వం అంటే పరివర్తన, సమాజాన్ని సంతోషకరమైన, సంపన్నమైన, శాంతియుతమైన భవిష్యత్తువైపు నడిపించడం. భూటాన్ దేశానికి ఇండియన్స్ నుంచి బలమైన మద్దతు, దాతృత్వం లభించింది. తమ దేశంలోని గెలెఫు మైండ్‌ఫుల్‌నెస్ సిటీ ప్రాజెక్ట్‌ను భారతీయులు సందర్శించాలి. అలాగే భూటాన్‌లో ప్రజా సేవ పరివర్తనలో తనకు ప్రధాని మోదీ వ్యక్తిగత మార్గదర్శకత్వం కావాలి" అంటూ భూటాన్ ప్రధాని టోబ్గే అన్నారు. ఆయన తన ప్రసంగాన్ని జైహింద్ అంటూ ముగించారు. టోబ్గే ప్రసంగం ముగిసిన తర్వాత ప్రధాని మోదీ, టోబ్గే ఆప్యాయంగా కౌగిలించుకున్నారు. అనంతరం ప్రధాని మోదీ మాట్లాడూత.. టోబ్గేను తన సోదరుడిగా అభివర్ణించారు.

# మిర్చి ట్రేడర్స్ తో భేటీ...

విజయవాడ, ఫిబ్రవరి 22 మిర్చి రైతుల సమస్యలపై సీఎం చంద్రబాబు స్పెషల్ ఫోకస్ చేశారు. కాసేపట్లో మిర్చి యార్డ్ అధికారులు, ట్రేడర్లతో ప్రత్యేకంగా సమావేశం కానున్నారు ముఖ్యమంత్రి. కేంద్ర ప్రభుత్వం నుంచి నుంచి అందే సహాయ, ఏపీ ప్రభుత్వం తీసుకున్న చర్యలపై వివరించనున్నారు. కాగా ఈ ఏడాది 5 లక్షల ఎకరాల్లో 12 లక్షల మెట్రిక్ టన్నుల మిర్చి ఉత్పత్తైంది. అందులో 4లక్షల మెట్రిక్ టన్నుల్ని కొనుగోలు చేశారు. ఇక మిగిలిన 8 లక్షల మెట్రిక్ టన్నుల మిర్చి పంటకు గిట్టుబాటు ధర కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోనుంది. మరోవైపు ఇప్పటికే కేంద్ర వ్యవసాయ మంత్రి, కార్యదర్శులతో చంద్రబాబు సమావేశం అయ్యారు. చర్చల తర్వాత మార్కెట్ ధర-సాగు ఖర్చుకు మధ్య తేడాను మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీం చెల్లించేందుకు కేంద్రం అంగీకరించింది. ఈ స్కీంలో సేకరించే సరుకు గరిష్ఠ పరిమితిని.. 25శాతం నుంచి 75 శాతం పెంచేందుకు ఒకే చెప్పింది. మిర్చిసాగు వ్యయాన్ని ఐకార్ నిర్ణయించిన 10వేల ధర స్థానంలో.. ఏపీ సర్కార్ ఖరారు చేసిన 11వేల 600ని పరిగణనలోకి తీసుకునేందుకు కేంద్రం సిద్ధమైంది. ఎగుమతులకు ఉన్న అడ్డంకులను తొలగించడంపై కేంద్రం ఫోకస్ చేసింది. ఢిల్లీ పర్యటనలో చంద్రబాబు చేసిన కీలక ప్రతిపాదనలకు స్పందించింది కేంద్ర ప్రభుత్వం. వ్యవసాయ మంత్రి చౌహాన్.. మిర్చి సమీక్షా సమావేశం ఏర్పాటు చేసి.. పలు నిర్ణయాలు తీసుకున్నారు. ఏపీలో మిర్చి ధరలు, మిర్చి రైతుల సమస్యపై కేంద్రమంత్రి శివరాజ్ చౌహాన్ కి విన్నవించారు. మిర్చి ధర పెంపుతో పాటు ఎగుమతుల విషయంలోనూ సానుకూల నిర్ణయాలు తీసుకోవాలని కోరారు. దీంతో శు క్రవారం నాడు శివరాజ్ సింగ్ మిర్చిపై ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. మార్కెట్ ఇంటర్వర్షన్ స్కీమ్ కింద మిర్చి రైతులను ఆదుకునే విషయంపై నివేదిక ఇవ్వాలని అధికారులను కోరారు.. కేంద్ర వ్యవసాయ మంత్రి చౌహాన్. దీంతో పాటు.. కనీస మద్దతు ధరపై కీలక నిర్ణయం తీసుకున్నట్టుగా తెలుస్తోంది. ఏపీలో మిర్చి ధరల పతనంపై మాజీ సీఎం జగన్ కూటమి ప్రభుత్వంపై ఘాటైన విమర్శలు చేశారు. తమ హయాంలో ఉన్న ధరలు.. ఈ ప్రభుత్వ హయాంలో ఉన్న ధరలకు తేడా వివరించారు. ప్రస్తుత ముఖ్యమంత్రి మిర్చి రైతులకు తగిన న్యాయం చేయడాలని కూడా ఆయన డిమాండ్ చేశారు. గుంటూరు మిర్చియార్డులో జగన్ రైతులను పరామర్శించిన సంగతి తెలిసిందే. అంతే కాదు.. ఇటు సీఎం చంద్రబాబుకే కాదు అటు కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ కి లేఖ రాశారు. మిర్చి ధరల విషయమై.. ఏపీ సీఎం చంద్రబాబు, కేంద్ర మంత్రి కి విన్నవించడంతో.. చౌహాన్ ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ దిశగా తక్షణ చర్యలు, పరిష్కార మార్గాలు కనుగొనాలని ఉన్నతాధికారులకు ఆదేశించారు. ఈ సమీక్షలో ఏపీ నుంచి కేంద్ర మంత్రులు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్ హాజరయ్యారు. మిర్చికి 11 వేల 600 రూపాయలకు పైగా ధర ఇవ్వాలని కోరినట్టు చెప్పారు రామ్మోహన్ నాయుడు. ధరల పెరుగుదల పైనే కాదు.. మిర్చి ఎగుమతులపైనా చర్చించామన్నారు కేంద్ర మంత్రి రామ్మోహననాయుడు. ఎగుమతి దారులతో మాట్లాడి సరైన నిర్ణయం తీసుకుంటామని కేంద్రమంత్రి తమకు భరోసా ఇచ్చారని అన్నారు రామ్మోహన్. ధరలు, ఎగుమతులే కాకుండా.. ఏపీ సీఎం చంద్రబాబు కేంద్రానికి మరికొన్ని ప్రతిపాదనలు కూడా చేశారు. మార్కెట్ ఇంటర్వర్షన్ స్కీమ్ కింద.. కేంద్ర ప్రభుత్వం 25 శాతం పంట కొనుగోలు సీలింగ్ తొలిగించి. సాధ్యమైనంత ఎక్కువ పంట కొనుగోలు చేయాలని సూచించారు. అంతే కాదు ఐసీఏఆర్ నిర్ణయించిన మిర్చి ధరలు ఏపీ రైతుల సాగు వ్యయాన్ని పరిగణలోకి తీసుకోకుండా నిర్ణయించినట్టు కనిపిస్తోంది కాబట్టి.. వాటిని సరిదిద్దాలని సూచించారు. మిర్చి కొనుగోలు వ్యయాన్ని కేంద్ర, రాష్ట్రాలు ఎలా పంచుకోవాలో తగిన ఆలోచన చేయాలని కూడా కోరారు. బాబు చేసిన ఈ ప్రతిపాదనలపై సమీక్ష చేసి.. రైతులకు మేలు చేసేలా నిర్ణయం తీసుకోవాలని అధికారులకు సూచించారు కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్.

# గెలిచిన వెంటనే ప్రభుత్వంపై యుద్ధం స్టార్ట్ చేస్తాం..

**నమ్మక ద్రోహానికి...పోరాటానికి మధ్య జరుగుతున్న ఎన్నికలివి...**

**నాకు మంత్రి పదవి ముఖ్యం కాదు... ప్రజలే ముఖ్యం**

**అందుకోసం ఎందాకైనా తెగిస్తా.**

**రోడ్డెక్కి కొట్లాడేందుకు సిద్ధం...**

**బీసీ జాబితాలో ముస్లింలను చేర్చి బీసీకు ద్రోహం చేస్తున్న పార్టీ కాంగ్రెస్**

**ఇప్పుడు బీసీ జపం చేస్తే నమ్మి మోసపోదామా?**

**బీజేపీ అంటేనే బీసీల పార్టీ...**

**నేను గెలిస్తే నా వేతనమంతా స్కూల్స్ అభివృద్ధికే ఇచ్చేస్తానని ప్రకటించిన అంజిరెడ్డి**

నమ్మక ద్రోహం నయవంచనకు ? పోరాటాలకు, ధర్మ రక్షణకు మధ్య ఎమ్మెల్సీ ఎన్నికలు జరగబోతున్నాయని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యానించారు. 6 గ్యారంటీలతో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన నయవంచన, నమ్మక ద్రోహానికి తగిన గుణపాఠం చెప్పాలని గ్రాడ్యుయేట్, టీచర్లకు పిలుపునిచ్చారు. బీజేపీ అభ్యర్థులు గెలిచిన వారం రోజుల్లోనే దీక్షలు, ఉద్యమాలతో కాంగ్రెస్ సర్కార్ పై యుద్ధం ఆరంభిస్తామని ప్రకటించారు. తనకు కేంద్ర మంత్రి పదవి ముఖ్యాం కానేకాదని, ప్రజలే తనకు ముఖ్యమని చెప్పారు. మంత్రిగా ఉంటూ గ్రూప్ 1 అభ్యర్థుల పక్షాన హైదరాబాద్ లో ఉద్యమించిన విషయాన్ని గుర్తు చేశారు. బీసీ జాబితాలో ముస్లింలను చేర్చి బీసీలకు వెన్నుపోటు పొడిచిన కాంగ్రెస్ పార్టీ...ఇయాళ బీసీ జపం చేయడం సిగ్గు చేటన్నారు.

కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పచ్చీస్ ప్రభారీల సమావేశంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ తోపాటు ఎమ్మెల్యేలు పాయల్ శంకర్, వెంకటరమణారెడ్డి, పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభ, కరీంనగర్, సిరిసిల్ల జిల్లాల అధ్యక్షులు గంగాడి క్రిష్ణారెడ్డి, గోపి, మాజీ మేయర్లు సునీల్ రావు, డి.శంకర్, వాసాల రమేశ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండి సంజయ్ చేసిన ప్రసంగంలోని ముఖ్యాంశాలు...

భారతీయ జనతా పార్టీ నాయకత్వం ఏ అభ్యర్థిని నిలబెట్టినా గెలిపించే బాధ్యత మాదేనని నిరూపిస్తూ ఇంత పెద్ద సంఖ్యలో విచ్చేసిన కార్యకర్తలకు అభినందనలు...ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలతో రాష్ట్ర రాజకీయాల్లో పెనుమార్పులు రావడం తథ్యం. ప్రజలు బీజేపీకి ఓటేయడానికి సిద్ధంగా ఉన్నారు. టీచర్, గ్రాడ్యుయేట్ ఓటర్ల ఇంటింటికీ వెళ్లి ఓట్లు వేసేలా కష్టపడాలి. ఎందుకంటే ఓటు అడిగే అర్హత బీజేపీకి మాత్రమే ఉంది. బీజేపీ గెలుపును కూడా ఎవ్వరూ ఆపలేరు. అన్ని సర్వేల్లోనూ అంజిరెడ్డి ముందస్తులో ఉన్నారు. రెండో స్థానం కోసమే కాంగ్రెస్, ఇండిపెండెంట్ అభ్యర్థులు పోటీ పడుతున్నారు.

ఇప్పుడు బీసీ జపం చేస్తున్న కాంగ్రెస్ పార్టీని చూస్తే నవ్వొస్తుంది. భారతీయ జనతా పార్టీ అంటేనే బీసీల పార్టీ. ప్రధానమంత్రి బీసీ వ్యక్తి. తెలంగాణలో అధికారంలోకి వస్తే బీసీనే సీఎంను చేస్తామని గత ఎన్నికల్లో అధికారికంగా ప్రకటించినం. కానీ కాంగ్రెస్ లో సీఎం ఎవరు? బీసీ జాబితాలో ముస్లింలను కలిపి బీసీలకు అన్యాయం చేస్తోందెవరు? బీసీలకు అన్యాయం జరిగితే నోరు మెదపనోరు బీసీ బీసీ అని జపం చేస్తుంటే మోసపోదామా? ఇతరులు ఎవరు గెలిచినా ఎన్నికల తరువాత వాళ్లంతా కాంగ్రెస్ లో చేరతారు. నిఖార్సుగా నిజాయితీగా నిలబడి మీ పక్షాన పోరాడేది బీజేపీ మాత్రమేనని గుర్తుంచుకోవాలి.

బీఆర్ఎస్ పార్టీకి అభ్యర్థులే లేక పోటీ నుండి తప్పుకుంది. కాంగ్రెస్ కూడా అభ్యర్థులు దొరకక బయటి వాళ్లను అరువు తెచ్చుకుంది. మాజీమంత్రి జీవన్ రెడ్డి పోటీ చేయబోనని తప్పుకోవడమే ఆ పార్టీపట్ల వ్యతిరేకతకు నిదర్శనం. కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు కోసం ఓటుకు రూ.7 నుండి రూ.10 వేలు పంచుతున్నారు. అయినా బాధపడాల్సిన పనిలేదు. ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు పైసలు పంచినా... 2 లక్షల 25 వేల ఓట్లకుపైగా మెజారిటీతో ప్రజలు నన్ను గెలిపించారు. మేధావులు డబ్బుకు అమ్ముడుపోయే వ్యక్తులు రారు. తగిన గుణపాఠం చెబుతారు.

బీజేపీ అభ్యర్థులను గెలిపించిన వారం రోజుల్లోనే ఉద్యోగ, ఉపాధ్యాయుల, నిరుద్యోగుల పక్షాన దీక్షలతో ఉద్యమాలు చేసి ప్రభుత్వ మెడలు వంచుతాం.... ప్రభుత్వంపై యుద్ధం చేస్తాం...

ఒక్క ఎల్ఆర్ఎస్ దరఖాస్తుకు రూ.లక్ష నుండి 10 లక్షల దాకా వసూలు చేయబోతున్నరు...

ప్రజా సమస్యలపై, 6 గ్యారంటీలపై బీజేపీ నిలదీస్తుంటే... కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ఎల్ఆర్ఎస్ పేరుతో వేల కోట్ల దోపిడీకి సిద్ధమైంది. రాష్ట్రవ్యాప్తంగా ఎల్ఆర్ఎస్ కోసం 25 లక్షల 53 వేల 786 దరఖాస్తులు వస్తే.. ఒక్కో దరఖాస్తుకు తక్కువలో తక్కువ లక్ష రూపాయల నుండి 10 లక్షల రూపాయల దాకా వసూలు చేసి రూ.50 వేల కోట్ల జమ చేయాలని సిద్ధమైనరు. ఖజానాలో పైసల్లేక...అప్పుల పుట్టక...గతిలేక...ఎల్ఆర్ఎస్ పేరుతో భారీ దోపిడీకి స్కెచ్ వేసింది. ఇంతకుముందు ఎల్ఆర్ఎస్ ద్వారా వచ్చే ఆదాయమంతా మున్సిపాలిటీలు, కార్పొరేషన్లకే పోయేంది. ఏ వార్డులో ఎల్ఆర్ఎస్ ద్వారా ఎంత మొత్తం వస్తుందో అందులో 30 శాతం ఆ వార్డు అభివృద్ధికే ఖర్చు చేసేవాళ్లు. మిగిలిన 70 శాతం కూడా ఆ మున్సిపాలిటీ, కార్పొరేషన్ అభివృద్ధికే ఖర్చు చేసేవాళ్లు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఆ నిబంధనలను ఎత్తేసింది. మొత్తం స్టేట్ ఖజానాకే జమ చేయాలని రూల్ తెచ్చి దోచుకునేందుకు సిద్ధమైంది. ప్రజల జేబులను గుల్ల చేసేందుకు సిద్ధమైంది. గత ఎన్నికల్లో ఎల్ఆర్ఎస్ ఉచితంగా చేస్తామని ప్రజలకు మాట ఇచ్చారు. ఒక్క పైసా కూడా కట్టొద్దని ఊరూరా తిరిగి ప్రచారం చేశారు... మాటకు కట్టుబడాల్సిందే. ఉచితంగా ఎల్ఆర్ఎస్ చేయాల్సిందే.

నిరుద్యోగులు, ఉద్యోగ, ఉపాధ్యాయుల పక్షాన నిలదీస్తుందెవరు? మీ కోసం జైలుకు పోయిందెవరు? మీ కోసం లాఠీ దెబ్బలు తిన్నదెవరు? మీ కోసం రక్తం చిందించిందెవరు? పీఆర్సీ కోసం, డీఏల కోసం, బదిలీలు, ప్రమోషన్లు, గ్రూప్ 1 అభ్యర్థుల పక్షాన కొట్లాడి కాళ్లు చేతులు విరగ్గొందెవరు.... బీజేపీ కార్యకర్తలు కాకుండా ఇంకెవరైనా మీ పక్షాన పోరాటాలు చేశారా? నన్ను జైలుకు పంపేందుకు హిందీ పేపర్ లీక్ చేశారని అపవాదు వేసిన సంఘటనను మర్చిపోయారా? కేంద్ర మంత్రిగా ఉంటూ గ్రూప్ 1 అభ్యర్థుల పక్షాన పోరాడిన. ఎందుకంటే నాకు మంత్రి పదవి ముఖ్యం కానేకాదు... నాకు ప్రజలే ముఖ్యం. వాళ్ల సమస్యల పరిష్కారమే ముఖ్యం. అందుకోసం ఎందాకైనా తెగిస్తా. రోడ్డెక్కి కొట్లాడేందుకు సిద్ధం...

ఎమ్మెల్సీ ఎన్నికలు ఇజ్జత్ కా సవాల్... భారీ మెజారిటీతో గెలిచి తీరాలి. అందుకోసం కార్యకర్తలంతా సోషల్ మీడియాను విస్తృతంగా వాడుకోవాలని కోరుతున్నా

# రేవంత్ రెడ్డి దివాళాకోరు..అబద్దాల రాయుడు

**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి** తెలంగాణ ఆర్థిక ప్రగతిపై ముఖ్యమంత్రి రేవంత్ మూతి మీద తన్నెటట్టు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వాస్తవాలు చెప్పారన్నారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. మోడీ తలకిందులుగా తపస్సు చేసినా, రాహుల్ గాంధీ వంద జోడో యాత్రలు చేసినా కేసీఆర్ లెక్క రాష్ట్రాన్ని అభివృద్ధి చేయలేరన్నారు. తెలంగాణ దివాళా తీసిందని రేవంత్ రెడ్డి చెప్పినవన్నీ పచ్చి అబద్దాలే అని స్వయంగా రాష్ట్ర ప్రభుత్వమే స్టేట్ స్టాటిస్టికల్ అట్లాస్ నివేదికలో ఒప్పుకుందన్నారు. కేటీఆర్ మాట్లాడుతూ గత 15 నెలలుగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి రేవంత్ రెడ్డి నుంచి మొదలుపెడితే ప్రతి కాంగ్రెస్ నాయకుడు ఒక ఎజెండా ప్రకారం గోబెల్స్ వారసుల్లాగా తెలంగాణ ఆర్థిక ప్రగతిపై దుష్ప్రచారం చేస్తున్నరు. రాష్ట్రం దివాలా తీసింది అని రేవంత్ రెడ్డి పచ్చి అబద్దాలు చెప్పాడు. రేవంత్ రెడ్డి లాంటి దివాలా కోరు ముఖ్యమంత్రి ఈ దేశంలో ఎవరూ లేరు. రేవంత్ రెడ్డి చెప్తున్నవి అబద్దాలని బట్టి విక్రమార్క ఫిబ్రవరి 17 నాడు ఒక సమగ్ర నివేదికను విడుదల చేశారు. ష్ట్ర ప్రభుత్వం సాధికారికంగా విడుదల చేసిన నివేదిక అది. రేవంత్ రెడ్డి చెప్పిన అబద్ధాలను తిప్పికొడుతూ, సమగ్రమైన నివేదిక ఇచ్చినందుకు భట్టి విక్రమార్క కి ధన్యవాదాలు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి తెలుసుకోకుండా ఏది పడితే అది మాట్లాడి ముఖ్యమంత్రి తెలంగాణ పరువు తీస్తున్నాడు. కేసీఆర్ కి మంచి పేరు వస్తుందని తెలుసుకుని వెబ్సైట్ నుంచి రిపోర్టును డిలీట్ చేసింది ఈ ప్రభుత్వం. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై ఇన్ని రోజులు కాంగ్రెస్ నేతలు చెప్పినవన్నీ పచ్చి అబద్దాలని ఈ నివేదిక తో తెలుస్తుంది. తలసరి ఆదాయంలో 2014 సంవత్సరంలో తెలంగాణ రాష్ట్రం భారతదేశంలో 10వ స్థానంలో ఉంది.

2023 నాటికి తలసరి ఆదాయంలో భారత దేశంలోనే నంబర్ వన్ స్థానంలో తెలంగాణ ఉందని ఈ నివేదిక చెప్తుంది. 2014- 15లో దేశ తలసరి ఆదాయం సగటు 86,000 ఉంటే తెలంగాణ తలసరి ఆదాయం 1,24,000 ఉండేది. ఈ నివేదిక ప్రకారం భారతదేశం మొత్తం సగటు కంటే రెండు రెట్లు ఎక్కువగా తెలంగాణ తలసరి ఆదాయం సగటు ఉంది. కెసిఆర్ నాయకత్వంలో తెలంగాణలో సంపద ఎలా పెరిగింది ? ఎలా అభివృద్ధిలో పురోగమించింది? ఎలా దేశానికి ఆదర్శంగా మారిందో ఈ నివేదిక స్పష్టం చేసింది. తెలంగాణ దివాలా తీసింది అని దివాలాకోరు మాటలు మాట్లాడిన సన్నాసుల నోర్లు మూయించే విధంగా ఈ నివేదిక వాస్తవాలను బయటపెట్టింది. తలసరి ఆదాయంలో మాత్రమే కాదు జిడిపిలో భారతదేశానికి కాంట్రిబ్యూటర్ గా దేశానికి ఏ విధంగా అన్నం పెడుతుందో ప్రగతిశీల విధానాలతో, కులం మతం పంచాయతీలు లేకుండా తెలంగాణ ఎలా పురోగమించిందో , ఎట్లా సంపద సృష్టించిందో ఈ నివేదిక తెలియజేస్తుంది. 2013 -14 లో భారతదేశ జిడిపిలో తెలంగాణ వాటా నాలుగు శాతంగా ఉంటే, కెసిఆర్ ముఖ్యమంత్రిగా దిగిపోయే సమయానికి అది పెరిగి 5.1 శాతంగా ఉందని నివేదిక స్పష్టం చేసింది. మనకు కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న దానికంటే మనమే ఈ దేశానికి రెట్టింపు ఆదాయాన్ని ఇస్తున్నామని అన్నారు.

# జర్నలిస్టులపై అక్రమ కేసులు పెడుతున్నారు

కుప్పంలో పత్రికా స్వేచ్ఛ లేదు. జర్నలిస్టులపై ఆంక్షలు ఎక్కువగా వుంది. చైనాలో, రష్యాలో మాదిరిగా, కుప్పంలో అక్షరంపై ఆంక్షల విధించడాన్ని నేను తీవ్రంగా ఖండిస్తున్నానని మాజీ ఎంపి చింతా మోహన్ అన్నారు. .ముఖ్యమంత్రికి తెలిసి జరుగుతున్నదో, లేక తెలియక జరుగుతున్నదో నాకైతే తెలీదు. జర్నలిస్టుల పై అక్రమ కేసులు పెట్టుతున్నారు. పాత్రికేయులకు బెయిల్ ఇచ్చేందుకు ఎవరూ ముందుకురాలేంటా. ఒక లేడీ న్యాయవాది ముందుకొచ్చిందంటా. ఆమెను హృదయ పూర్వకంగా అభినందిస్తున్నాను. 24 గంటల్లో పోలీసులు, కుప్పం పాత్రికేయులపై పెట్టిన అక్రమ కేసులు ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తున్నాను. లేదంటే మళ్లీ కుప్పంకు వస్తా. రాజీవ్ గాంధీకి వ్యతిరేకంగా అప్పట్లో మీడియాలో కథనాలు వచ్చేవి. ఆయన చిరునవ్వు నవ్వి, స్వాగతించేవాడు. అలాగే పీవీ నరసింహారావు పై ఒక ఆంగ్ల పత్రికలో ప్రతి రోజూ కథనాలు రాసేవారు. లోపల బాధపడేవాడు. భయడపడేవారు కాదు. మనగురించి రాయకుంటే, ఇంకెవరి గురించి రాస్తారులే!? అని నాతో అనేవాడు.

చంద్రబాబు నియోజకవర్గం కుప్పం ద్రవిడ యూనివర్సిటీలో పనిచేసే పని చేసే 200 మంది కార్మికులకు సంవత్సర కాలంగా జీతాలు ఇవ్వకపోవడం సిగ్గు చేటు. కుప్పంలో గంజాయి బాగా అమ్ముతున్నారని ప్రజలందరూ అనుకుంటున్నారు. శపుంకాలు పుంకాలుగా చెప్పుకుంటున్నారు. కుప్పం పోలీసులు గంజాయి అమ్మకాలను అరికట్టాలి. జర్నలిస్టులపై కేసులు ఆపాలి. రేషన్ బియ్యం కుప్పం నుంచి కర్నాటకకు, కర్ణాటక నుండి కుప్పానికి అక్రమ రవాణా అవుతోందంటా. జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి రేషన్ బియ్యం అక్రమ రవాణా ఆపాలి. 660 గ్రానైట్ బ్లాక్సులు టిడిపి వారు ఎత్తుకెళ్లి ఆరు కోట్లకు అమ్ముకున్నారంటా. వీటిపై విచారణ జరపాలని కోరుతున్నాను. కుప్పంలో చెరువులు కబ్జా అవుతున్నాయి. వీటిపై రెవిన్యూ, పోలీసులు దృష్టి పెట్టాలని అన్నారు. రాజ్యాంగానికి విరుద్ధంగా సుప్రీంకోర్టు ఒక పిచ్చి ఉంది. దాన్ని ఆధారంగా చంద్రబాబు మిశ్రా కమిషన్ వేసి, గ్రామాల్లో తిప్పి, మాల మాదిగల మధ్య చిచ్చు పెట్టుతున్నాడు. మిశ్రా కమిషన్ రద్దు చేయాలి డిమాండ్ చేస్తున్నాను.

జాతీయ బ్యాంకుల దేశ సంపదలో వర్గీకరణ కావాలి. అంఖీఆ కాంట్రాక్టుల్లో వర్గీకరణ జరగాలి. కాంటాక్ట్ పనులన్నీ చంద్రబాబు మనకు కావాల్సిన వారికే కట్టబెడుతున్నారు. ఎస్సీ, ఓబీసీలకు కాంట్రాక్టులు ఇవ్వడం లేదు. పై వర్గాలు ఆర్థికంగా పైకి రావాలంటే, ఆసుపత్రులు, మరియు పారిశుధ్య విభాగంలో కాంట్రాక్టులు పనులు ఇవ్వాలి. దేశ సంపదంతా మార్వాడీలు, గుజరాతీలే తీసుకుంటున్నారు. 25% ఎస్సీ, ఎస్టీలు ఉంటే, ఒక్క శాతంలోపు రుణాలు ఇస్తున్నారు. 50 శాతం జనాభా వున్న ఓబీసీలకు 2% లోపు బ్యాంకులు రుణాలు ఇస్తున్నాయి. 75 శాతం అప్పులు గుజరాతీలు, మార్వాడీలే తీసుకుంటున్నారు. కర్నూలు నుంచి, ప్రకాశం జిల్లా వరకు, శ్రీకాకుళం, విజయనగరం, రాజమండ్రి వరకు దాదాపు 15 జిల్లాల్లో అభివృద్ధే కనిపించలేదు. పూర్తిగా ఆగిపోయింది. వెనుకబడిన ప్రాంతాల సమగ్రాభివృద్ధికి, ఒక్కో జిల్లాకు 3 వేల కోట్లు రూపాయలు ఇవ్వాలి. రాయలసీమ ప్రాంతాల నుంచే దాదాపు 50 సంవత్సరాలు ముఖ్యమంత్రులు పరిపాలించారు. తమ సొంత ప్రాంతాలకు ఏమి చేశారు?? 14 సంవత్సరాలు సీయంగా పని చేసిన, ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు చిత్తూరు జిల్లాకు ఏం చేశాడని సూటిగా ప్రశ్నిస్తున్నానని అన్నారు. కూటమి ప్రభుత్వం కోటీశ్వరుల ప్రభుత్వమైంది. మోడీ ప్రభుత్వ పనితీరు బాగాలేదు. దేశం భ్రష్టు పట్టి పోయింది. అదానీ కోసం అమెరికా వెళ్లి, అదానీ కేసులు తారుమారు చేయించాడు. ఈవీయంలతోనే బిజెపి గెలుస్తావుంది. ప్రజలు ఖి లో నిలబడి ఓట్లు వేసి, గెలిచే పరిస్థితే వుంటే, ఈవిఎంలపై వచ్చిన కేసును, మేనేజ్ చేయాల్సిన అవసరం ఏమొచ్చింది?? జగన్ మళ్లీ రాడు. ముఖ్యమంత్రి కాలేడు.

ప్రజలకు కాంగ్రెసే ప్రత్యామ్నాయం. సూపర్ 6 హామీలు, వర్గీకరణ వల్ల టిడిపి ఇరకాటం లో పడ్డది. గ్రామాల్లో టిడిపిపై వ్యతిరేకత నెలకొందని అన్నారు.

# పోలీస్ శాఖ అవసరాలు తీరుస్తాం

**దేశంలో తెలంగాణ పోలీస్ కు మంచి పేరు ఉంది**

**రాష్ట్రం నగర రాజ్యముగ అభివృద్ధి చెందుతుంది.. ఆ మేరకు భద్రత పెరగాలి**

**ఉప ముఖ్యమంత్రి భట్టి**



**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి** రాష్ట్రంలో ప్రతి పౌరుడు సురక్షితంగా జీవిస్తున్నారు అన్న భరోసాతో ఉండాలి, ఆ మేరకు పోలీసు శాఖ అవసరాలు తీర్చే బాధ్యత మేము తీసుకుంటామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. శనివారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో హోం శాఖ ప్రీ బడ్జెట్ సమావేశాల్లో ఆయన పలు అంశాలపై పోలీసు ఉన్నతాధికారులతో చర్చించారు. తెలంగాణ రాష్ట్రం శర వేగంగా అభివృద్ధి చెందుతుంది, నగర రాజ్యముగ రాష్ట్రం స్థిరపడుతుంది అని వివరించారు. హైదరాబాదులో ప్రస్తుతం ఉన్న మూడు నగరాలకు తోడు నాలుగవ నగరం ఫ్యూచర్ సిటీ సైతం సిద్ధం అవుతుంది, రీజినల్ రింగ్ రోడ్డు పనులు వేగవంతం అవుతున్నాయని తెలిపారు. రాష్ట్రంలో ఉన్న ఆర్థిక వనరులు, వాతావరణం, ఉపాధి అవకాశాల నేపథ్యంలో పెద్ద ఎత్తున హైదరాబాద్ కు, రాష్ట్రానికి వలసలు పెరుగుతున్నాయని ఈ మేరకు భద్రత విషయంలో హోం శాఖ సిద్ధం కావాల్సిన అవసరం ఉందని గుర్తు చేశారు. సరిహద్దుల్లో ఉండే సమస్యలపై ప్రత్యేకంగా దృష్టి సారించి పరిష్కరిస్తామని పోలీసు ఉన్నతాధికారులకు డిప్యూటీ సీఎం భరోసా ఇచ్చారు. దేశంలోనే తెలంగాణ పోలీస్ శాఖకు మంచి పేరు ఉంది, ప్రధానంగా సైబర్ క్రైమ్ కేసుల పరిష్కారం విషయంలో దేశంలో అగ్రస్థానంలో ఉన్నారు అందుకు ఉన్నతాధికారులు, సిబ్బందికి డిప్యూటీ సీఎం అభినందనలు తెలిపారు. పోలీస్ అధికారులు, సిబ్బంది నివాసానికి క్వార్టర్స్ నిర్మించాల్సిన అవసరం ఉందని, రాష్ట్రంలో ఎక్కడెక్కడ పోలీస్ క్వార్టర్స్ నిర్మాణానికి అవకాశం ఉందో వెంటనే ప్రతిపాదనలు పంపించాలని డిప్యూటీ సీఎం పోలీస్ ఉన్నతాధికారులను కోరారు.

సి ఎస్ ఆర్ నిధులు సమీకరించేందుకు అవకాశం ఉన్న ప్రతి చోట అధికారులు ప్రయత్నం చేయాలని, పోలీస్ శాఖ బలోపేతానికి వాటిని వినియోగించుకోవాలని సూచించారు. గత ఏడాది కాలంగా పోలీస్ శాఖలో భర్తీ చేసిన ఉద్యోగాల సంఖ్య, ప్రస్తుతం ఉన్న ఖాళీల వివరాలు పైన సమీక్షించారు. గ్రేహౌండ్స్, నార్కోటిక్స్, ఇంటలిజెన్స్, ఫైర్, ఎక్స్ సర్వీస్ మెన్ మొత్తం ఎనిమిది విభాగాల ఉన్నతాధికారులు వారి బడ్జెట్ అవసరాల పై సమావేశంలో నివేదిక సమర్పించారు. డిజిపి జితేంద్ర మొత్తం శాఖ పరంగా రానున్నయ్యడానికి అవసరమైన బడ్జెట్ పై నివేదిక సమర్పించారు. సమావేశంలో స్పెషల్ చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, హోం శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ రవి గుప్తా, డీ జీఅభిలాష్ బిస్త్, గ్రేహౌండ్స్, ఆక్టోపస్ అడిషనల్ డీజీ స్టీఫెన్ రవీంద్ర, హైదరాబాద్ సిటీ కమిషనర్ సివి ఆనంద్, రాచకొండ సి పి సుధీర్ బాబు, సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి తదితరులు

## గ్యాస్ పైప్ లైన్ పగిలి..గ్యాస్ లీక్

**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని సూరారం కాలనీలో పెను ప్రమాదం తప్పింది. రోడ్డు పక్కన చెట్టును తొలగిస్తుండగా పైప్‌లైన్ పగిలి ఒక్కసారిగా వంట గ్యాస్ ఆ ప్రాంతమంతా వ్యాపించింది. దీంతో ఎప్పుడు ఏం జరుగుతోందనని స్థానికులంతా ఆందోళనకు గురయ్యారు. కానీ హుటాహుటిన కంపెనీ సిబ్బంది చేరుకుని లీకేజీని అరికట్టడంతో స్థానికులు ఊపిరిపీల్చుకున్నారు. సూరారంలోని మల్లారెడ్డి నారాయణ ఆస్పత్రి సమీపంలోని బాలానగర్-నర్సాపూర్ ప్రధాన రహదారి ముందు ఓ చెట్టు మొదలును తొలగించేందుకు తవ్వకాలు చేపట్టారు. ఈ క్రమంలో భాగ్యలక్ష్మి గ్యాస్ లిమిటెడ్ సంస్థకు చెందిన వంట గ్యాస్ పైపులైన్‌కు చిల్లుపడింది. పైప్ లైన్‌కు రంధ్రం పడటంతో పెద్ద ఎత్తున గ్యాస్ లీకై ఆ ప్రాంతమంతా వ్యాపించింది. దీంతో స్థానికులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. ఏం జరుగుతుందోనని భయపడిపోయారు. వంట గ్యాస్ పైప్‌లైన్ పగిలిందన్న సమాచారం తెలియగానే భాగ్యలక్ష్మి గ్యాస్ లిమిటెడ్‌కు చెందిన ప్రతినిధులు హుటాహుటిన ఘటనాస్థలికి చేరుకున్నారు. వెంటనే మరమ్మతు పనులు చేపట్టారు. వీలైనంత తక్కువ సమయంలోనే లీకేజీని అరికట్టారు. దీంతో స్థానికులు ఊపిరిపీల్చుకున్నారు. అయితే.. సూరారం కాలనీ పరిసర ప్రాంతాల్లో తరచూ భాగ్యలక్ష్మి గ్యాస్ లిమిటెడ్ కంపెనీ నుంచి గ్యాస్ లీకవ్వడం పరిపాటిగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. భూగర్భంలో గ్యాస్ పైప్‌లైన్ ఏర్పాటు చేసినప్పుడు గుర్తింపు చిహ్నాలు పెడితే ఇలాంటి ఘటనలు జరిగేవి కావని అంటున్నారు.

# మణికొండ సమస్యల పరిష్కారం కొరకు డిమాండ్





**రాజేంద్రనగర్ నియోజకవర్గ 22 ఫిబ్రవరి 2025**భారత రాష్ట్ర సమితి పార్టీ మణికొండ మునిసిపాలిటీ పరిధిలో పార్టీ సీనియర్ నాయకుడు ముత్తంగి లక్ష్మయ్య, బొడ్డు శ్రీధర్ ల ఆద్వర్యంలో బీ.ఎం శ్రేయస్ అపార్ట్మెంట్, మణికొండ స్టీల్స్, పైప్ లైన్ ప్రాంతం, రత్నదీప్ సూపర్ మార్కెట్, గ్రీన్ లివింగ్ పరిసర ప్రాంతాలలో ప్రజాభిప్రాయ సేకరణ గావించడం జరిగింది. అందులో భాగంగా వీధి దీపాలు మొత్తంగా వెలుగడం లేదనీ, మంచి నీటి సరఫరా సరిగా రావడం లేదని, వీధి కుక్కల బెడదతో పిల్లలు పెద్దలు భయ భ్రాంతులకు గురవుతున్నారని, పైప్ లైన్ రోడ్డు నుండి కాలనీ లోకి వెళ్లే దారి మలుపులో చెత్త చెదారం వేయడం వలన కుప్పి తొట్టిగా మారి దుర్గంధంతో పాటు రాక పోకలకు ఇబ్బంది ఉంటుందని అదే చోట జలచరాలైన చేపల అమ్మకాల వలన దుర్గంధంతో పాటు చిన్నా పెద్ద వాహనాలు ఆగి ఆగి పోవడం వలన విద్యార్థులను తీసుకెళ్ళే బస్ లలో విద్యార్థులు సక్రమముగా బస్ ఎక్కలేక అవస్తులను ఎదుర్కుంటున్నారని కావున పాఠశాల విద్యార్థుల సంక్షేమం దృష్ట్యా అవసరమున్న చోట స్పీడ్ బ్రేకర్లు వేస్తే బాగుంటుందని స్థానికులు తమ అభిప్రాయాన్ని తెలియ పరుస్తు, పై సమస్యలు అధికారుల దృష్టికి తీసుకెళ్ళి తొందరగా పరిష్కరించాలని డిమాండ్ చేసినారు. ఇట్టి కార్యక్రమంలో బీ.ఆర్.ఎస్ పార్టీ మణికొండ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ, రాజేంద్ర ప్రసాద్, మాల్యాద్రి నాయుడు, యాలాల కిరణ్, సుమనళిని, శ్రీనివాస్ చారి, బీ.ఎం శ్రేయస్ హెూమ్స్ అధ్యక్షుడు వంశీతో పాటు స్థానికులు నాగేశ్వర్ రావు, సురేష్, స్వామి, మహేష్, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి:జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్



**రాజన్న సిరిసిల్ల జిల్లా, ఫిబ్రవరి-22 (ప్రజాబలం ప్రతినిధి)**రోజు రోజుకు పెరుగుతున్న సైబన్ నేరాలను పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఏదైనా సైబర్ క్రైమ్ నేరాలకు గురైతే వెంటనే %ఘఘ.ఎఎవతీ-ఎతీఱఎవ.స్త్రశీఐ.ఱఅ% నందు రిపోర్ట్ చేయండి లేదా 1930 టోల్ ఫ్రీ నెంబర్ కి ఫోన్ కి పిర్యాదు చెయ్యండి. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ....ప్రస్తుత సమాజంలో జరుగుతున్న సైబర్ నేరాలు క్రిప్టో/ బిట్ కాయిన్ ఫ్రాడ్, పరమిడ్/ మల్టీ లెవల్ మార్కెటింగ్ ఫ్రాడ్, జంప్డ్ డిపాజిట్ ఫ్రాడ్,నకిలీ విద్యుత్ బిల్లుల మోసాలు, ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్స్, రుణ యాప్‌ల మోసాలు,ఆన్లైన్ పే మెంట్స్ అడ్వర్టైజ్మెంట్ ఫ్రాడ్స్, ఫెడెక్స్ కొరియర్ ఫ్రేడ్స్ లోన్ యాప్ ల, ఓటీపీ, ఓఎల్ఎక్స్ ఫ్రాడ్స్, నకిలీ సిమ్ కార్డ్స్, లోన్ యాప్స్, అధికారుల పేరుతో వచ్చే ఫోన్ కాల్స్,నకిలీ వెబ్ సైట్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు

రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఈవారం రోజులో జరిగిన కొన్ని సైబర్ నేరాలు....

1.ఒక వ్యక్తికి ఒక అపరిచిత వ్యక్తి నుండి మెసేజ్ రావడం జరిగింది ఈ మెసేజ్ లో భాగంగా వ్యక్తి యొక్క ఆర్థిక సంబంధిత సమస్యలను పరిష్కరిస్తారని చెప్పి వ్యక్తి దగ్గర నుండి 30 వేల రూపాయలు తీసుకోవడం జరిగింది.

2. సిరిసిల్ల టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక వ్యక్తికి ఆర్బిఐ నుంచి కాల్ చేస్తున్నామని చెప్పి ఇన్సూరెన్స్ పెండింగ్ ఉందని చెప్పి వాట్సాప్ లో ఒక లింక్ పంపించగా బాధితుడు ఆ లింక్ క్లిక్ చేసి క్రెడిట్ కార్డు ఎంటర్ చేయడంతో 50,000 రూపాయలు నష్టపోయాడు.

3. సిరిసిల్ల టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో బాధితుడికి ఎస్బిఐ రివైట్ పాయింట్స్ రీడింగ్ కోసం అని చెప్పి ఒక ఏపీకే ఫైల్ రావడంతో దాన్ని క్లిక్ చేసి అందులో ఎస్బిఐ నెట్ బ్యాంకింగ్ డీటెయిల్స్ లాగిన్ దానితో పాటు ఓటి ప్రింటర్ చేయడంతో 5000 నష్టపోయాడు.

4.ముస్తాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో బాధితుడికి ఒక అన్న నెంబర్ నుంచి హైజిన్స్ కోసం అని చెప్పి ఎస్బిఐ క్రెడిట్ కార్డు సంబంధిత యాప్ పంపిస్తున్నామని చెప్పడంతో బాయదురా ఇన్స్టాల్ చేసుకుని అతని యొక్క క్రెడిట్ కార్డు డీటెయిల్స్ మరియు ఓటీపీ షేర్ చేసుకోవడంతో 20,000/- రూపాయలు నష్టపోయాడు.

# ట్రస్ రాష్ట్ర కోశాధికారిని పరామర్శించిన ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు



**ప్రజాబలం మంచిర్యాల నియోజకవర్గం రిపోర్టర్ ఫిబ్రవరి 22 :** మంచిర్యాల నియోజకవర్గంట్రస్మ రాష్ట్ర కోశాధికారి విష్ణువర్ధన్ రావు గారి కాలుకు సర్జరీ జరిగిందని తెలియగానే శనివారం రోజు వారి నివాసానికి వెళ్లి పరామర్శించి,వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్న మంచిర్యాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు,ఎమ్మెల్యే తో పాటు తాజా మాజీ ప్రజా ప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# రోడ్డు పనులకు మోక్షం ఎప్పుడో



**ప్రజాబలం ప్రతినిధి అందోల్ నియోజకవర్గంఫిబ్రవరి 22** అందోల్ నియోజకవర్గం లోని రాయికోడ్ మండల పరిధిలోని మైబద్బూర్ మనూర్ మండల పరిధిలోని రాయిపల్లి నుండి శిరూర్ వరకు రోడ్లపై కంకర పోసి నిలిపివేయడంతో వాహనదారులకు ఇబ్బందిగా మారింది రోడ్డుపై పోసిన కంకరపై ద్విచక్ర వాహనదారులు స్కిట్ అయిపోయి పోతున్నారు సుమారు రాయిపల్లి బ్రిడ్జి నుండి మైబత్పూర్ వరకు సుమారు మూడు కిలోమీటర్లు ఉన్నప్పటికీ దాంబర్ ఏర్పాటు చేయకపోవడంతో వాహనదారులకు ఇబ్బందులు తప్పడం లేదు ప్రతిరోజు నిత్యం తిరిగే ప్రయాణికులకు ప్రభుత్వ ఉద్యోగస్తులకు రోడ్లపై తిరగాలంటే భయపడుతున్నారు రోడ్లపై వెళ్తున్న సమయంలో దుమ్ము రావడంతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు ఈ రోడ్డుపై ప్రయాణం చేయాలంటే వాహనదారులు జంకుతూ ప్రయాణాలు చేస్తున్నారు అధికారులు స్పందించి రోడ్డు మరమ్మతు పనులు వెంటనే చేయాలని పలువురు ప్రయాణికులు కోరారు

# అట్టహాసంగా జాతీయ స్థాయి టెన్నిస్ టోర్నమెంట్ ప్రారంభం

### చల్లపల్లి రాధమ్మ మెమోరియల్ పేరిట మెగా టోర్నీ
### టాస్ వేసి పోటీలను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్
### విజేతకు దక్కనున్న రూ. 2.50 లక్షల నగదు బహుమతి




**ఖమ్మం ప్రతినిది ఫిబ్రవరి 22 (ప్రజాబలం)** ఖమ్మం జిల్లాలో మొట్టమొదటిసారిగా జాతీయ స్థాయి టెన్నిస్ పోటీలకు ఖమ్మం వేదికైంది. అట్టహాసంగా ప్రారంభమైన టెన్నిస్ టోర్నమెంట్ ను చల్లపల్లి రాధమ్మ మెమోరియల్ పేరిట మెగా టోర్నీ ఆరంభమైంది. కాగా టాస్ వేసి పోటీలను జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్ ప్రారంభించారు ఈ మెగా టోర్నమెంట్ లో విజేతకు రూ. 2.50 లక్షల నగదు బహుమతి దక్కనుంది. ఎందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయిచల్లపల్లి రాధమ్మ మెమోరియల్ నేషనల్ మెన్స్ ఓపెన్ టెన్నిస్ టోర్నమెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ ప్రజామిల్ ఖాన్ టాస్ వేసి మొదటి మ్యాచ్ ను ప్రారంభించారు. ఖమ్మం వేదికగా ఫిబ్రవరి 22వ తేదీ నుంచి మార్చి ఒకటి వరకు జరగనున్నది నేషనల్ మెన్స్ ఓపెన్ టెన్నిస్ టోర్నమెంట్ శనివారం ఉదయం ఘనంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా కలెక్టర్ ముజామిల్ ఖాన్ మాట్లాడుతూ... టెన్నిస్ క్రీడ మనిషిలోని నైపుణ్యతను, క్రీడస్ఫూర్తిని చాటుతుందన్నారు. ప్రధానంగా మిగతా క్రీడలతో పోల్చితే టెన్నిస్ లో ఎక్కువగా స్నేహభావం, పోటీ తత్వం, మానసిక పరిపక్వత, అన్ని కలగల్సి ఉంటాయని ఆయన అన్నారు. టెన్నిస్ క్రీడలు మనిషిలో పోరాట తత్వాన్ని నేర్పుతాయని కలెక్టర్ అన్నారు. టెన్నిస్ క్రీడను అభివృద్ధి చేయడం ఖమ్మం జిల్లాకు గర్వకారణమని కలెక్టర్ అన్నారు ఇంత మంచి కోర్టు, ఇంత మంచి టెన్నిస్ వాతావరణం ఏర్పాటు చేసుకోవడం మన జిల్లాలో ఉన్న టెన్నిస్ అసోసియేషన్ చిత్తశుద్ధికి నిదర్శనమని ఆయన అన్నారు రాబోవు రోజుల్లో మరింతగా మన క్రీడా స్ఫూర్తిగా చాటుకునేలాగా టెన్నిస్ క్రీడను అభివృద్ధి చేసుకుందామని అని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా మొదటి జాతీయ మ్యాచ్‌ను కర్ణాటకకు చెందిన ఆర్యన్ మెహతా మహారాష్ట్రకు చెందిన ఆదిత్య రానావడే అనే ఇద్దరు క్రీడాకారుల మధ్య తొలి మ్యాచ్‌ను కలెక్టర్ టాస్ వేసి ప్రారంభించారు ఈ కార్యక్రమంలో టెన్నిస్ అసోసియేషన్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు చల్లపల్లి శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ అనిల్ కాసినేని, ట్రెజరర్ కాంపాటి సత్యనారాయణ, డిఎస్ డీ ఓ టి సునీల్ రెడ్డి, చీఫ్ రిఫరీ ప్రవీణ్ నాయక్, అడిషనల్ ఎస్పీ కుమారస్వామి, ఖమ్మం నగర ప్రముఖులు కాళ్ల పాపారావు, ట్రాఫిక్ సిఐ సాంబశివరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ రమేష్, కాళ్ల సూర్య, తదితరులు పాల్గొన్నారు

# AVOPA రంగారెడ్డి జిల్లా మహిళా సమ్మేళనం



**రాజేంద్రనగర్ ప్రజాబలం ప్రతినిధి:** శనివారంనాడు మణికొండ లో AVOPA రంగారెడ్డి జిల్లా మహిళా అధ్యక్షురాలు స్రవంతి ఆధ్వర్యంలో జరిగినటువంటి మహిళా సమ్మేళనంలో ముఖ్య అతిథులుగా AVOPA రాష్ట్ర అధ్యక్షులు మల్లిపెద్ది శంకర్ , మహిళా అధ్యక్షురాలు శిల్ప జనరల్ సెక్రెటరీ కట్ట రవి కుమార్ మరియు రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు బొడ్డు శ్రీధర్ ముఖ్య అతిథులుగా పాల్గొనడం జరిగింది.

ఈ సమావేశంలో మలిపెద్ది శంకర్ మాట్లాడుతూ హిందూ ధర్మము మహిళల పాత్ర కుటుంబ పోషణలో గాని సమాజాభివృద్ధిలో గాని వారు చేస్తున్న కృషిని అభినందించడం జరిగింది.

మరియు ఈరోజు సమాజంలో జరుగుతున్న కొన్ని చెడు సంఘటనలకు మూల కారణమైనటువంటి జీవన విధానాన్ని ఈ విధంగా మార్చుకోవాలి అనేవి విధంగా సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది. బొడ్డు శ్రీధర్ మాట్లాడుతూ మణికొండలో రాబోయే రోజుల్లో వాసవి అమ్మవారి గుడి నిర్మాణంలో మహిళలు పోషించబోయేటువంటి పాత్ర గురించి వివరించడం జరిగింది

# జిల్లాకు చేరుకున్న ఎం.ఎల్.సి.ఎన్నికల సామాగ్రి

### జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 22 :** మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్-కరీంనగర్ నియోజకవర్గాల ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎం.ఎల్.సి. ఎన్నికల నిర్వహణలో భాగంగా ఎన్నికల సంబంధిత సామాగ్రి జిల్లాకు చేరుకుందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాకు చేరుకున్న ఎన్నికల సామాగ్రిని జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో రక్షణ చర్యల మధ్య భద్రపరిచారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ ఉపాధ్యాయ, పట్టభద్రుల శాసనమండలి సభ్యుల ఎన్నికల నిర్వహణ కొరకు జిల్లాలో ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ క్రమంలో ఎన్నికల నిర్వహణలో భాగంగా ఛాలెంజ్ ఓట్ల పేపర్లు, ఫారాలు 7బి, 14, 14ఎ, 15, బ్యాలెట్ పేపర్ అకౌంట్ ఫారం - 16, బ్యాలెట్ బ్యాక్సు, బ్యాలెట్ పేపర్లు, పోలింగ్ అధికారులు, పోలింగ్ ఏజెంట్లకు అందించే గుర్తింపు కార్డులు, బ్యాలెట్ పేపర్స్ కౌంటర్ ఫైల్స్, పేపర్ సీల్స్, మెటల్ సీల్స్, ఫర్నీచర్, ఇంకు బాటిళ్లు, సీలింగ్ వాక్స్, గన్నీ సంచులతో పాటు ఇతర ఎన్నికల సంబంధిత సామాగ్రి జిల్లాకు చేరుకుందని తెలిపారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు అధికారులు, సిబ్బందికి పంపిణీ చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్, మంచిర్యాల, బెల్లంపల్లి రాజస్వ మండల అధికారులు శ్రీనివాస్ రావు, హరికృష్ణ, వివిధ మండలాల తహశిల్దార్లు, కలెక్టరేట్ పరిపాలన అధికారి రాజేశ్వర్, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు కె.వై.ప్రసాద్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రన్నర్ టీంకు పదివేల రూపాయల నగదు ప్రైస్ ను అందజేసిన

## తాజా మాజీ ఎంపీటీసీ సాయిని సిద్ధిరాములు
## టిఆర్ఎస్ పార్టీ యూత్ ఐకాన్ రవితేజ రెడ్డి






**ప్రజాబలం కొల్చారం మండలం ఫిబ్రవరి 22**మెదక్ జిల్లా కొల్చారం మండలం వెంకటాపూర్ గ్రామంలో (%ఫూా%) సీజన్-01 టోర్నమెంట్ నిర్వహించారు ఫైనల్ మ్యాచ్లో రన్నర్ గా గెలుపొందిన విజేతలకు పొత్తంశెట్టిపల్లి మాజీ ఎంపీటీసీ సాయిని భాగ్యలక్ష్మి సిద్దిరాములు మరియు బీ.ఆర్.ఎస్ పార్టీ యూత్ ఐకాన్ యబన్నగారి రవితేజ రెడ్డి గార్లు 10,000 రూపాయలు నగదు రన్నర్ టీం సభ్యులకు అందజేయడం జరిగింది

# వరిగంతం గ్రామంలో నూతన మార్కెట్ ను ప్రారంభించిన
## తాజా మాజీ జెడ్పిటిసి మేఘమాల సంతోష్ కుమార



**ప్రజాబలం కొల్చారం మండలం ఫిబ్రవరి 22**మెదక్ జిల్లా కొల్చారం మండలం వరిగంతం గ్రామంలో నూతన కూరగాయల మార్కెట్ ను ప్రారంభించిన బీఆర్ఎస్ నాయకులు ముత్యం గారి సంతోష్ కుమార్ సాహిద్ అనంతరం సంతోష్ కుమార్ మాట్లాడుతూ ప్రతి శనివారం వరిగంతం గ్రామంలోని హనుమాన్ టెంపుల్ ప్రాంగణంలో మార్కెట్ నిర్వహించడం జరుగుతుందని అన్నారు గ్రామ ప్రజలకు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# దేశాన్ని కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టేది బిజెపి పార్టీ

## భూ కబ్జాలు చేసేది బిఆర్ఎస్ పార్టీ
## అభివృద్ధి ఫలాలు ప్రజలకు అందించేది కాంగ్రెస్ పార్టీ
## విద్య నేర్పించి ఉద్యోగ అవకాశాలు కల్పించే నరేందర్ రెడ్డికే మా మద్దతు




**హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ప్రజాబలం ప్రతినిధి ఫిబ్రవరి 22** దేశాన్ని అదాని,అంబానీ లాంటి కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టి చోద్యం చూస్తున్న పార్టీ బిజెపి పార్టీ అని తెలంగాణ రాష్ట్రంలో భూకబ్జాలకు పాల్పడుతూ కోట్లాది విలువైన భూములను కబ్జా పెట్టేది బిఆర్ఎస్ పార్టీ అని ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రజలకు ప్రభుత్వ పథకాల ద్వారా సంక్షేమ ఫలాలను అందిస్తున్న ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని తెలంగాణ జన సమితి నాయకులు పట్టభద్రులకు పిలుపునిచ్చారు.శనివారం ఇల్లంతకుంట మండల కేంద్రంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో తెలంగాణ జన సమితి రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి అరికిల స్రవంతి తో కలిసి ప్రత్యేక పూజలు చేసిన అనంతరం జమ్మికుంట ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఉమ్మడి కరీంనగర్ ఆదిలాబాద్ నిజాంబాద్ మెదక్ జిల్లాల ఎమ్మెల్సీ గా ఆల్ ఫోర్స్ నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కొన్ని ప్రైవేటు విద్యాసంస్థలు కార్పొరేట్ విద్యతో తల్లిదండ్రులను ఆర్థికంగా దోచుకుంటున్న క్రమంలో పేద మధ్యతరగతి విద్యార్థులకు విద్యను అందుబాటులో ఉంచాలనే దృఢ సంకల్పంతో సామాన్య రైతు కుటుంబం నుండి వచ్చిన నరేందర్ రెడ్డి ఆల్ ఫోర్స్ విద్యాసంస్థలను నెలకొల్పి వేలాదిమంది విద్యార్థిని,విద్యార్థులకు ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్ది దేశంలోనే ముఖ్యమైన వైద్య విద్యలో ఐఐటి కళాశాలలో ప్రముఖ ఉద్యోగ సంస్థల్లో అగ్రశ్రేణిలో నిలబెట్టడానికి తన వంతు కృషిచేసి విద్యార్థుల భవిష్యత్తు తన భవిష్యత్తుగా భావించి శ్రమించిన నరేందర్ ని ఎమ్మెల్సీగా గెలిస్తే పట్టభద్రుల హక్కుల కోసం ప్రభుత్వంతో పోరాడి హక్కులను సాధిస్తారని గణేష్ సూచించారు.విద్యార్థుల భవిష్యత్తు కోసం అనునిత్యం పాటుపడే నరేందర్ రెడ్డికి పట్టభద్రులంతా తమ మొదటి ప్రాధాన్యత ఓటును వేసి నరేందర్ రెడ్డిని శాసనమండలికి పంపించినట్లయితే పట్టభద్రుల హక్కుల కోసం వినలేని కృషి సలుపుతారని మోరే గణేష్ ఈ సమావేశం ద్వారా పట్టభద్రులకు హామీ ఇచ్చారు.నరేందర్ రెడ్డి గెలుపు ద్వారా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజాపాలన మొదలైన గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఆల్ ఫోర్స్ నరేందర్ ని గెలిపించి కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న ప్రజాపాలనను మరింత ముందుకు తీసుకుపోవాలని ఆయన పట్టపద్రులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జన సమితి రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి అరికిల్ల స్రవంతి,యువజన సమితి జిల్లా అధ్యక్షులు కర్రే సతీష్ యాదవ్,యువజన సమితి నాయకులు పల్లెర్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సజ్జల భూములపై విచారణ

కడప జిల్లాలో సజ్జల కుటుంబం భూ ఆక్రమణలపై విచారణ..కడప ఆర్డీవో, డీఎఫ్ఓ, ల్యాండ్స్ అండ్ సర్వే ఏడీలతో విచారణ ప్రారంభమయింది. గత సర్వేలో 55 ఎకరాలు అటవీ భూమి ఉన్నట్లు గుర్తించారుర. సజ్జల కుటుంబం భూ ఆక్రమణలపై ఇప్పటికే విచారణకు ఏపీ ప్రభుత్వం ఆదేశించింది. చింతకొమ్మదిన్నె మండలం మద్దిమడుగు రెవెన్యూ పరిధిలో సజ్జల కుటుంబం పేరిట 165 ఎకరాల భూములున్నాయి. సజ్జల కుటుంబం ఫారెస్ట్ భూముల ఆక్రమణలపై గతంలో విచారణకు ఆదేశించిన డిప్యూటీ సీఎం పవన్.. మరోసారి రీసర్వే చేయాలని ప్రభుత్వం ఆదేశించింది.

# పట్టభద్రుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తుద్ధితో పనిచేస్తుంది

- పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డినీ గెలిపించండి.
- ప్రభుత్వ రంగ సంస్థలను కాంగ్రెస్ అభివృద్ధి చేస్తే,బీజేపి ప్రైవేటీకరణ చేస్తూ నిర్వీర్యం చేస్తుంది.
- నరేందర్ రెడ్డి గెలుపు సామాన్యుని గెలుపు.
- త్వరలో హుజురాబాద్ కు ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షయల్ పాఠశాల.
- అవాస్తవాలు సోషల్ మీడియాలో ప్రచారం చేయడంలో బీజేపీ టాప్.




**హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ప్రజాబలం ప్రతినిధి ఫిబ్రవరి 22** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యా వ్యవస్థను బలోపేతం చేయడానికి కృషి చేస్తుందని రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ రియాజ్,హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ప్రణవ్ అన్నారు.శనివారం రోజున హుజురాబాద్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ రియాజ్,హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ మీడియా సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి గెలుపు సామాన్య మానవుని విజయమని,తప్పుడు ప్రచారాలు సోషల్ మీడియాలో చేయడంలో బీజేపీ టాప్ లో ఉందని విజయపథంలో ముందున్నం కాబట్టే తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని అన్నారు. పదేళ్ల బీజేపీ,బీఆర్ఎస్ పాలనలో నిరుద్యోగులకు అన్యాయం జరిగిందని, 2014 ఎన్నికల సమయంలో యాడాదికి 2కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన బీజేపీ మోడీ ప్రభుత్వం 11ఏళ్లలో 2లక్షల ఉద్యోగాలు కూడా ఇవ్వలేదని అన్నారు.అధికారంలోకి వచ్చిన యాడాదిలో 55,000 వేల ఉద్యోగాలు ఇచ్చామని దేశంలో ఏ రాష్ట్రంలో కూడా ఇవ్వలేదని గతంలో ఉద్యోగుల జీతాల విషయంలో అవస్థలు పెట్టిన బీఆర్ఎస్ ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మొదటి తారీఖున జీతాలు అందిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వరంగ సంస్థలను కాంగ్రెస్ అభివృద్ధి చేస్తే,బీజేపి వాటిని నిర్వీర్యం చేస్తుందని అన్నారు. పట్టభద్రుల సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధితో ఉందని%ఎ%బీజేపి పార్టీ తెలంగాణకు బడ్జెట్ లో అన్యాయం చేసిందనీ 8 మంది ఎంపీలు ఉన్నా బడ్జెట్ లో నిధులు కేటాయించలేదని బీజేపి బీఆర్ఎస్ పార్టీలు లోపాయికారీ ఒప్పందంతో ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉన్నాయని అన్నారు. ఫీజ్ రెంబర్స్మెంట్ ద్వారా అనేక మంది పట్టభద్రులుగా మారారని గుర్తు చేశారు. ట్యూషన్ చెప్పుకునే సాధారణ స్థాయి నుండి విద్యావేత్తగా ఎదిగిన నరేందర్ రెడ్డికి హుజురాబాద్ నియోజకవర్గం నుండి మంచి మెజారిటీ ఇవ్వాలని,పట్టభద్రుల సమస్యలు తెలిసిన వ్యక్తిగా,శాసన మండలిలో బలంగా కొట్లాడతరని అన్నారు.ఎమ్మెల్సీ గా గెలిచిన జిల్లా కేంద్రంలో గ్రాడ్యుయేట్ భవన్ నిర్మిస్తానని తెలిపారు.త్వరలో హుజురాబాద్ నియోజకవర్గానికి ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షయల్ స్కూల్ మంజూరు చెపిస్తున్నామని అన్నారు.రానున్న మూడు నెలల్లో జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తున్నమని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మాదిగ హక్కుల దండోరా పోస్టర్ ఆవిష్కరణ



**హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ప్రజాబలం ప్రతినిధి ఫిబ్రవరి 22**ఈనెల 27, 28న నాగార్జునసాగర్ లో నిర్వహించే మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని ఎమ్ హెచ్ డి జిల్లా అధ్యక్షుడు రేణిగుంట్ల కుమార్ మాదిగ, హుజరాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ దొడ్డే రాజేంద్రప్రసాద్ మాదిగ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు పాత మార్కెట్ ఆవరణలో పోస్టర్ ఆవిష్కరణ చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మాదిగలకు రావాల్సిన న్యాయబద్ధమైన వాటా సాధించడానికి దశాబ్దాల సమస్య అయినా వర్గీకరణ అంశాన్ని పరిష్కరించుకోవడానికి మాదిగ జాతిని సంఘటితం చేసి పోరాటాలు చేయడమే సరైన మార్గమని భావించి 30 ఏళ్ల క్రితమే మాదిగ జాతి అస్తిత్వం హక్కుల కోసం దండోరా ఉద్యమాలు చురకైన నాయకత్వం పోషించడం జరిగింది. తద అనంతరం అంశాలపరమైన భేదాభిప్రాయాల కారణంగా నూతన జెండా అజెండాలతో నిర్మాణాత్మక లక్ష్యాలతో 2021 సంవత్సరంలో ఫిబ్రవరి 27న మాదిగ హక్కుల దండోరా సంఘాన్ని స్థాపించుకున్నాం. మాదిగ హక్కుల దండోరా సంఘం ఆవిర్భావం నుండి మాదిగ జాతి పక్షాన నిరంతరం పోరాడుతూ జాతికి రావాల్సిన హక్కుల కోసం పాలకులను ప్రశ్నిస్తూనే ఉద్యమిస్తూ ఉన్నాం అని అన్నారు. వెనుకబాటుతనం జనాభా దామాషా ప్రకారం మాదిగలకు 11% రిజర్వేషన్ కల్పించాలి, హైదరాబాదులో మాదిగ అమరవీరుల స్మారక భవనానికి స్థలం కేటాయించి భవన నిర్మాణం చేపట్టాలి, మాజీ ప్రధాని ఇందిరాగాంధీ హయాంలో కేటాయించిన అసైన్డ్ మరియు భూదాన్ భూములకు శాశ్వత పట్టాలు మంజూరు చేయాలి, ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేసి దళితుల్లో ఎక్కువ శాతం జనాభా ఉన్న మాదిగలకు జనాభా ప్రాతిపదికన నిధులు కేటాయించాలి అని పలు డిమాండ్లు లేవనెత్తారు. వీరికి జమ్మికుంట మినీ లెదర్ పార్క్ సాధన చర్మకార ఉత్పత్తి కారుల సంక్షేమ సంఘం వారు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట పట్టణ అధ్యక్షులు దొడ్డే శ్రీకాంత్, దొడ్డే రాజు, అంజి స్వామి దాసు, మోతే స్వామి, ఇమ్మడి రాజు, కొమురయ్య, శ్రీనివాస్ లింగయ్య పి చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# కన్నవారిని విస్మరించే కారుణ్య ఉద్యోగులు జాగ్రత్త..

## సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్

జగిత్యాల కన్న తల్లి,దండ్రులను పోషించక నిరాధరిస్తున్న అనారోగ్య కారుణ్య నియామక పథకం కింద నియామకమైన కారుణ్య నియామక ఉద్యోగులైన కొడుకులు ,కూతుర్లు అనారోగ్య కారుణ్య నియామక పథకం రూల్స్ ప్రకారం సస్పెన్షన్ లేదా ఆ ఉద్యోగం నుంచి తొలగించ బడుతారని తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ హెచ్చరించారు..శనివారం జిల్లా కేంద్రంలోని అసోసియేషన్ కార్యాలయం కౌన్సిలింగ్ కేంద్రం లో జిల్లాలోని కథలాపూర్, జగిత్యాల మండలాలకు చెందిన ఇద్దరు అనారోగ్య కారుణ్య నియామక ఉద్యోగులు వారి తల్లిదండ్రులను పోషించక పోవడంతో ఆ వృద్ధ తల్లిదండ్రుల అభ్యర్థన పై ఆ ఉద్యోగులను పిలిపించిన హరి ఆశోక్ కుమార్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ కౌన్సెలింగ్ కేంద్రంలో కౌన్సెలింగ్ నిర్వహించారు. వారికి అనారోగ్య కారుణ్య నియామక పథకం రూల్స్ పై, వయోవృద్ధుల చట్టంపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ అనారోగ్యంతో వారి తల్లిదండ్రులు తమ కొడుకులకు,కూతుర్లకు అనారోగ్య కారుణ్య నియామక పథకం కింద తమ స్థానంలో ప్రభుత్వ ఉద్యోగం ఇప్పిస్తే ఆ తల్లిదండ్రులను జీవితాంతం ఆ ఉద్యోగం పొందిన వారు పోషించాల్సి ఉంటుందని,నిరదరిస్తే సంబంధించిన జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తే వారిని సస్పెండ్ ,ఉద్యోగం నుంచి తొలగించే అధికారం అనారోగ్య కారుణ్య నియామక పథకం రూల్స్ లో ఉందన్నారు. కౌన్సెలింగ్ కు స్పందించిన ఆ ఉద్యోగులు స్టాంపు పేపర్ పై తమ తల్లిదండ్రులను ఏ లోటు లేకుండా చూసుకుంటామని ఒప్పంద పత్రం రాసిచ్చారు. ఆ తల్లిదండ్రులు హరి ఆశోక్ కుమార్ కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కౌన్సెలింగ్ లో సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్,ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం,కౌన్సెలింగ్ ప్రతినిధులు పబ్బా శివానందం,జీ.రాజ్ మోహన్,వెల్ముల ప్రకాష్ రావు,పి.హన్మంత్ రెడ్డి,విఠల్ లు పాల్గొన్నారు.

# బీసీల జోలికి వస్తే ఊరుకునేది లేదు

## -పైడిమల్ల నర్సింగ్ బహిరంగ క్షమాపణ చెప్పాలి



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్, పిబ్రవరి 22:**బీసీ సంఘముపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని బీసీ సంఘం నాయకులు ఆగ్రహ వ్యక్తం చేశారు. మందమర్రి స్థానిక ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో పట్టణ అధ్యక్షుడు సకినాల శంకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి నేరెళ్ల వెంకటేష్, గౌరవ అధ్యక్షులు పోల్ శ్రీనివాస్, మందమర్రి పట్టణ యువజన అధ్యక్షుడు మూదారపు శేఖర్, లు మాట్లాడుతూ గత వారం రోజుల క్రిందట బీసీలపై మాల సంఘం నాయకులు పైడిమల్ల నర్సింగ్ బీసీలను ఉద్దేశించి అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. బీసీలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని చెప్పినట్లయితే తీవ్ర పరిణామాలు ఉంటాయని వాటికి పూర్తి బాధ్యత పైడిమల్ల నర్సింగ్ వహించాల్సి వస్తుందని అన్నారు. అసలు ఏ పార్టీలో ఉండి ఏం మాట్లాడుతున్నాడో తెలియకుండా ఉందని, ఒకవైపు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీలకు కుల ఘనకు అనుకూలంగా మాట్లాడిన ముఖ్యమంత్రిని కాదని బీసీల మధ్య చిచ్చుపెట్టే విధంగా ఇలాంటి వాక్యాలు చేయడం సిగ్గుచేటు అన్నారు. అసలు మాల సంఘంలో ఎవరికి ఏం పోస్టు ఉందో కూడా తెలియకుండా ఆ సంఘ సభ్యులకు అర్థం కాకుండా ఉందన్నారు. ఎస్సీ ఎస్టీ మైనార్టీ సంఘాలన్నీ కలుపుకొని ముందుకు వెళ్లాల్సిన సమయంలో ఇలాంటి వాక్యాలు చేయడం సరైనది కాదన్నారు. బే షరతుగా క్షమాపణ చెప్పి తీరాలని వారు డిమాండ్ చేశారు.కోరారు ఈ సమావేశంలో రామసాని శేఖర్, బేర వేణుగోపాలరావు, దేవరపల్లి ప్రభాకర్, పోల్ సంపత్, మునిసెట్టి సత్యనారాయణ, మాడకుండ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పొనగంటి సాత్విక్ జన్మదిన వేడుకలు



**హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ప్రజాబలం ప్రతినిధి** ఫిబ్రవరి 22జమ్మికుంట పట్టణంలోని శ్రీ సాయి వికలాంగుల పాఠశాల నందు జమ్మికుంట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ పొనగంటి. సంపత్ -శ్రీలత కుమారుడు సాత్విక్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల నిర్వహకులు మాట్లాడుతూ సాత్విక్ జన్మదిన సందర్భంగా విద్యార్థులకు భోజన ఏర్పాటు చేశారని, పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారని తెలిపారు. సాయి వికలాంగుల పాఠశాల ప్రారంభించినప్పటి నుండి కన్నీటి వరకు పాఠశాలకు అన్ని సహాయ సహకారాలు అందిస్తున్న పొనగంటి సంపత్ కుటుంబానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నట్టు వారు తెలిపారు.

# విద్యా వ్యాపారులను ఓడించండి

## ఉపాధ్యాయ ఉద్యమ నేత వై. అశోక్ కుమార్ ను కరీంనగర్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా గెలిపించండి టీఎస్ యుటిఎఫ్ సంగారెడ్డి జిల్లా



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 22(ప్రజాబలం)**సంగారెడ్డి/శనివారం నాడు టీఎస్ యుటిఎఫ్ సంగారెడ్డి జిల్లా కార్యాలయంలో కరీంనగర్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచార సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వై. జ్ఞాన మంజరి మాట్లాడుతూ జిల్లాలోని ఉపాధ్యాయ మిత్రులందరు ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానంలోకి పోటీలోకి వచ్చిన రియల్ ఎస్టేట్ మరియు విద్య వ్యాపారులను ఓడించి ఉపాధ్యాయ ఉద్యమ నాయకుడైన వై. అశోక్ కుమార్ ని గెలిపించాలని కోరారు.సమావేశంలో టిఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి. సాయిలు మాట్లాడుతూ పెద్దల సభలో ఉపాధ్యాయుల విద్యారంగ సమస్యలు మన గొంతుకై వినిపించాలంటే సమస్యలకు పరిష్కార మార్గాలు చూపించాలంటే సుదీర్ఘ కాలం పాటు ఉపాధ్యాయుడిగా పనిచేసి ఉద్యమ నాయకుడిగా ఉన్న వై. అశోక్ కుమార్ ని గెలిపించుకోవాల్సిన బాధ్యత ఉపాధ్యాయుల మీదనే ఉన్నదని, అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలను బతికించుకోవడానికి, బలోపేతం చేసుకోవడానికి ప్రభుత్వాలు తీసుకొస్తున్న అప్రజాస్వామిక విధానాలను ప్రశ్నించి ఎండబెట్టడానికి పెద్దల సభకి ఉద్యమ నాయకున్ని పంపించడం అవసరమని అందరు గుర్తించాలని, అదే సందర్భంలో వ్యాపారాలు చేసుకుంటూ ఉన్న వారు ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా పోటీలోకి వచ్చారంటే ఏమి ఆశించారో అర్థం చేసుకోవాలని, అలాంటి వ్యాపారులను గెలిపిస్తే వాళ్ళ వ్యాపారాలు పెంచుకోవడానికి ప్రయత్నిస్తారు తప్ప విద్యారంగం బాగు కోసం ఉపాధ్యాయుల సంక్షేమం కోసం ఆలోచన చేయరు, మాట్లాడరని గత రెండు.సంవత్సరాల కిందట హైదరాబాదు నుండి ఎన్నికైన ఎమ్మెల్సీ విధానం మనకు కొట్టొచ్చినట్టు చూపిస్తున్నదని వివరించారు. ఇక్కడ కరీంనగర్ నియోజకవర్గంలో మనం విజ్ఞత ప్రదర్శించి అలాంటి వారిని గెలిపించకుండా బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉన్నదని ఉపాధ్యాయులను కోరారు.ఏ రకంగా చూసిన కరీంనగర్ నియోజకవర్గంలో ఉద్యమ నేతైన వై.అశోక్ కుమార్ సమర్ధనీయుడని వారికే మొదటి ప్రాధాన్యత ఓటు ఇచ్చి సంగారెడ్డి జిల్లా ఉపాధ్యాయులు గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా అశోక్ కుమార్ ఉమ్మడి మెదక్ జిల్లా స్థానిక నాయకుడని ఎల్లవేళలా ఉపాధ్యాయులకు అందుబాటులో ఉంటాడని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ జిల్లా కోశాధికారి పి. శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి బి. సాయి తేజ, జిల్లా కమిటీ సభ్యులు ఏ. వెంకయ్య, నాయకులు అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

## టమోటా రైతులకు భరోసా కార్యక్రమం

తుగ్గలి: టమోటా సాగు చేసిన రైతులకు ఆర్థిక భరోసాను కల్పిస్తున్నట్లు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు తెలియజేశారు. శనివారం రోజున తుగ్గలి మండల పరిధిలోని గల రాతన గ్రామ సమీపంలో కురువ గోపాల్ టమోటా పంటలు పరిశీలించి గిట్టుబాటు ధర కల్పిస్తామని వారు తెలియజేశారు.కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ రైతులకు అండగా ఉంటుందని వారు తెలియజేశారు.కూటమి ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను తప్పక నెరవేరుస్తారని వారు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తెలుగు రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రాతన మనోహర్ చౌదరి, తుగ్గలి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తిరుపాల్ నాయుడు, తుగ్గలి మండల మండల పరిషత్ మాజీ అధ్యక్షులు కొమ్ము వెంకటేష్,మాజీ ఉపాధ్యక్షులు బి చంద్రశేఖర్ యాదవ్, మాజీ సర్పంచ్ వెంకటస్వామి,రాతన కృష్ణమూర్తి చౌదరి,బీసీ సెల్ మండల అధ్యక్షులు సంఘాల కృష్ణ,గిరిగెట్ల మల్లికార్జున,జొన్నగిరి జయరాముడు, మాజీ ఎంపీటీసీ వల్లే వెంకటేష్,కృష్ణ, రైతు సంఘం మండల అధ్యక్షులు రాతన మైరాముడు,ఆవుల కృష్ణమూర్తి, రైతు సంఘం తాలూకా కార్యవర్గ సభ్యుడు కొత్తూరు చక్రపాణి,ఆవుల వీరాంజనేయులు,దడిపినేని రమేష్, బంగి వీరాంజనేయులు,గిరిగెట్ల బోల రంగస్వామి,శర్మాస్ వలి తదితర టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# మహిళలపై జరుగుతున్న లైంగిక వేదింపుల గురించి సిబ్బందికి అవగాహన కార్యక్రమం.

**పని ప్రదేశంలో మహిళా సిబ్బందితో మర్యాదగా నడుచుకోవాలి. ఇతరుల పట్ల గౌరవం అనేది మొదటగా మన నుండి ప్రారంభంకావాలి.**

**3-నెలల వృత్తి నైపుణ్యత శిక్షణను పూర్తి చేసుకున్న కొత్త కానిస్టేబుల్స్ కు పలు సూచనలు చేసిన జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ ఐపియయస్.**




**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 22(ప్రజాబలం)**సంగారెడ్డి/శనివారం నాడు గీతం ఇంజనీరింగ్ కాళాశాల, రుద్రారం నందు ఏర్పాటు చేసిన ఫైనాన్షియల్ మేనేజ్మెంట్, వర్క్ ప్లేస్ నందు మహిళలపై జరుగుతున్న లైంగిక వేదింపుల గురించి సిబ్బందికి ఒక రోజు అవగాహన కార్యక్రమాని నిర్వహించిన జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ ఐప్నియస్, ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ,వర్క్ ప్లేస్ నందు మహిళా సిబ్బందితో మర్యాదగా నడుచుకోవాలని, మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన వారి పట్ల కఠినంగా వ్యవహరించడం జరుగుతుంది అన్నారు. నూతన చట్టాల ప్రకారం మహిళల పై జరుగుతున్న నేరాలకు కఠిన శిక్షలు ఉన్నాయని గుర్తుచేశారు. అదే విధంగా పోలీసు స్టేషన్ కు వచ్చిన ప్రతి ఒక్కరితోనూ మర్యాదగా మాట్లాడాలని పోలీసు శాఖకు మంచి పేరు రావాలంటే గ్రౌండ్ లెవెల్ లో ప్రజలకు దగ్గరగా ఉండే సిబ్బంది ప్రవర్తన మీదనే ఆదారపడి ఉంటుందని ఎస్పీఅన్నారు,ఫైనాన్షియల్ మేనేజ్మెంట్ గురించి మాట్లాడుతూ,మొదటి నుండే ఫైనాన్షియల్ మేనేజ్మెంట్ నందు ఒక క్రమ బద్దమైన ప్లాన్ ను కలిగి ఉండాలని, ఏది అవసరం, ఏది అత్యవసరం అనేది గుర్తెరిగి డబ్బులు ఖర్చు చేయాలని అన్నారు. అనవసరంగా అత్యాశకు పోయి డబ్బులు రెట్టింపు అవుతాయని, ఇతర సామాజిక మాధ్యామలలో వచ్చే అసత్యపు మాటలను నమ్మి మోసపోరాదని అన్నారు. అనవసర లోన్ యాప్ ల జోలికి వెళ్లరాదని, మన అవసారాన్ని బట్టి ముందుకు వెళ్లాలని అన్నారు,అనంతరం ఫైనాన్షియల్ మేనేజ్మెంట్ సలహాదారు రూప్ కుమార్ (సి.ఎ) మాట్లాడుతూ.. ఎలాంటి ఇన్వెస్ట్మెంట్ ప్లాన్స్ చేయడం వలన లాభాలు పొందవచ్చు అని, ఇన్ కం టాక్స్ రిటర్న్ ఏవిధంగా



ఫైల్ చేయాలి, అనే మెలకువలతోపాటు సిబ్బంది అడిగిన సందేహాలకు వివరణతో కూడిన సమాధనాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎ.సంజీవ రావ్,అడ్మినిస్ట్రేటివ్ అధికారి ఇ.కళ్యాణి, డియస్పిలు రవీందర్ రెడ్డి, సత్యయ్య గౌడ్, రామ్మోహన్ రెడ్డి, వెంకట్ రెడ్డి, జిల్లా ఇన్స్పెక్టర్స్, ఎస్ఐలు ఎస్బీ ఇన్స్పెక్టర్స్ విజయ్ కృష్ణ, డీసీర్బి ఇన్స్పెక్టర్స్ రమేశ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పట్టభద్రులు ఎమ్మెల్సీ నరేందర్ రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలి

## -చెన్నూరు అసెంబ్లీ అధ్యక్షులు ఎం. డి నయూమ్



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్పిబ్రవరి 22:** ఉమ్మడి ఆదిలాబాద్ కరీంనగర్ నిజాంబాద్ మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆల్ ఫోర్స్ నరేందర్ రెడ్డిని పట్టభద్రులు అధిక మెజార్టీతో గెలిపించాలని చెన్నూరు నియోజకవర్గ అధ్యక్షుడు ఎండి నయం కోరారు. మందమర్రి లో ఐఎన్టియూసి ఆఫీసులో యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో పట్టుబద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల భాగంగా అభ్యర్థి అయినటువంటి ఆల్ ఫోర్స్ నరేందర్ రెడ్డి గారి గెలుపు కోసం జరిగినటువంటి సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యదర్శి బంధం ఉమేష్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు రావుల అనిల్ లు మాట్లాడుతూ పట్టభద్రులు ఎవరైతే ఉన్నారో ప్రతి ఒక్కరు మరి కాంగ్రెస్ పార్టీ బలపరిచినటువంటి అభ్యర్థి నరేందర్ రెడ్డికి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా జనరల్ సెక్రెటరీ నోముల రాజేంద్ర గౌడ్, రేవెల్లి శ్రీకాంత్, మండలం అధ్యక్షులు శనిగారపు సాగర్ అసెంబ్లీ ఉపాధ్యక్షులు శ్రీకాంత్, చోటు మియా తిరుపతి రాజ్ కుమార్ వంశీ తదితరులు పాల్గొన్నారు.

# ఆయా వార్డుల మహిళలు తెలుగుదేశంలో చేరిక



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ ఫిబ్రవరి 22** మందమరి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో 24 వార్డుల నుండి తెలుగుదేశం పార్టీ లో చేరారు. వీరికి పట్టణ మహిళా అధ్యక్షురాలు ఆర్ జయ, పట్టణ ప్రధాన కార్యదర్శి. జూపాక సంధ్య మహిళల మేడలో కండువాలు కప్పి ఆహ్వానించినారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పట్టణ అధ్యక్షుడు మాట్లాడుతూ గడిచిన కాలంలో కాంగ్రెస్ భి ఆర్ఎస్ పార్టీలు. తెలంగాణ ప్రజలను మోసం చేసిన పార్టీలే మరి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఉన్నప్పుడు నారా చంద్రబాబు హైటెక్ సిటీ ఔటర్ రింగ్ రోడ్ శంషాబాద్ ఎయిర్పోర్ట్ తో పాటు ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చి తెలంగాణ రాష్ట్రాన్ని మిగులు బడ్జెట్ గా తయారుచేసి ఇచ్చినటువంటి గొప్ప నాయకుడన్నారు. అదేవిధంగా రానున్న ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ ఎన్నికలలో పాల్గొంటుందని ప్రజల పక్షాన పోరాడుతుందని సంజయ్ కుమార్ ను ఎమ్మెల్యే చేయడమే మా లక్ష్యం అని మహిళలందరితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పట్టణ మహిళా పట్టణ ప్రధాన కార్యదర్శి కారం రాజు, భాగ్యలక్ష్మి, సామ కవిత, స్వామి. సత్యనారాయణ. సరోజ, కళావతి, అరుణ రాజేశ్వరి, మంజుల అపర్ణ రజిత వరలక్ష్మి, రాణి, కళావతి, రమా తదితరులు పాల్గొన్నారు.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com